



# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

మంగళవారం 12, ఆగస్టు, 2025







## నిర్లక్ష్యానికి పరాకాష్టగా ప్రభుత్వాసుపత్రి

- అడ్డగోలుగా బయోవెస్ట్ పారవేత
- రోగి ఉన్న స్ట్రెచర్ కూడా బంధువులే తీసుకెళ్లాలా..?
- రోగికి కనీస సదుపాయాలు సిబ్బంది చేత కల్పించరా...?

అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్) - అశ్వారావుపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నిర్లక్ష్యానికి పరాకాష్టగా మారింది.రోగికి కనీస సదుపాయాలు కల్పించలేని దుర్భరమైనస్థితిలో మెయింటినెన్స్ జరుగుతున్న తీరును చూస్తే నిర్లక్ష్యమా లేక మరేమైనా ఇతరకరణాలు ఉన్నాయా అనే ప్రశ్నలు లేవనెత్తారు రోగుల కుటుంబ సభ్యులు.ప్రస్తుత నాయకులు అనేక రకాలుగా ప్రభుత్వ ఆసుపత్రిని అప్డేడ్ చేస్తూ పోతుంటే వీరు మాత్రం పనితీరు మార్చుకోకుండా ఇప్పుడిప్పుడే ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకి వస్తున్న నమ్మకాన్ని తప్పుదారి పట్టే విధంగా నిర్లక్ష్య ధోరణి కనబరుస్తున్నారు. 2వ పేజీలో...



## అల్బెండజోల్ మాత్రలు తీసుకొని నులి పురుగుల నుండి రక్షణ పొందాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



- 3458 విద్యాసంస్థలలో 1-19 సంవత్సరాల పిల్లలందరికి మందులు పంపిణీ
- ఆగస్టు 18న మరోమారు మాత్రల పంపిణీ నిర్వహణ
- నులిపురుగుల నివారణ అల్బెండజోల్ మందుల పంపిణీ ప్రారంభించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం సూర్య బ్యూరో : చిన్నారుల్లో శారీరక, మానసిక ఎదుగుదలను నిరోధించే నులి పురుగులను అల్బెండజోల్ మాత్రల ద్వారా పూర్తిస్థాయిలో నిర్మూలిస్తే పిల్లలకు రక్షణతో ఆరోగ్యం బాగుంటుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం ఎన్ఎస్పీ క్యాంప్ రోడ్‌లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2లో



## ఇద్దరు దొంగల అరెస్ట్


- 22 తులాల బంగారు ఆభరణాలు, 268 గ్రాముల వెండి స్వాధీనం
- కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్) - పోలీసుల కళ్ళు కప్పి తిరుగుతున్న ఇద్దరు దొంగలను అదుపులోకి తీసుకున్నట్లు కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ తెలిపారు. సోమవారం స్థానిక టూ టౌన్ పోలీసు స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఆదివారం రాత్రి సమయంలో రుద్రంపూర్ ఐటీఐ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా, ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారని తెలిపారు. 2లో

## ఆంధ్ర టు తెలంగాణ జోరుగా అక్రమ ఇసుక రవాణా

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ : సత్తుపల్లిలో అక్రమ ఇసుక దందా మితిమీరిపోతుంది .ఆంధ్ర నుంచి సత్తుపల్లి నియోజకవర్గానికి ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. గత నెల వరకు భారీ స్థాయిలో కొనసాగిన ఇసుక అక్రమ రవాణా కొద్ది రోజు లుగా తగ్గిన తిరిగి మళ్లీ మాఫియాకి రెక్కలు వచ్చాయి. ప్రతీరోజు పదుల సంఖ్యలో ఇసుక లారీలు సత్తుపల్లి నియోజకవర్గం లోకి చొచ్చుకొస్తున్నాయి. కొందరు అధికారులు ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ పూర్తి స్థాయిలో అడ్డుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 2లో

- సత్తుపల్లి లో ఆంధ్ర ఇసుక వ్యాపారుల దందా ...
- పట్టుబడుతున్నా లెక్క చేయని ఇసుక మాఫియా..
- ప్రతినెల స్థానికులకు ముడుపులు అందిస్తూన వైనం
- కఠిన చర్యలు తీసుకోని అధికారులు




## కోతులగుంపుతో తెగిన రైల్వే విద్యుత్ తీగ

గంటన్నర నిలిచిన కాకతీయ ఎక్స్‌ప్రెస్

సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి కారేపల్లి ఆగష్టు 11) : రైల్వే జంక్షన్‌లో కోతుల గుంపు సోమవారం బీభత్సం సృష్టించాయి. కోతులు కారేపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని క్యాబిన్ వద్ద రైల్వే విద్యుత్ లైన్‌పై గెంతుతూ ఆటలాడాయి. 2లో



సూర్య
www.suryaa.com
మంగళవారం 12, ఆగస్టు, 2025

# నిర్లక్ష్యానికి పరాకాష్టగా ప్రభుత్వాసుపత్రి

మొదటి పేజీ తరువాయి

స్ట్రెచర్ తీసుకెళ్లడానికి కనీస అనుభవంకలిగిన సిబ్బంది ఉండాలి,కానీ అవి గాలికి వదిలి ఒక స్ట్రెచర్ మాత్రం రోగి సన్నిహితులకి ఇచ్చి లోపలికి పంపే వీరి తీరు పెదప్రజలపై కనబరుస్తున్న చిన్నచూపుకు నిదర్శనం.

**బయో వేస్ట్ కుప్పలు తెప్పలుగా దర్శనం**

బయో వేస్ట్, డాక్టర్,సిబ్బంది వాడిన హ్యాండ్ బ్లౌజులు, మరియు రక్త పరీక్ష చేసిన సూదులు, వాడిపడేసిన కాటన్, గాయంపై కట్టే పట్టి ఇటువంటివన్నీ వీరు జాగ్రత్తగా భద్రపరిచి వాటిని దూరపు ప్రాంతాలకు తీసుకు వెళ్ళవలసి ఉంటుంది. అంటే రోగికి గాయమైనప్పుడు వినియోగించిన వస్తువులు, వైద్యం చేయుటకు వాడి పడేసిన సామాన్లను వీరు సంబంధిత కొత్తగూడెం వేస్ట్ తీసుకువెళ్ళే సంబంధిత సర్వీసుల వారికి పంపించవలసిన ఉంటుంది.అదికూడా కాటన్ వేరు,ఇంజెక్షన్ వేరు,డ్రెస్సింగ్ చేసిన సామాన్లు వేరు,ఇలా వేరే వేరే కవర్లు పెట్టి జనసంచారం లేకుండా ఉన్న హాస్పటల్ పరిసర ప్రాంతాలలో దూరంగా ఉంచి పంపాల్సిన వాటిని ఇష్టనుసారం పడవేయటం వాటి వల్ల అనేక రకాల ఇబ్బందులకు ప్రజలు గురికాక తప్పే పరిస్థితి లేకపోలేదు.

**రాధా రుక్మిణి- సూపర్డెంట్ ప్రభుత్వ ఆసుపత్రి**



మున్సిపల్ సిబ్బంది మెడికల్ బయో వేస్టు తొలగించాలి.మేము వారిని అడుగుతూనే ఉన్నాం.వారు లిఖిత పూర్వకంగా అర్జి పెట్టాల్సిందిగా కోరారు.మేము ఇవ్వటానికి ఈ రోజు పంపిస్తే కమిషనర్ అందుబాటులో లేరు.

**బి.నాగరాజు- మున్సిపల్ కమిషనర్**



బయో మెడికల్ వేస్ట్ ఆసుపత్రి వారు బయటకు పంపించ వలసిందే. మేము పేషంట్ వాడిన కవర్లు, ప్లాస్టిక్, ప్లాస్టిక్ వ్యర్థాలు, కొబ్బరి బోండాలు, మిగిలిపోయిన అన్నం పదవేశివుంటే వాటిని ఇంట్లో ఎలాగైతే వేస్ట్ వుంటుందో అటువంటిది తీసుకువెళ్తాం కానీ బయో వేస్ట్ మా పరిధిలోని విషయం కాదు.

# ఆంధ్ర టు తెలంగాణ జోరుగా అక్రమ ఇసుక రవాణా

మొదటి పేజీ తరువాయి

మునుపెన్నడు లేని రీతిలో ఆంధ్రకు చెందిన పలువురు ఆక్రమార్కులు విజయవాడ, కొవ్వూరు నుంచి సత్తుపల్లి నియోజకవర్గానికి ఇసుకను అక్రమంగా తర లిస్తూ పెద్ద మొత్తంలో వ్యాపారం కొనసాగిస్తున్నారు. సత్తుపల్లి కి చెందిన కొందరు, మండల పరిధిలోని బేతుపల్లి, రేజర్లతో పాటు ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా, ఏలూరు జిల్లాలకు చెందిన ఇసుక మాఫియా పెద్ద సంఖ్యలో లారీల్లో ఇసుకను అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇసుక అక్రమ వ్యాపారులకు కొందరు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరికొందరికి ప్రతినెల ముడుపులు అందిస్తూ నెలల తరబడి ఆక్రమంగా ఇసుక దందా కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం వెనుక అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**ఎన్ని కేసులు పెట్టిన .. లెక్క చేయట్లే..**

అక్రమ ఇసుక లారీలను అధికారులు ఇటీవల కాలంలో పట్టుకుంటున్నా కొందరు ఇసుక వ్యాపారులు కనీసం లెక్క కూడా చేయడం లేదు. ఆంధ్ర కు చెందిన వ్యాపారులు, సత్తుపల్లి ప్రాంతానికి చెందిన వారితో కలిసి బహిరంగంగా దందా చేస్తున్నారు. సత్తుపల్లికి తరలించిన ఇసుకను పెద్ద కట్టడాల వద్దకు తరలించి విక్ర యిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణా, ఓవర్ లోడ్ టన్నేజితో సహా ఇతర నిబంధనలకు పాతరేసి అక్రమ వ్యాపారం సాగుతున్నా పట్టించుకునే వారు లేకపోవడం తో ఆంధ్రా నుంచి సత్తుపల్లి పట్టణానికి ఇసుకను తరలిస్తూ వారి దందాను కొనసాగిస్తున్నారు. మరి కొందరు ఇళ్ల నిర్మాణ మెటీరియల్ విక్రయించేవారు దర్జాగా ఇసుక డంప్ల ఏర్పాటు చేస్తున్నారు. ఫలితంగా పట్టణంలో ఎక్కడ చూసినా అక్రమ ఇసుక డంప్ కనిపిస్తున్నాయి. ఇసుక డంప్లకు ఏ రకమైన అనుమతులు లేకున్నా.. వ్యాపారం మాత్రం పది లారీలు నాలుగు టిప్పర్లుగా సాగుతోంది.

**పెద్ద మొత్తంలో ముడుపులు...**

అక్రమ ఇసుక వ్యాపారం చేస్తున్న వారి పేర్లు బహిరంగ మార్కెట్లో జోరుగా ప్రచారం సాగుతుండడంతో వీరి నుంచి కొందరు పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. మరికొం దరు ఆంధ్రా ప్రాంతం నుంచి సరిహద్దు గ్రామాల్లోకి ఇసుక లారీలు రాగానే అక్కడే కొందరు బెదిరించి సొమ్ము చేసుకుంటున్నారు. అదే సమయంలో కొందరు ఇసుక వ్యాపారులు రాజకీయ నాయకులను ఆశ్రయించి వారి అండదండలతో ఇసుక రవాణా చేస్తున్నారనే ఆరోప ణలు ఉన్నాయి.

**ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి దర్జాగా....**

ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి దర్జాగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణాపై అడ్డుకోవాలంటే అధికారులు కఠిన చర్యలు తీసుకో వాల్సిన అవసరం ఉంది. ఇసుక అక్రమ లారీ పట్టుబడిన సమ యంలో- సీజ్ చేసి యజమానిపై కేసు నమోదు చేసి కోర్టుకు పంపా లని కొందరు సూచిస్తున్నారు. అలాగే ఇసుక లారీ పట్టుబడిన సమ యంలో దానికి సీజ్ చేసి మైనింగ్ శాఖకు అప్పగించాలి. అంతే కానీ ఇసుక లారీ పట్టుబడగానే దానిలోని ఇసుకను అన్లోడ్ చేసి, సాధా రణ జరిమానాతో సరిపెట్టి లారీని విడిచిపెట్టటం వల్ల అక్రమార్కుల్లో ఏ మాత్రం భయం ఉండడం లేదు. ఫలితంగా ఆంధ్ర వ్యాపారులు తిరిగి మళ్లీ యథేచ్ఛగా ఇసుకను దందా కొనసాగిస్తున్నారు.

# నులిపురుగుల నివారణతోనే ఆరోగ్యం...

**నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ ప్రారంభోత్సవం..**

**ఎమ్మెల్యే జారే ఆదినారాయణ...**




**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** నులిపురుగులను నివారిస్తేనే చిన్నారులు ఆరోగ్యంగా మెరుగ్గా ఉంటారని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు.మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్థానిక పీహెచ్సీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1-19 సంవత్సరాలలోపు విద్యార్థులు నులిపురుగుల నివారణ మాత్రలు త ఎ ్ర ని న రి గా వేయించుకోవాలని, ప్రభుత్వం వీటిని ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. అల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరిగి విద్య పట్ల ఏకాగ్రత పెరుగుతుందన్నారు. పిల్లల ఆరోగ్యం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అశ్రద్ధ వహించొద్దన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్, ఎర్రగుంట పిహెచ్సి వైద్యాధికారి ప్రియాంక, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ మహదేవన్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# అల్బెండజోల్ మాత్రలు తీసుకొని నులి పురుగుల నుండి రక్షణ పొందాలి

మొదటి పేజీ తరువాయి





వైద్యా, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను స్వయంగా అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలోని 1 నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న 3,11,317 మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మందులు అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. నులిపురుగుల నివారణ పంపిణీ కోసం జిల్లాలో మొత్తం 3458 విద్యాసంస్థలలో ఏర్పాట్లు చేశామన్నారు. పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు తీసుకొని నులిపురుగుల బారి నుండి రక్షణ పొంది, ఎనిమియా తదితర జబ్బులు రాకుండా మానసిక, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటూ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని అన్నారు. వ్యక్తిగత పారిశు ద్ధ్యం పట్ల జాగ్రత్త వహించాలని, అంటు వ్యాధులను నివారిస్తూ ఆర్యోగంగా ఉండాలని సూచించారు. జిల్లాలోని అన్ని సామాజిక, ప్రాథమిక ఆరోగ్య వైద్యశాలలు, అంగన్ వాడి కేంద్రాలలో, ప్రభుత్వ , ప్రభుత్వేతర పాఠశాలలో, జూనియర్ కళాశాలలో, సాంకేతిక కళాశాలలో మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. నేడు నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోని విద్యార్థులకు ఆగస్టు 18న మరోమారు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు వారి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, చిన్న వయసు నుంచే మంచి అలవాట్లు అలవర్చుకోవాలని, ఆరోగ్యవంతమైన నడవడికతో మంచిగా చదువుకోవాలని తెలిపారు. నులిపురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో అందరు సద్వినియోగం చేసుకోవాలని , తప్పనిసరిగా 19 సంవత్సరాలలోపు వయస్సు కల్గిన ప్రతి ఒక్కరు నివారణ మందులు వేసుకోవాలని అన్నారు. జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం ను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని, పెద్ద వాళ్ల కంటే పిల్లల ఆరోగ్యంపై నులి పురుగుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని, పిల్లలకు అందే పోషకాలను ఇవి తీసుకోవడం ద్వారా వారిలో ఎదుగుదల లోపం కనిపించడంతో పాటు ఇతర సమస్యలకు కారణమవుతాయని అన్నారు. పిల్లల్లో నులి పురుగులు ఉంటే ఆరోగ్య సమస్యలతో పాటు ఎదుగుదల లోపిస్తుందని, రక్తహీనత, పోషకాల లోపంతో చిన్నారులకు పౌష్టికాహారం అందించినా ఉపయోగం ఉండదని, 1నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఒక మాత్ర చొప్పున వేసుకొని పూర్తిగా నమలమని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. కళావతిబాయి, ఉపాధ్యాయులు, వైద్యాధికారులు, అధికారులు తదితరులు ఉన్నారు.

# ఇద్దరు దొంగల అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

వారిని ఆపి తనిఖీ చేయగా, వారి వద్ద 22 తులాల బంగారు ఆభరణాలు, 268 గ్రాముల వెండి లభ్యమైందని తెలిపారు. వీటికి సంబంధించిన వివరాలు అడిగితే వారి నుంచి సరైన సమాధానం రాలేదని అన్నారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా, ఈ నెల 4వ తేదీన రుద్రంపూర్ నివాసి వాకపల్లి రమణ ఇంట్లో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. నిందితులు కారుకొండ కి చెందిన నారసాని రమేష్, మేధరబస్తీకి చెందిన ఓర్సు కుమార్ లను అరెస్ట్ చేసి, బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సీసీఎస్ సీఐ రమాకాంత్, సీసీఎస్ ఎస్ఐలు ప్రవీణ్, రామారావులు పాల్గొన్నారు.

# కోతులగుంపుతో తెగిన రైల్వే విద్యుత్ తీగ

మొదటి పేజీ తరువాయి



ఒక కోతి విద్యుత్ తీగకు తాకటంతో దానికి విద్యుద్ఘాతం తలిగి పెద్ద శబ్దం వచ్చి అక్కడే మృతి చెందింది. ఆదే సమయంలో విద్యుత్ వైరు కూడా తెగి కిందకు వేలాడింది. విద్యుత్ వైరు తెగిన విషయం గమనించిన రైల్వే అధికారులు ఆదే సమయంలో కొత్తగూడెం నుండి సికింద్రబాద్ వెళ్తున్న కాకతీయ ఎక్స్ప్రెస్ ను స్టేషన్లో నిలిపివేశారు. రైల్వే ల్కెన్ మరమ్మత్తులు చేసిన అనంతరం గంటన్నర తర్వాత కాకతీయ కు అధికారులు క్లియరెన్స్ ఇచ్చారు.

## జాతీయ నులిపురుగుల దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** జాతీయ నులి పురుగుల దినోత్సవంలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని పట్వారి గూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో అంకంపాలెం బాలిక ఆశ్రమ పాఠశాలలో గండుగులపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలోని పిల్లలకు నులిపురుగులు మందులను ( ఆల్బెండజోల్ ) మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పిల్లలకు స్వయంగా ఆయనే మాత్రలను మింగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నులిపురుగులు మాత్రలను ముందుగా వాడటం వలన విద్యార్థినీ విద్యార్థులలో రక్తహీనత, ఎదుగుదల లేకపోవడం లాంటి సమస్యలను అరికట్టవచ్చని అన్నారు. ఈ క్రమంలోనే ఒకటి నుండి ఐదు సంవత్సరాల వరకు సిరప్ లు ఐదు నుండి 19 సంవత్సరాల వరకు మాత్రలను ప్రతి ఒక్కరూ వేసుకోవాలన్నారు. పిల్లల ఆరోగ్య సమస్యలు నివారించే దిశలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగానే నులిపురుగుల మందులను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ దిశలోనే ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతను పాటించి ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్, ఏఎంసీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కాకా రమేష్, అంకంపాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి శారద, వార్డెన్ నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**





**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ప్రగతి మైదానంలో జరగనున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి, పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులతో సన్నాహక సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రగతి మైదానంలో ప్రధాన వేదిక, సీటింగ్, అతిథుల వసతులు సక్రమంగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వర్షాకాలం దృష్ట్యా వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. వేడుక ప్రాంగణంలో 108 అంబులెన్స్, వైద్య బృందాలను సిద్ధంగా ఉంచి, అవసరమైన మందులు, ప్రథమ చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆరోగ్య శాఖకు ఆదేశించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని, అలాగే వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, అటవీ, విద్య, వైద్యం, పంచాయతీరాజ్, ఆర్టీసీ తదితర శాఖల పనితీరును ప్రతిబింబించే స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రోటోకాల్ ప్రకారం అధికార అతిథులకు ఆహ్వానాలు పంపించడంతో పాటు, జాతీయ పతాకం గౌరవానికి భంగం కలగకుండా అన్ని ఏర్పాట్లలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల ద్వారా దేశభక్తి గీతాలు, నృత్యాలు, నాటికలు నిర్వహించి జాతీయ భావన పెంపొందించాలని కలెక్టర్ సూచించారు. ప్రశంసా పత్రాల బహూకరణ కోసం శాఖల వారీగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగుల పేర్లను నిర్ణీత గడువు లోపు అందజేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలి






**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీ తోపాటు అవసరమైన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డి వీణగోపాల్ తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే కాకుండా అంతకు ముందుగా కూడా ఓటర్ల జాబితా సవరణలు, క్లైములు, అభ్యంతరాల పరిష్కారం మరియు అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, మార్పు వంటి అంశాలపై తగిన సలహాలు, సూచనలు తీసుకుని అందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని భారత ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. ఆ మేరకు ప్రతినెలా గుర్తింపు పొందిన వివిధ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను తీసుకుని ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు చురుగ్గా ఉండి వారి దృష్టికి వచ్చిన ఎన్నికల అంశాన్ని ఏమైనా ఉంటే వాటిని సమావేశంలో తెలియ జేయాలన్నారు. ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిదిద్దడం వలన స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారవుతుందని అన్నారు. ప్రతి బిఎల్ఓ కు ఒక బూత్ స్థాయి ఏజెంట్ను తప్పనిసరిగా నియమించాలని, రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను నిర్మించుకోవాలని కలెక్టర్ సూచించారు. సమయంలో హడావుడి చేయకుండా ముందుగానే పోలింగ్ కేంద్రాలు లో మౌలిక సదుపాయాలు కల్పన, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు వంటి వాటిపై లిఖితపూర్వకంగా తెలియజేయాలని తద్వారా వాటిని పరిష్కరిస్తామన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కు పొందవచ్చని, ఇందుకోసం ఇందుకోసం వారు ఆన్లైన్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని ఆ దిశగా రాజకీయ పార్టీలు అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ,ఎలక్షన్ సెల్ సూపర్డెంట్లు,ముజాహిద్,రంగ ప్రసాద్ ,భారతీయ జనతా పార్టీ జనతా పార్టీ నోముల రమేష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ లక్ష్మణ్ అగర్వాల్, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా అన్నవరపు సత్యనారాయణ, కమ్యూనిస్టు పార్టీ ఇండియా శ్రీనివాస్, ఆమ్ ఆఫ్ ది పార్టీ రాంబాబు, భారతీయ రాష్ట్ర సమితి పార్టీ అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## లెక్చరర్‌ను సన్మానించిన గ్రామస్తులు...



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని పెంట్లం గ్రామానికి చెందిన పరికల జగన్నాధానికి ఇటీవల పోటీ పరీక్షల్లో జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించారు. ఆయనను సోమవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామం నుండి తొలిసారిగా గెజిటెడ్ ఉద్యోగం సాధించి జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రభుత్వ కళాశాలలో జూనియర్ లెక్చరర్ గా పనిచేస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. జగన్నాధం ను యువత ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ యువత, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యువజన అధ్యక్షుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు నాయనమ్మ, జిల్లా నాయకులు వేముల రమణ తల్లి సీతమ్మ ఇటీవల మృతి చెందారు. సోమవారం మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో జరిగే దశదినకర్మలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతర కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పర్సా వెంకటేశ్వరావు, బాణావత్ బీముడు, కట్టు శివ, ఇనపనూరి జమలయ్య, అన్నపురెడ్డిపల్లి శివాలయ ధర్మకర్త గుజ్జా పూర్ణచంద్రరవు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి వరక అజిత్**




పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)– స్థానిక చంద్రా రాజేశ్వరరావు భవన్‌లో నిర్వహించిన అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎస్‌కే షాహిద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ ఆగస్టు 12వ 89 వసంతాలు పూర్తి చేసుకుని 90 వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలంలో ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించాలని కోరారు. 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నో నగరంలోని బెనారస్ విశ్వవిద్యాలయంలో పాతిల్లాలోనే పిడికిలి బిగించి చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదిస్తూ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న మొట్టమొదటి ఈ దేశ విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. నాటి నుండి నేటి వరకు విద్యారంగా సమస్యలపై వాటి పరిష్కారాలకై సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ ఎంతోమంది విద్యార్థి అమరవీరుల త్యాగాలతో ఎరుపెక్కిన ఏఐఎస్ఎఫ్ జెండాను విద్యార్థులందరూ హక్కునా చేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఎస్ కే షాహిద్, గుండాల సుజన, గుగులోత్ వంశీ, వినయ, పవన్ సాయి, నాగేంద్ర బాబు, బత్తుల సాయి, రాజ్ కమల్, శ్రీకాంత్, మహేష్, రవి, వెంకటేష్, సునీల్, యోగి, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నివారణ

**డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్**

**ఇద్దరు దొంగలను అదుపులో తీసుకున్న 2 టౌన్ పోలీసులు**

**22 తులాల బంగారం, 268 గ్రాముల వెండి, 2.78 లక్షల నగదు స్వాధీనం**





చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, దాని దృష్టిలో ఉంచుకొని కాలనీవాసులు గ్రూపులుగా ఏర్పడి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు జరిగే అవకాశం ఉండదని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్ అన్నారు. సోమవారం కొత్తగూడెం2 టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 4 వ తేదీన రుద్రంపూర్ నాలా ఏరియాకు చెందిన సింగరేణి ఉద్యోగి వాకపల్లి వెంకటరమణ ఇంట్లో జరిగిన చోరీని పోలీసులు చేదించినట్లు తెలిపారు. 10 తేదీన సాయంత్రం 2 టౌన్ పోలీసులు ఐటిఐ కాలేజీ ముందు వెహికల్స్ చెక్ చేస్తున్న క్రమంలో ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్ పై అనుమానాస్పదంగా వస్తున్న వారిని ఆపి విచారించి, వెహికల్ ని చెక్ చేయగా వారి వద్ద బంగారం, వెండి, లభ్యం కావడంతో వెంటనే వారిని అదుపులో తీసుకొని 2 టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని తెలిపారు. పట్టుకున్న ఇద్దరు వద్ద లభించిన బంగారం, వెండి డబ్బు ఎక్కడిది అని వారిని విచారించగా గత 4వ తేదీన రుద్రంపూర్ లోని వాకపల్లి వెంకటేశ్వర్లు ఇంట్లో దొంగతనం చేశామని ఒప్పుకున్నారఅని తెలిపారు. వారి వద్ద నుండి 22 తులాల బంగారం, 268 గ్రాముల వెండి, రూ 2.78 వేలను స్వాధీన చేసుకున్నట్లు తెలిపారు. చెడు వ్యసనాలకు మార్పుకొని తరచూ దొంగతనాలకు పాల్పడుతూ, తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ దొంగతనాలు పాల్పడుతున్నారని గతంలో కూడా ఇద్దరిలో ఒక వ్యక్తి దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో తేలిందని అన్నారు. ఏ1గా లక్ష్మీదేవి పల్లి మండలం కారుకొండ రామవరం చెందిన నారసాని రమేష్, ఏ2గా కొత్తగూడెం, మేదర బస్తి గొల్లగూడెం ప్రాంతానికి చెందిన ఓర్సు కుమార్ వారుగా తెలిపారు. ఎంతో చాకచకంగా అతి తక్కువ సమయంలో 2 సీఐ, సిసిఎస్ టీం సహాయంతో దొంగలను పట్టుకొని లక్షల విలువ గల సొమ్మును రికవరీ చేయగలిగామని, సహకరించిన పోలీస్ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సిసిఎస్ సిబ్బందికి ప్రత్యేక రివార్డులు అందజేశారు.ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ప్రధాన కూడలిలో, మార్కెట్లో, వీధుల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, దొంగలకు ఎటువంటి అవకాశాలు లేకుండా చేయాలని డి.ఎస్.పి సూచించారు. ఎవరైనా కొత్త వ్యక్తులు కనబడిన రాత్రి సమయాలలో భారీ శబ్దాలు వినబడిన 100 కు డయల్ చేయండి అని, ఐదు నిమిషాల్లో మా పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు.

# నూతన జిపి కార్యాలయంతో పాలనాసేవలు సులభతరం

**అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి**

**పెండింగులో ఉన్న పంచాయతి భవనాల నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తా**

**ప్రజల మౌలిక వసతుల కల్పనపై పీఆర్ శాఖ దృష్టిసారించాలి**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**బిక్కుతండా జిపి నూతన కార్యాలయ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే**



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)– నూతనంగా నిర్మిస్తున్న పంచాయతీ కార్యాలయాలతో పాలన సేవలు సులభతరం అవుతాయని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని బిక్కుతండా గ్రామాల్లో రూ 20లక్షలతో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనంనీ ఎమ్మెల్యే అధికారులు, గ్రామ ప్రజలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. ఇజిఎస్, డిఎమ్ఎఫ్టి, ఎస్డిఎఫ్ తదితర నిధులతో కోట్లాది రూపాయల వ్యంతో రోడ్లు, డ్రైన్లు నిర్మించడం జరిగిందని, ప్రతిపాదనలు పంపిన అభివృద్ధి పనులను త్వరలో అనుమతులు లభిస్తాయని తెలిపారు. అభివృద్ధిలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. నియోజకవర్గం వ్యాప్తంగా పెండింగులో ఉన్న పంచాయతి భవనాల నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల మౌలిక వసతుల కల్పనపై పంచాయతీరాజ్ శాఖ దృష్టిసారించాలనీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ దారా ప్రసాద్, ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏడిఈ అబ్దుల్ రహీం, పంచాయతీరాజ్ డిఈ రామకృష్ణ, ఎంపీఓ, రూరల్ ఎస్ఐ సురేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, ఉప్పుశెట్టి రాహుల్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొండ వెంకన్న, పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, సీపీఐ నాయకులు శనగారపు శ్రీనివాస్ రావు, నరహరి నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ మద్దుల వీర మోహన్ రావు, జకరయ్య, మాజీ సర్పంచ్ భూక్యా విజయ, వేములపల్లి రాజశేఖర్, పోలబోయిన వెంకటేశ్వర్లు, ఎస్ఏ రెహమాన్, కరీం, లాసింగ్, గురుమూర్తి, భూక్య దేవా, కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్, కపర్తి వెంకటాచారి, విజయ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీ భూములపై విచారణ చేపట్టాలి

**అధికారులు స్పందించకుంటే నిరసన దీక్ష చేపడతాం**

**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం ఇందిరమ్మ కాలనీలో భూములలో జరుగుతున్న నిర్మాణాలపై, జరుగుతున్న అక్రమ లావాదేవీలపై సమగ్ర విచారణ చేపట్టాలని, భూములను ఆక్రమించుకొని భూదందా చేస్తున్న నాయకులపై చర్యలు తీసుకోవాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా పిర్యాదు చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కంటే ముందు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జీకే ఓపెన్ కాస్ట్ బొగ్గుగని విస్తరణలో భాగంగా 7ఇంక్లైన్ లో ఇల్లులు కోల్పోయిన సుమారు 1060 మందికి ఇందిరమ్మ పథకం ద్వారా స్థలాలు కేటాయించడం జరిగిందని ఆ తరువాత కాలక్రమేనా నిధులు సరిపడా రాక,సరైన మౌళిక వసతులు లేక నిర్మించుకున్న ఇళ్ళలోకి జనాలు రాక అసంపూర్తిగా వదిలేసిన గృహాలు చాలా ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ఇందిరమ్మ పథకం రద్దుతో లబ్ధిదారులు గృహ నిర్మాణాలు చేసుకోకపోవడంతో భూములను ఇటీవల కాలంలో కొంతమంది మాజీ ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు దళారీల అవతారమెత్తి అమ్ముకాలు చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణాలు జరుగకుండా, అమ్మకాలు జరగకుండా చూడాలని లేని యెడల పార్టీ ఆధ్వర్యంలో పెద్దయెత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, పూణెం మురళి, గజ్జల శంకర్, సిద్ధు, తదితరులు పాల్గొన్నారు.

# సెలవులలో ఊర్లకు వెళ్తున్నారా... జాగ్రత్త!

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**




కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్) – ఈ నెలలో వరుస సెలవులు రానున్న నేపథ్యంలో ఇంటిని వదిలి దూర ప్రయాణాలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు సెలవులు ఉండటంతో, చోరీల నియంత్రణ కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠా జిల్లా పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు సమాచారం అందిందని, తాళం వేసి ఉన్న ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్నారని వెల్లడించారు. రాత్రివేళల్లో పోలీసులు గస్తీ ముమ్మరం చేసినప్పటికీ, ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నంబర్‌ను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేయాలని, అలా చేయడం వల్ల వారి వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేసి ఇంటి పరిసర ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయగలమన్నారు. ఇరుగు పొరుగు వారికి ఇంట్లో ఎవరూ లేరని తెలుపడం, విలువైన వస్తువులను బ్యాంకు లాకర్‌లో భద్రపరచుకోవడం లేదనుకుంటే వెంట తీసుకెళ్లడం ఉత్తమమన్నారు. ప్రయాణంలో బంగారు నగలు, నగదు బ్యాగులను ఎప్పుడూ దగ్గర ఉంచుకోవాలని సూచించారు.దొంగతనాల నివారణకు ఇళ్లల్లో, కాలనీల్లో స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ముఖ్యంగా సింగరేణి, కేటీపీఎస్, నవభారత్, ఐటీసీ, బీటీపీఎస్ వంటి కంపెనీల యాజమాన్యాలు తమ ఉద్యోగుల కాలనీలలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై సమాచారం కోసం జిల్లా కమాండ్ కంట్రోల్ నంబర్ 8712682128 లేదా డయల్ 100కి ఫోన్ చేయాలని కోరారు.

# విద్యార్థుల పాలిట పండగల మారిన ఎమ్మెల్యే పుట్టినరోజు

**- అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే మట్టారాగమయి పుట్టినరోజు వేడుకలు.**

**- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 240 లేడీస్ సైకిలు అందజేత, - 1000 మంది స్టూడెంట్స్ కు కాలేజీ యూనిఫామ్స్, పుస్తకాలు,వాటర్ బాటిల్స్ అందజేత.**

**-పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద్ విజయకుమార్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సోమవారం నాడు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాల లో ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సుమారు 30 లక్షలు రూపాయలు తో కని విని ఎరుగని రీతిలో సేవా కార్యక్రమాలను అంగరంగ వైభవంగా విద్యార్థుల పాలిట పండుగ గా ఘనంగా పుట్టిన రోజు వేడుకలు నిర్వహించినారు. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా సత్తుపల్లి మండలం లోని అన్నిగ్రామాల ప్రభుత్వ పాఠశాల లో 10 వ తరగతి చదువుతున్న 240 మంది విద్యార్థిని లకు, 240 లేడీస్ సైకిల్లను సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మరియు కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ వారి చేతుల మీదగా విద్యార్థులకు అందజేసినారు. అనంతరం సత్తుపల్లి ప్రభుత్వ బాలురు, బాలికల జూనియర్ కాలేజీ స్టూడెంట్స్ కు మరియు సత్తుపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ స్టూడెంట్స్ కు మొత్తం సుమారు 1000 మంది స్టూడెంట్స్ కు కాలేజీ యూనిఫామ్స్, పుస్తకాలు,వాటర్ బాటిల్స్ మరియు పెన్నులు అందజేసి 240 మంది విద్యార్థిని సైకిల్ లతో కలిసి సత్తుపల్లి బస్టాండ్ మీదుగా భారీ ర్యాలీ లో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. సైకిల్ తీసుకున్న విద్యార్థిని కళ్ళల్లో, వారి కుటుంబాల్లో చెప్పలేని ఆనందం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గంలో మొత్తం 12 మంది బాసర ఐఐటి కీ ఎంపికైన విద్యార్థినిలకు ఒక్కొక్కరికి 5000 చొప్పున మొత్తం 12 మందికి 60,000 రూపాయలు నగదు ను ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహం అందించినారు. సత్తుపల్లి మండలంలో మరియు పట్టణంలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ఆశ స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున వారికి బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమాలు ఎమ్మెల్యే మట్ట మాట్లాడుతూ విద్యార్థుల మధ్య పుట్టినరోజు జరుపుకోవటం ఆనందంగా ఉందిఆ దేవుడు నాకు ఇచ్చిన అదృష్టంగా భావిస్తున్నా అని స్టేజ్ పై ఉన్న మేమందరం గవర్నమెంట్ స్కూల్ లో చదివి ఈ స్థితికి వచ్చాము అని డాక్టర్ అవటానికి 3 మైళ్ళు క్యారేజీలు కట్టుకొని గవర్నమెంట్ స్కూల్ కి నడిచి వెళ్ళాం అంటూ తల్లి దండ్రుల మాటలు విన్నాం పైకి వచ్చాం అదేవిధంగా మీరు కూడా ఏది మంచి ఏది చెడు అనేది మనమే ఆలోచించుకోవాలి అని మీరు ఇంకా చిన్న పిల్లలు కారు



మాకంటే ఎక్కువ ఆలోచిస్తున్నారు మీరు టెక్నాలజీ వినియోగించటం అప్డేట్ లో ఉన్నారు అని చెడు చేసే వాటి జోలికి పోకుండా కంట్రోల్ చేసుకుని ముందుకు వెళితే సక్సెస్ వస్తుందని చదువుపై దృష్టి పెట్టి మీరు కృషి చేస్తే భవిష్యత్తులో పైకి వస్తారు అని అన్నారు. ఇంత గొప్పగా నా పుట్టినరోజు వేడుకలను జరిపినందుకు శుభాకాంక్షలు తెలిపినందుకు అందరికీ నా ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఆర్యవైశ్య వ్యాపారస్తులు నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు ప్రజలు విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## వైరా మున్సిపాలిటీలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన

### :- ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



**వైరా సూర్యం మేజర్ న్యూస్:ు**
వైరా మున్సిపాలిటీ కార్యాలయంలో శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్. మున్సిపాలిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినారు వైరా మున్సిపాలిటీ అభివృద్ధే ముఖ్యంగా అన్ని వార్డులలో పారిశుధ్యం, మొక్కలు నాటడం, కార్యక్రమాలు నిర్వహించాలని దానికి సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని మున్సిపాలిటీలో అధికారులు సమన్వయంతో పని చేయాలని వర్షాకాలంలో అంట వ్యాధులు సీజనల్ వ్యాధుల సమస్యలు ఎక్కువగా వస్తాయి కాబట్టి కచ్చితంగా పరిశుభ్రంగా వైరా మున్సిపాలిటీ తీర్చిదిద్దాలని తెలియజేసినారు.. నియోజకవర్గ హెడ్ క్వార్టర్ వైరా మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉంచాలని మంచి మంచి మొక్కలు నాటాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చింత వేణు గారు, మున్సిపాలిటీ మేనేజర్, ఆర్ ఐ, ఏఈలు డిఈ లు, సానిటరీ ఇన్స్పెక్టర్, వార్డ్ ఆఫీసర్స్, మరియు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం సీసా తీసుకుంటుండుగా కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మద్యం మత్తులో మందు కోసం వెళ్లి...ఓ దుకాణం రేకులు తొలిగించి.. మద్యం సీసా తీసుకుంటుండుగా... ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా,నేలకొండపల్లి మండలం లోని కోనాయిగూడెం గ్రామానికి చెందిన బొడ్డు పిచ్చయ్య (54) అనే వ్యక్తి ఆదివారం రాత్రి స్థానిక ఓ దుకాణం రేకు ను తొలిగించి... మద్యం తీసుకుంటుండుగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురైయ్యాడు. దీంతో అక్కడిక్కడే మృతి చెందాడు...మృతుడు భార్య కరుణ ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో మృతదేహం కు పోస్టుమార్టమ్ ను నిర్వహించారు.

## మధిర పట్టణం 17వ వార్డులో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ

### - ఖమ్మం పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం



**మధిర, సూర్య మేజర్ న్యూస్**
మధిర పట్టణంలోని 17వ వార్డులో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఖమ్మం పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం సోమవారం ఆవిష్కరించారు. అనంతరం టిడిపి పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరుచుకున్న నటుడు నందమూరి తారక రామారావు అని తెలిపారు. తెలుగు భాషపై.. తెలుగు నేలపై ఆయన ముద్ర అజరామరం అని అన్నారు. సినిమా రంగమైనా, రాజకీయ వేదిక అయినా అన్ని చోట్ల కోట్లాది మంది మనసులో నిలిచిపోయిన యుగ పురుషుడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు.“ప్రజలే దేవుళ్లు–సమాజమే దేవాలయం” అనే సిద్ధాంతాన్ని బలంగా నమ్మే యన్.టి.ఆర్., అధికారంలో వున్నా, ప్రతిపక్షంలో వున్నా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, పేద ప్రజల సంక్షేమానికి చివరివరకూ కృషిచేసిన మహనీయుడని, అలాంటి మహనీయుడు విగ్రహాన్ని వాడవాడలా ప్రతిష్టించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈసారి జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో టిడిపి పోటీ చేస్తుందని, కార్యకర్తలు పట్టుదలగా ముందుకు సాగుతున్నారని, ముఖ్యంగా యువత అన్నిచోట్ల టిడిపి పట్ల ఉత్సాహంగా పనిచేస్తున్నారని, యిది మంచి పరిణామమని, స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేసారు. విగ్రహ నిర్మాణా నికి తోడ్పాటు అందించిన వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, ములకలపల్లి



వినయ్ లను డాక్టర్ రామనాథం అభినందించారు అంతకు ముందు పార్టీ కార్యాలయం నుండి టిడిపి జండాలతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి 12వ 13వ వార్డులలో పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు,రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్ బాబు పార్టీ జండాలను విష్కరించాసారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కౌన్సిలర్ ములకలపల్లి వినయ్ యలమంచిలి శివ, బోనకల్, ఎర్రుపాలెం, మధిర రూరల్ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, దోమందుల సామేలు, మార్నీడి పుల్లారావు, పట్టణ కార్యదర్శి చట్టు వెంకటేశ్వర్లు, నాయకులు వంగాల రామకోటి, కోనేరు రాణి, వంకాలపాటి వెంకట నాగేశ్వరరావు, వీరమాచినేని నాగ సులోచన, పార్టీ నాయకులు గద్దల ప్రకాశరావు, మేడా వెంకటేశ్వరరావు, అనుమోలు సతీష్, పాశం రామనాథం, మైనేడి జగన్మోహన్ రావు, యడవల్లి నాగభూషణం, అంగడాల గోపి, పార్వతి, మన్నేపల్లి రత్నకుమారి, గడ్డం మల్లికార్జునరావు, దేవభక్తుని వెంకట్, చిన్నం స్వామి,వాసిరెడ్డి ఈశ్వర్, వెలివల శ్రీనివాసరావు, కర్నాటి వీరభద్రరావు, పత్తిపాటి కృష్ణారావు, జంగాల మధు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ సేవ ఫౌండేషన్ లో పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బత్తుల రాము సహకారంతో మధిర పట్టణంలోని ఆదరణ సేవా ఫౌండేషన్ లో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి ఆదివారం అన్నదాన నిర్వహించారు.
ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి అన్నదానానికి కావలసిన ఏర్పాటను చేసిన బత్తుల రాముకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు.





# ఓట్ల చోరీ'పై ప్రజల్లోకి క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** టి పి సి సి అద్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం ఓట్ల చోరీ అంశాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సూత్రప్రాయంగా నిర్ణయించారు.బీజేపీ ఎలక్టోరల్ మోసాలకు పాల్పడుతోందని ఆరోపంచారు .నియోజకవర్గాల్లో మండల స్థాయిలో పవర్ పాయింట్ ప్రజెంటెషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు.సోమవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలం సంజీవరెడ్డి భవన్-ఖమ్మం లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్, శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఏ ఐ సి సి సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా, రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు వడ్డేబోయిన నరసింహారావు,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, వేజెండ్ల సాయికుమార్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్, రాష్ట్ర మైనారిటీ నాయకులు బి యచ్ రబ్బానీ,ఖమ్మం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, బోజెడ్ల సతీష్ , నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్ దేవత్ శంకర్ నాయక్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, పల్లెబోయిన భారతి చంద్రం,రాపర్తి శరత్, ముక్తార్, కన్నం ప్రసన్న కృష్ణ మరియు డివిజన్ అధ్యక్షులు శ్రేణులతో, మీడియా పాత్రికేయులు, ఫోటో గ్రాఫర్లతో కలిసి తిలకించారు.ఎన్నికల్లో బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఈ అంశాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్తామని. ఇప్పటికే లోక్ సభలో ప్రతిపక్ష నేత మా రాహుల్ గాంధీ బీజేపీని, ఎన్నికల సంఘాన్ని తూర్పారబడుతున్నరు .ఈ విషయ నేపథ్యంలో పార్టీ కేడర్ తోపాటు ప్రజ లకు కూడా దీనిపై అవగాహన కల్పించాలని టీపీసీసీ సూత్రప్రాయం గా నిర్ణయించి ఒదన్నారు త్వరలోనే ఏఐసీసీ నుంచి అందే మార్గదర్శకాల ప్రకారం టి పి సి సి ఆదేశాల మేరకు కార్యాచరణ రూపొందిస్తామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్ జిల్లా ముఖ్య నేతలు తెలిపారు.

**ప్రజెంటేషన్లు.. శిక్షణ తరగతులు**

బీజేపీ ఓట్ల చోరీకి ఎలా పాల్పడుతోందన్న అంశాన్ని టి పి సి సి అదేశానుసారం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా ప్రజలకు వివరించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ భావిస్తోంది. ఇందుకోసం టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అసెంబ్లీ నియోజకవర్గ, మండల స్థాయిల్లో ఎలాంటి కార్యక్రమాలను రూపొందించాలన్న విషయమై కసరత్తు చేస్తోంది. ప్రజెంటేషన్లకు తోడు కొత్త ఓటర్ల నమోదు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై టి పి సి సి ఆధ్వర్యంలో అనుబంధ సంఘాలకు శిక్షణ తరగతులు నిర్వహించే అంశాన్ని కూడా పరిశీలిస్తోంది. ఓటర్ల నమోదు కార్యక్రమం పూర్తయ్యాక ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో డిజిటల్ ఓటరు జాబితా కోసం ఎన్నికల సంఘానికి ఎక్కడికక్కడ విజ్ఞప్తులు చేయడం ద్వారా వెంటనే ఓటరు జాబితాను పరిశీలించే అవకాశం ఉంటుందని భావిస్తోంది.

అందుకు అనుగుణం గా కార్యాచరణ చేపట్టనుంది. 'బీజేపీ ఎలక్టోరల్ మోసాలకు పాల్పడి గెలుస్తోందనే విషయం అందరికీ తెలుసు. అయితే ఈ అంశాన్ని ఏ రాజకీయ పార్టీ కూడా సీరియస్ గా తీసుకోలేదు. ఇప్పుడు రాహుల్ గాంధీ దీనిపై కొట్లాడదామని నిర్ణయించుకున్నారు. ఆయనకు మద్దతుగా టీపీసీసీ, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యక్రమాలు తీసు కోవాల్సి ఉంటుంది. ఖచ్చితంగా బీజేపీ సాగిస్తున్న ఎలక్టోరల్ మోసాలను ప్రజలకు వివరిస్తాం'అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా ముఖ్య నేతలు వెల్లడించారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రజెంటేషన్ ప్రదర్శన ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ ఢిల్లీలో ఇచ్చిన ప్రజెంటేషన్ ను జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్ అనువదించి శ్రేణులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఓబీసీ సెల్ నాయకులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, కమతం రామకృష్ణ, కాళంగి కనకరాజు, గడ్డం వెంకటయ్య, రజీ, జహీర్,మహమూద్, వసీం, జాని మియా, జాకీర్ హుస్సేన్, కంపాటి వెంకన్న, గౌస్,నారాయణ, శ్రీనివాస్, పర్వత శ్రీనివాస్, చల్లా ప్రతిభారెడ్డి, కొత్తపల్లి పుష్ప, ఊరుకొండ చంద్రిక, సుకన్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో విజయాన్ని మట్టా దంపతులకు అందిద్దాం...

**- ఘనంగా ఎమ్మెల్యే రాగమయి పుట్టినరోజు వేడుకలు.**

**- విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలు ఇతర వస్తువుల పంపిణీ.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాకమయి దయానంద పుట్టినరోజు సందర్భంగా పెనుబల్లి మండలంలోని ప్రతి గ్రామంలో ఆమె ఆదేశాలతో స్థానిక పాఠశాలలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాఠ్యపుస్తకాలు, బుక్స్ లు, పెన్నులు, వాటర్ బాటిళ్లు, భోజనం ప్లేట్లు విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేశారు. సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలను పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు వియ్యం బంజర్ ఆర్కే ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో కేకులు కత్తిరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే మట్ట దంపతులు రానున్న రోజుల్లో వారి నాయకత్వాన్ని బలపరిచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల పనిచేసి స్థానిక ఎన్నికలలో శాతం విజయం సాధించి మట్ట దంపతులకు బహుమతిగా అందించాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా పెనుబల్లి ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పళ్ళు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు చీకటి రామారావు, కీసరి శ్రీనివాస్ రెడ్డి, రాజబోయిన కోటేశ్వరావు, చీకటి చిన్న నరసింహారావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, అలుగోజు చిన్నస్వామి, షేక్ కరిముల్లా, ఈడా కమలాకర్,



షేక్ బాషా, బొర్రా కోటేశ్వరావు, మేకతొట్టి కాంతయ్య, మాలోతు రాధాకృష్ణ, గోగినేని రమేష్, వంకాయలపాటి పవన్ కుమార్, మిట్టపల్లి కిరణ్ కుమార్, బుఖ్య ప్రసాద్, పిల్లి నవజీవన్, దూదిపాల ప్రసాద్, దొంతు మాధవరావు, బల్లి కాసులు, చిలక బత్తుల చెన్నారావు, మల్లెల రాజా,కర్రి కమలాకర్, కర్రి సదా, చెన్నారావు, పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సండ్ర పరామర్శలు, ఆశీర్వాదాలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండలంలో మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పర్యటించి పలువురిని పరామర్శించారు. పలు శుభకార్యాలకు హాజరయ్యారు. అనారోగ్యానికి గురైన వియ్యం బంజర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ముక్కెర భూపాలరెడ్డి, రోడ్డు ప్రమాదానికి గురైన మల్లెల శ్రీనివాసరావు, మోకాళ్ళ ఆపరేషన్ చేయించుకున్న పసుపులేటి వెంకట రమణయ్య, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న చెక్కిలాల నాగేశ్వరరావు, అనారోగ్యానికి గురైన రంగారావు బంజర్ గ్రామానికి చెందిన మిరియాల వెంకటేశ్వరరావు, ప్రమాదానికి గురైన ఎడ్ల బండి గ్రామానికి చెందిన రామారావు లను ఆయన పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులు అని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇటీవల మరణించిన ఎస్.కె భాషా, చెక్కిలాల వెంకటమ్మ, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కరాలపాడు గ్రామంలో వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనకాల వెంకటరావు, చెక్కిలాల మోహన్రావు, కోటగిరి సుధాకర్ బాబు, కొప్పుల గోవిందరావు, చెక్కిలాల లక్ష్మణ రావు, లగడపాటి శ్రీను, మందడపు అశోక్ కుమార్, గోదా చెన్నారావు, తేజవత్ తావు నాయక్, ఏటుకూరి బాబు, రామకృష్ణ, మరకల చంటి, కోటి బాబు, మరకాల వెంకీ, శివ తదితరులు పాల్గొన్నారు.

# కరిముల్లా ఆధ్వర్యంలో పాఠశాలలో పుస్తకాల పంపిణీ

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



సత్తుపల్లి శాసన సభ్యులు డా"మట్టా రాగమయి దయానంద్ జన్మదినో త్సవం సందర్భంగా పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కరీముల్లా ఆధ్వర్యంలో ఎరుగట్ల, రామచంద్రపురం గ్రామాలలో పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్ పంపిణి చేశారు. రెండు గ్రామాల ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే రాగమయికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా"మట్టా రాగమయి, తెలంగాణ రాష్ట్ర నాయకులు డా"మట్టా దయానంద్ చేస్తున్న అభివృద్ధిని షేక్ కరిముల్లా గ్రామాల ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇరు గ్రామాల పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజలు,విద్యార్థుల పాల్గొన్నారు.


# ప్రకటన

డాక్యుమెంట్లులోపించిన.డాక్యుమెంట్లు నెంబర్. 2937/ 2011.. ది.07.09.2011. నున్నా పుల్లారావు తండ్రి కృష్ణమూర్తి అనే నేను ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం అయ్యగారి పేట గ్రామం గుడిపాడు రోడ్ లో నివాసం ఉంటున్నాను 06.08.2025. మా ఇంటి నుండి సత్తుపల్లి బస్టాండ్ కి వెళుతుండగా నా యొక్క భూమికి సంబంధించిన డాక్యుమెంట్లు దారిలో జారిపోయినవి డాక్యుమెంట్లు నెంబర్.2 937/ 2011..ది.07.09.2011. సబ్ రిజిస్టర్ ఆఫీస్ గాజువాక విశాఖపట్నం డాక్యుమెంట్ నెంబర్ 2759/2014 తేదీ 21.05.2014. ఎస్ ఆర్ ఓ గుణదల విజయవాడ. డాక్యుమెంట్ నెంబర్ 3278/2014 తేది 09.06.2014. యస్ఆర్ఓ గుణదల విజయవాడ డాక్యుమెంట్ పోయి నవి. కావున ఎవరికైనా దొరికిన యెడల మాకు సమాచారం ఇవ్వగలరని ప్రార్థన. నున్నా పుల్లారావు గుడిపాడు రోడ్డు.సత్తుపల్లి. 9676934984.7416722628.

# పోలేపల్లిలోని రాజీవ్ స్వగృహ టౌన్ షిప్ వేలానికి ప్రభుత్వం నిర్ణయం...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-సెప్టెంబర్ 6వ తారీఖు వరకు బహిరంగవేలం టెంటర్ దాఖాలుకు అవకాశం**
**-సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వ ఉద్యోగులు టెండర్ లో పాల్గొనేందుకు ప్రత్యేక ఆసక్తి,-రాజీవ్ స్వగృహ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి, వేలం ఫ్రీ బిడ్ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
గృహ నిర్మాణ శాఖ ప్రతిపాదనల మేరకు పోలేపల్లిలోని రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పూర్తి అయిన, నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు బహిరంగ వేలం నిర్వహించేందుకు ప్రణాళికలు చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి లోని రాజీవ్ స్వగృహ భవన సముదాయాన్ని సోమవారం స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎస్ఇ భాస్కర్ రెడ్డి, ఇఇ నరేందర్ రెడ్డి, జిల్లా టిఎస్జీవోస్ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, బిల్డర్స్ తో కలిసి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నిర్మాణంలో ఉన్న ఎనిమిది బ్లాక్ లు తిరుగుతూ ఇళ్లను పరిశీలించారు. ఆనతరం కలెక్టర్ రాజీవ్ స్వగృహ టౌన్ షీఫ్ బహిరంగ వేలానికి సంబంధించి జిల్లా ప్రముఖ కంపెనీల ప్రతినిధులు, బిల్డర్స్ తో ఫ్రీబిడ్ ముందస్తూ అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుద్దీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఖమ్మంలోని రాజీవ్ స్వగృహకల్ప అనేది సొంత ఇంటి కలను నెరవేర్చడానికి ఉద్దేశించి రూపొందించబడిన గృహనిర్మాణ సముదాయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు రాజీవ్ స్వగృహ మంచి సదావకాశమన్నారు. పోలేపల్లి రెవెన్యూ పరిధిలోని మున్నేరు ఒడ్డున బహుళ అంతస్తుల భవనాలలో ఎనిమిది బ్లాకులు, తొమ్మిది ఫ్లోర్లు, ఒక్కో ఫ్లోర్కు 8 ఫ్లాట్లు ఉన్నాయన్నారు. మొత్తం మీద 576 ఫ్లాట్లు ఉన్నట్లు తెలిపారు. నిర్మాణ పనులు దాదాపు పూర్తి అయ్యాయని, ఇంటీరియల్ డెకరేషన్ పనులు





మిగిలి ఉన్నాయని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న రాజీవ్ స్వగృహ ప్రాజెక్టును మొత్తంగా ప్రాజెక్టుగా అందు బాటులో ఉన్న బహిరంగ భూమిని మినహాయించి ఉన్న చోట ఉన్న విధంగానే ప్రాతిప ˇదికన విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించిన ట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఇఎండీ చెల్లించడానికి సిద్ధంగా ఉన్న సంఘాలు, బిల్డర్లు, డెవలపర్లు సహా వ్యక్తులు ఎవరైన సెప్టెంబర్ 6వ తేదీ వరకు బహిరంగవేలంలో టెండర్ దాఖలు చేయవచ్చని అన్నారు. ఉద్యోగస్తులకి ఈగేటెడ్ కమ్యూనిటీని అందుబాటులోకి తీసుకురావడానికి ఉద్యోగ సంఘాలు చేస్తున్న కృషిని ప్రత్యేకంగా గుర్తుచేస్తూ కలెక్టర్ అభినందిం చారు.

త్వరలో మున్నేరు రిటైనింగ్ వాల్ పూర్తి చేస్తామని, తద్వారా ఖమ్మం నగరానికి పడమర భాగంలో ఉన్న ఏదులాపురం మున్సిపాలిటి అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని, హైవే రోడ్డు మార్గాలు వస్తున్నాయని ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ భవన సముదాయంనకు 60 ఫీట్ల రోడ్డు మంజూరు అయిందని పనులు వేగంగా పనులు జరుగుతాయని అన్నారు. సంఘం తరపున ఉద్యోగులు ఈ సముదాయాన్ని ఫ్లాట్లుగా కొనేందుకు సిద్ధపడ్డ ప్రభుత్వ ఉద్యోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గేటెడ్ కమ్యూనిటీ నమూనా రూపొందించిన బ్రోచర్ ని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ శాఖ అధికారి భూక్యా శ్రీనివాస్, అధికారులు ఉన్నారు.

## వైద్య అధికారుల నియామక జాబితాపై అభ్యంతరాలుంటే ఆగస్టు 14 లోగా తెలపాలి ....

**-జిల్లా ఆస్పత్రుల ప్రధాన కార్యాలయం సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఖమ్మం జిల్లా పరిధిలోని ఆస్పత్రులలో వైద్యాధికారుల పోస్టులకు నిర్వహించిన ఇంటర్వ్యూ కు సంబంధించిన ఒప్పంద ఉద్యోగ నియామక ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ పై అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 14 లోగా తెలపాలని జిల్లా ఆస్పత్రుల ప్రధాన కార్యాలయం సూపరింటెండెంట్ డాక్టర్ కే. రాజశేఖర్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6న తెలంగాణ వైద్య విధాన పరిషత్, ఖమ్మం జిల్లా పరిధిలోని ఆసుపత్రులలో గైనకాలజీ, అనస్థీషియా, ఆఫ్తాల్మాలజీ, ఇఎన్టి, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ పోస్టులకు కాంటాక్ట్ పద్ధతిన నియమించుటకు వాక్-ఇన్-ఇంటర్వ్యూ నిర్వహించినట్లు తెలిపారు .అట్టి పోస్టుల ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ ను https://khammam.telangana.gov.in వెబ్సైట్ నందు ప్రదర్శించడం జరిగిందని, అట్టి జాబితాపై అభ్యంతరాలు ఏమైనా ఉంటే కలెక్టరేట్ మొదటి అంతస్తులోని ఎఫ్ 2 నెంబర్ లో గల జిల్లా సూపరింటెండెంట్ జిల్లా ఆస్పత్రుల ప్రధాన కార్యాలయంలో సమర్పించాలని డాక్టర్ కే రాజశేఖర్ గౌడ్ ఆ ప్రకటనలో తెలిపారు.

## జన్నారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కోటగిరి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



సతివియోగంతో బాధపడుతున్న మిత్రుడిని కోటగిరి సుధాకర్ బాబు ఓదార్చారు. పెనుబల్లి మండలం విఎం బంజర్ గ్రామానికి చెందిన శ్రీ రాజ సాయి మందిరం కమిటీ చైర్మన్, రిటైర్డ్ సిఐ జెన్నారెడ్డి నరసింహారెడ్డి సతీమణి చెన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మిత్రుడు భార్య మరణం వార్త తెలిసి పెనుబల్లి మండల బిఆర్ఎస్ నాయకులు పెనుబల్లి మాజీ ఎంపీటీసీ కోటగిరి సుధాకర్ బాబు సోమవారం వారి నివాసానికి వెళ్లి విజయ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కోటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి పుట్టినరోజు వేడుకలు

**- విద్యార్థిని, విద్యార్థులకు 1,50,000 రూపాయల స్కాలర్ షిప్ లు పంపిణీ, - ఐ ఐ ఐ టీ లో ఉత్తమ ర్యాంక్ సాధించిన విద్యార్థి కి 20,000 రూపాయలు అందజేత.**




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



స్థానిక పాత సెంటర్ యు పి ఎస్ స్కూల్ లో సోమవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించినారు. పుట్టినరోజు సందర్భంగా డాక్టర్ ఇమ్మడి నిఖిల్ , ప్రముఖ డాక్టర్ ఇమ్మడి ప్రసాద్ సహకారం తో 2024-25 విద్యా సంవత్సరం 10 వ తరగతి ఫలితాలు లో సత్తుపల్లి మండల స్థాయి లో ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు స్కాలర్ షిప్ లు పంపిణీ చేసి మరియు తల్లి లేదా తండ్రి లేని 45 మంది విద్యా ర్థులకు 1000 రూపాయలు విలువ గల కిట్లు పంపిణి చేయడం జరిగి ంది . ఈ కార్యక్రమంలో పాఠశాల లో 10 వ తరగతి లో ఫస్ట్ క్లాస్ వచ్చిన వారికి 3,000 రూపాయలు, 2వ క్లాస్ వచ్చిన వారికీ 2,000 రూపాయలు మరియు మండలం లో ర్యాంకులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించటం జరిగింది. అదేవిధంగా యు పి ఎస్ స్కూల్ నందు మొత్తం 1,50,000 రూపాయలు తో ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలో హనుమాన్ నగర్ కాలనీ హకీమ్ కుమార్తె సమీరా బాసర ఐ ఐ ఐ టీ లో ఉత్తమ ర్యాంక్ సాధించిన సందర్భంగా వారికీ 20,000 రూపాయలు నగదు ఎంఎల్ఏ డాక్టర్ మట్టా దంపతులు చేతులు మీదుగా అందించటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నా పుట్టినరోజు కార్యక్రమం ఒక మంచి సేవా కార్యక్ర ˇమాల తో మరియు పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల మధ్య చేసుకోవటం నాకు ఎంతో సంతోషం గా వుంది అని మీకు లాగే నేను కూడా, డాక్టర్ దయానంద్ కూడా ప్రభుత్వ పాఠశాల లో చదువుకొని ఈరోజు సమాజం లో మంచి ఉన్నత స్థానం లో వున్నాము అని ప్రభుత్వ పాఠశాల లో చదువు కునే ప్రతి ఒక్కరూ కూడా తల్లి, తండ్రులు, గురువులు మాట విని మంచిగా చదువుకోవాలి అని ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమం లో అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు, విద్యా శాఖ అధికారులు, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పాలేరు ప్రజలకు వరంలా సీఎంఆర్ఎఫ్ చెక్కులు

**-మంత్రి పొంగులేటి చొరవతో లబ్ధిదారుల ముఖాల్లో సంతోషకిరణాలు**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
పేదల కష్టాలు తీర్చడమే ప్రజా ప్రతినిధి నిజమైన ధర్మమని నమ్మే తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆ స్ఫూర్తిని మరోసారి ఆచరణలో చూపించారు. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు సోమవారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... "ప్రతి నెలా పాలేరు నియోజకవర్గానికి చెందిన 400 మందికి పైగా లబ్ధిదారులకు రూ. ఒక కోటి విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంత్రి పొంగులేటి చొరవతో వస్తున్నాయన్నారు. అందులో భాగంగా భాగంగా ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 94మంది లబ్ధిదారులకు సుమారు రూ. 31 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కృషితో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్తోందని ఆయన అన్నారు. సీఎంఆర్ఎఫ్ సహాయం అందుకున్న లబ్ధిదారుల కళ్లల్లో ఆనందభాష్పాలు కమ్ముకున్నాయి. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు ప్రభుత్వం అండగా నిలిచిందని భావోద్వేగంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కళ్లెం వెంకటరెడ్డి, మద్దిమల్లారెడ్డి, బండి జగదీష్, తమ్మినేని నవీన్, అశోక్, భూక్యా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సరదాగా మొదలై.. ఆ తర్వాత బానిసై జేబులు గుల్ల

**-రహస్య ప్రదేశాలు గ్రామ చివారులో పేకాట అడ్డాలు**

**-ఆకర్షితులవుతున్న యువకులు,-ఛిద్రమవుతున్న కుటుంబాలు**

**అశ్వారావుపేటరూరల్, సూర్య (మేజర్ న్యూస్) -**

పేకాట సరదాగా మొదలై.. ఆ తర్వాత బానిసై జేబులను గుల్లచేస్తున్నది. విచ్చలవిడిగా పెరిగిన ఈ సంస్కృతి, ఇప్పుడు పట్టణాలతో పాటు మండల పరిధిలోని, గ్రామాల్లోకి సైతం వ్యాపించింది. యువత కూడా బానిస లవడంతో తల్లిదండ్రుల్లో ఆందోళన మొదలైంది. పట్టుబడితే సాధారణ కేసుల కారణంగా పేకాటకు అడ్డూఅదుపు లేకుండా పోతున్నది. పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. మండల శివారు ప్రాంతాలు. పంట పొలాలు మకాంగా ఏర్పాటు చేసుకుంటున్నారు. పేకాట రాయుళ్లు తమ ఆటకు ఇబ్బంది లేకుండా, పోలీసులకు, కుటుంబ సభ్యులకు, ఇతర వ్యక్తులకు అనుమానం రాని రహస్య ప్రదేశాలను ఎంచుకుంటున్నారు. మండల కేంద్రంలోని పలు లాడ్జీలు, పంట పొలాలు, కాలనీల్లోని శివారు ప్రాంతాల్లో గల పురాతన ఇండ్లను అద్దెకు తీసుకుంటూ ఎవరికీ అనుమానం రాకుండా ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు ఈ క్రీడను కొనసాగిస్తున్నారు. గ్రామాలు, మండల కేంద్రాల్లోని రహస్య ప్రదేశాల్లో పేకాట ఆడుతున్నారు. కొందరు ఏ పనులూ చేయకుండా పేకాటనే వృత్తిగా మలుచుకున్నారు. పేకాట



ప్రదేశంలో చిన్నాచితక గొడవలు జరిగి పోలీసుల దృష్టికి వస్తే దాదులు చేస్తున్నారు. వారికి కౌన్సెలింగ్ ఇచ్చి, కేసులు నమోదు చేస్తున్నారు.

**-పేకాట రాయుళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాం - సీఐ నాగరాజు రెడ్డి**

ఎక్కడ ఎలాంటి ఘటన జరిగినా పోలీసులు అక్కడికి వెళ్లి కేసులు నమోదు చేస్తున్నారు. శివారు ప్రాంతాల్లోని ఇండ్లను గుర్తు తెలియని వ్యక్తులకు ఇవ్వకుండా పోలీసులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ప్రత్యేక నిఘా పెట్టడంతో ఇతర రాష్ట్రాలకు వెళ్లి పేకాడుతున్నట్లు మా దృ ష్టికి వచ్చింది. పేకాట ఆడినా, వాటిని ఆడించిన సం బంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సీఐ నాగరాజు రెడ్డి తెలిపారు.

# భద్రాద్రిలో రూ. 22 లక్షల విలువైన 43 కేజీల గంజాయి పట్టివేత

## -ఒరిస్సా నుంచి -హైదరాబాద్‌కు కారులో తరలింపు, - రాజస్థాన్‌కు చెందిన వ్యక్తి అరెస్టు

**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్):**

ఒరిస్సా రాష్ట్రం నుండి హైదరాబాద్‌కు నిషేధిత గంజాయిని తరలిస్తున్న ఓ కారుని ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ టీం పట్టుకుంది.. వివరాల్లోకి వెళ్తే.... హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యక్తి టి జి 08 టి404 8 నెంబర్ గల కారులో ఒరిస్సా రాష్ట్రం నుండి 43 కేజీల గంజాయి కొనుగోలు చేసి చింతూరు వయా భద్రాచలం మీదగా హైదరాబాద్ కు కారులో తరలిస్తున్న క్రమములో పక్కా సమాచారంతో ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ టీం అధికారులు భద్రాచలం తెలంగాణ సరిహద్దుల్లో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్న ఈ నేపథ్యంలో చింతూరు వైపు నుండి వస్తున్న ఒక కారుని ఆపు చేసి తనిఖీ చేయగా అ కారులో 43 కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించి కార్, కారు డ్రైవర్ పట్టుకున్న గంజాయిని స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టగా హైదరాబాద్ కు చెందిన సురేందర్ సింగ్ అను వ్యక్తి కొంత కాలముగా గంజాయి వ్యాపారం చేస్తున్నట్లు తెలిసింది. సురేందర్ రాజ్ కోటి, రాజస్థాన్ స్వగ్రామమైనప్పటికీ, కొన్ని సంవత్సరాలుగా హైదరాబాదులో ఉంటు సురేందర్ గంజాయి అమ్మకాలు సాగిస్తున్నాడని




విచారణలో వెల్లడ య్యిందని ఎన్ఫోర్స్మెంట్ టీం వెల్లడించింది. పట్టుబడిన గన్ సాయి విలు వ మార్కెట్ లో రూ 22 లక్షలు చేస్తుందని అంచనా వేశారు. పట్టుబడిన కారు గంజాయిని స్వాధీనం చేసుకొని భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌లో స్టేషన్ అధికారికి వప్పజెప్పినట్లు తెలిపారు. గంజాయిని పట్టుకున్న ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం, ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ జి .గణేష్ అభినందించారు.

# సత్తుపల్లి సింగరేణి కాలనీలో భద్రత ఏర్పాట్లు మెరుగుపరచాలి

## - ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక సత్తుపల్లి పట్టణంలోని సింగరేణి ఉద్యోగులు నివసిస్తున్న పి.వి.ఎన్ కాలనీలో వరుస దొంగతనాలు జరుగుతున్నందున కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు కాలనీలో భద్రత ఏర్పాట్లు మెరుగుపరచాలని జే.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ కు సత్తుపల్లి ఐఎన్టీయూసీ నాయకులు వినతిపత్రం ఇచ్చినారు. ఈ సందర్భంగా బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యంలో సత్తుపల్లి నుండి అత్యధిక బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా జరుగుతుందని ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కృషి చేయాలని కోరారు. ఉద్యోగులు నివసిస్తున్న కాలనీలో భద్రత ఏర్పాట్లు మెరుగుపరచాలని కోరుతూ కాలనీ సత్తుపల్లి పట్టణానికి శివారులో ఉండడంవల్ల వరుసగా దొంగతనాలు జరుగుతున్నందున కాలనీ కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని యాజమాన్యం కాలనీలో భద్రతా నిమిత్తం చెక్ పోస్ట్ లు నిర్మించి సెక్యూరిటీ గార్డ్ ని నియమించాలని , కాలనీ చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని , కాలనీ ప్రహరీ గోడ ఎత్తు పెంచాలని , ప్రహరీ చుట్టూ ఓవర్ హెడ్ లైటింగ్ ఏర్పాటు చేయాలని , సోలార్ ఫెన్సింగ్ తో పాటు సైరన్ మోగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీలో కోటర్స్ మెయిన్ డోర్స్ కు సెంట్రల్ లాకులు అమర్చాలని కోరారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ సానుకూలంగా స్పందించి తమపై అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి






చేస్తానని హామీ ఇచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి దేవదాస్ , ఐఎన్టీయూసీ బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ నాగ ప్రకాష్ , రామారావు ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ ఓసి , బాలాజీ ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి , నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ సి.హెచ్.పి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , నాయకులు రషీద్ , రఫీ , దావుద్ , సదానందం , పొట్టి కిరణ్ , శ్రీధర్ , వెంకటేశ్వర్లు , ఉప్పలయ్య , రాజేందర్ , సదానందం , మురళి , హఫీజ్ , కలవల శ్రీనివాస్ , కట్ట కృష్ణ , రవి కాంత్ , రామంచి రాజయ్య , కే.రవి ఇతర ముఖ్య నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రియదర్శిని నయీమ్ పాషాకు బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు

**-ప్రధానం చేసిన ఐ ఏ ఎఫ్,జి ఏ ఏ ఎఫ్ ఎస్**

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-**



కొత్తగూడెం లోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్కె నయీమ్ పాషా కు అమెరికా అప్రూవ్ చేసిన రెండు ప్రతిష్టాత్మక ఫోరమ్ లు ఐ ఏ ఎఫ్, (ఇంటర్నేషనల్ అక్రిడేషన్ ఫోరమ్) జి ఏ ఏ ఎఫ్ ఎస్(గ్లోబల్ అక్రిడేషన్ అసెస్మెంట్ ఫోరమ్ సిరీస్ ) సంస్థ లు ఈ అవార్డు 2025 సంవత్సరానికి గాను ఉత్తమ ప్రిన్సిపాల్ గా ఎంపిక చేశాయి. ఈ అవార్డు ను సోమవారం రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి చేతుల మీదుగా అందుకున్నారు. ఖురేషి కార్యాలయం లో ప్రిన్సిపాల్ డాక్టర్ నయీమ్ పాషా కు శాలువ తో సన్మానించారు. ఈ కార్యక్రమం లో సయ్యద్ ఫైజుద్దీన్, జమీల్ అహ్మద్, ఏఐటీయూసి నాయకులు బాబు జానీ ఖాన్,తాజుద్దీన్ , జునైద్ ఆలం జర్నలిస్ట్ వహాబ్ తదితరులు పాల్గొన్నారు.

# బాక్సింగ్ రింగ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కునంనేని, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డివైఎస్ఓ పరంధామ రెడ్డి ఆధ్వర్యంలో భద్రాద్రి జిల్లాబాక్సింగ్ సెక్రెటరీ మట్టపర్తి రమేష్ కృషితో స్థానిక కొత్తగూడెం సి ఆర్ క్లబ్ లోని ఇండోర్ కోర్టులో నూతనంగా ఏర్పాటు చేసిన బాక్సింగ్ రింగ్ ను కొత్తగూడెం శాసనసభ్యు లు కూనంనేని సాంబశివరావు, కలెక్టర్ జితేష్ పాటిల్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం బాక్సింగ్ రింగుకు ప్రత్యేక స్థలం ఏర్పాటు చేసినందుకు, వారిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే అర్చరి, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, స్విమ్మింగ్, ఇంకా అనేక క్రీడల్లో క్రీడాకారులు భద్రాద్రి జిల్లాకు రాష్ట్రస్థాయిలో పథకాలు సాధించి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని తెలిపారు. త్వరలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు స్టేడియం నిర్మాణం కొరకు సింగరేణి వారితో మాట్లాడి స్థల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. స్టేడియం కు సంబంధించిన ప్రత్యేక నిధులను కలెక్టర్ చొరవతో అన్ని అంగులు ఉన్న స్టేడియాన్ని నిర్మించాలని తెలిపారు. ఇక్కడ పోటీ తత్వం ఏర్పడిన, కోచులు వారి నైపుణ్యంతో భద్రాద్రి జిల్లా మంచి బాక్సర్లు తయారుచేసి, వారు ఉన్నత శిఖరాలకు అధిరోహించేలా బాక్సింగ్ క్రీడాకారులు తయారు చేయాలని వారు కోరారు, అప్పుడు వారి పేరుతో నూతన బాక్సింగ్ రింగును ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇక్కడ విచ్చేసిన ప్రతి ఒక్క క్రీడ సంఘాలకు, క్రీడాకారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# వల్లెపు భవాని భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన:- మాలోత్ రాందాస్ నాయక్

**వైరా సూర్య మేజర్ న్యూస్:-**



వైరా మున్సిపాలిటీ ఒకటో వార్డు నందు అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఈరోజు మరణించిన వల్లెపు భవాని భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ వారితో పాటు బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, పల్లపు కొండలు, పమ్మి అశోక్, బత్తుల గీత శ్రీను, కట్ల సంతోష్, దర్నా రాజశేఖర్, వేముల కుమార్, బుడిగి వెంకన్న, తేళ్ళూరి వీరయ్య, తోటకూర గోపి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# సింపుల్ లివింగ్...హై థింకింగ్

-దట్ ఇస్ రాగమయి దయానంద్

-సేవా కార్యక్రమాల నడుమ జన్మదిన వేడుకలు

-రాయల రాము ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

-అడపా అనిల్ ఆధ్వర్యంలో పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ







తల్లాడ సూర్య మేజర్ న్యూస్:- రాజకీయాలను వ్యాపారంగా మార్చుకొని,కోట్లకు పడగలెత్తుతున్న కాలమిది.ఇటువంటి రోజుల్లో కూడా ఒక శాసన సభ్యురాలుగా కొనసాగుతూ ఉన్న తాము ఈ స్థానానికి రావడానికి కారణమైన,వారు ఎంచుకున్న మహోన్నత ఆశయాన్ని విడవకుండా ముందుకు సాగుతున్నారు ఆ దంపతులు.సింపుల్ లివింగ్.. హై థింకింగ్ అనే జీవన విధానానికి పర్యాయపదం మారారు ఆ నేతలు.నిరాడంబర జీవితానికి చిరునామా ఆ కుటుంబం.నీతి,నిజాయితీ, నిబద్ధత కు రోల్ మోడలే వారి జీవితం. ఎంతోమంది అభాగ్యులకు ఆత్మబంధువులుగా మార్చింది వారి సేవా కార్యక్రమాలు.అందుకే నేడు ఆ దంపతులు సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు నిష్కలంక,నిస్వార్థ, నిరాడంబర ఆత్మబంధువులుగా మారీ ఎంతోమందికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు.వారే మట్టా రాగమయి దయానంద్ దంపతులు.కష్టం వచ్చిన,నష్టం వచ్చిన,ఎన్నో అవహేళనలు, అవమానాల నడుమ తాము ఎంచుకున్న ఆశయం అయినా ఆకలితో ఉన్నవారికి గుప్పెడు అన్నం,ఆపదలో ఉన్న వారికి సహాయం, బాధలో ఉన్నవారికి నేనున్నానని ఓదార్పు, ఏ దిక్కులేని వారికి దిక్సూచిగా నిజమైన మానవత్వం కలిగిన మంచి కుటుంబం నుంచి రాజకీయా లలోకి వచ్చిన నాయకులు మట్టా రాగమయి,దయానంద్ దంపతులు. స్వలాభం కోసం కాకుండా ప్రజా శ్రేయస్సు కోసం,ప్రగతి కోసం అని నిత్యం పరితపించే కల్మషం లేని నాయకులు రాగమయి, దయానంద్.తన కష్టార్జితం నుండి కొంత ధనాన్ని ప్రజాసేవ కోసం నిస్వార్థంగా ఖర్చు పెడుతూ ఆపదలో ఉన్న వారికి కొండంత అండగా,పేదింటి వారికి కష్టంలో పెద్దదిక్కుగా మారి అసాధారణ పట్టుదలతో అంచలంచలమైన ఆత్మవిశ్వాసంతో,ఏదో సాధించాలనే తపనను కలకలిపి ప్రజలలో జన శక్తిగా ఎదిగిన నేతలు వారు.వారు చేసిన సేవా కార్యక్రమాలే నేడు రాకమయి శాసనసభ్యులుగా ఎంపిక అవ్వటానికి తోడయ్యాయి .అందుకే సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు ఓటుకు నోటును ప్రయోగించిన,పారిశ్రామికవేత్తలతో ప్రలోభాలు గురిచేసిన, ఎన్నో ఏళ్ళు తమకు సేవ చేస్తున్న తమ ఇంటి ఆడపడుచుని గెలిపించుకొని ప్రజాస్వామ్యంలో బుల్లెట్ కంటే బ్యాలెట్ గొప్పదని నిరూపించారు.ప్రజలు తమపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎప్పటి లాగానే నిస్వార్థంగా నిరాడంబరంగా ముందుకు సాగుతున్నారు సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్. గత ప్రభుత్వాల సమయంలో ఏ చిన్న ప్రభుత్వ కార్యక్రమం తలపెట్టిన, ఏ నాయకుడి జన్మదిన వేడుకలు జరిగిన హంగు ,ఆర్భాటాలతో,డీజే మోతలతో,బాణాసంచా పేలుళ్లతో,పూల పాన్పులతో,అరి చేతిలో వైకుంఠం చూపించి,హంగామా సృష్టించడమే కాకుండా పాలాభిషే కాలతో ర్యాలీలు, ఊరేగింపుల నడుమ అంబరాన్ని అంటేలా వాడ వాడల సంబరాలు చేసేవారు.శాసనసభ్యురాలుగా మొదటి సరిగా ఎన్నికైన తర్వాత రెండవసారి జన్మదిన వేడుకలను మట్టా రాగమయి దయానంద్ జరుపుకున్నారు.సహజంగా పదవిలోకి వచ్చిన తర్వాత నేతల ప్రవర్తనలో మార్పు వస్తూ ఉంటుంది.మట్టా రాగమయి దయానంద విషయంలో మాత్రం ఇందులో పూర్తి విరుద్ధం.వారు ఎప్పటిలాగానే నిరాడంబరంగా, ఏటువంటి ఆర్భాటాలకు తావివ్వకుండా సాదాసీదాగా అభిమానుల మధ్య జరుపుకోవడమే కాకుండా, తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదాన శిబిరాలు,పేద పిల్లలకు నోటి పుస్తకాలు పెన్నులను పంపిణీ లాంటి సేవా కార్యక్రమాలతో మరొకసారి పేద ప్రజల అభిమానాన్ని పొందగలిగారు.

**రాయల రాము ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలు సందర్భంగా తల్లాడ లోని వాలీబాల్ కోర్టులో కాంగ్రెస్ నేత రాయల రాము ఆధ్వర్యంలో తల సేమియా వేదికస్తులు కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ రక్తదాన శిబిరంలో 32 మంది అభిమానులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసి ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**అడప అనిల్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు పంపిణీ**

ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు పురస్కరించుకొని యువజన కాంగ్రెస్ నాయకుడు అడప అనిల్ ఆధ్వర్యంలో తెలగవరం, నూతనకల్,మిట్టపల్లి గ్రామాలలో గల పాఠశాలలో పిల్లలకు నోటు పుస్తకాలను,పెన్నులను పంపిణీ చేసి ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ గూటికి మాజీ ఎంపిటిసి ధారగాని....



చింతకాని సూర్య మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ మండల ప్ర ధాన కార్యదర్శి,పందిళ్ళపల్లి మా జీ ఎంపీటీసీ దారగాని రామా రావు ఆదివారం కాంగ్రెస్ పార్టీ లో చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇనుకుళ్ళ వెంకటేశ్వర రెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆనం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దారగాని రామారావు సొంత గూటికి చేరాడని ఆయనకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు నచ్చి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీసుకున్న నిర్ణయాల పట్ల ఆకర్షితులైక కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి రావడాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ధారగాని రామారావు రాకతో పందిళ్ళపల్లి కాంగ్రెస్ పార్టీ బలం మరింత పుంజుకుందని అన్నారు. ధారగాని రామారావు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇనుకుళ్ళ నాగసూరారెడ్డి ఇనుకుల్ల బ్రహ్మారెడ్డి అలవాల జనార్ధన్ చల్లా భద్రారెడ్డి రేకం అచ్చయ్య మందటి వెంకటేశ్వర్లు రేకం వెంకటేశ్వర్లు తమ్మిశెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట నారాయణకు కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): మండల పరిధిలోని ముష్టికు ంట గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయ కులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిల్ల లమర్రి నాగేశ్వరరావు సోదరుడు సీనియర్ కాంగ్రెస్ నాయ ఃకులు పిల్లలమర్రి వెంకట నారాయణ సోమవారం తెల్లవారుజామున గుండెపో టుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ కొండబాల కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, బంధం నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీను, మండల కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, బిపి నాయక్, సాధం కొండలరావు, మరీదు శ్రీను, మర్శకట్ల సంజీవరావు, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమోతు సత్యనారాయణ, వంశీ, యార్లగడ్డ శీను, హేమూన్, చింతేటి సురేష్ తదితర కాంగ్రెస్ నాయకులు ఆయన పార్థివ దేహానికి నివాళ్లు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నులి పురుగుల నివారణతో ఆరోగ్యవంతమైన జీవితం

-మండల వైద్యాధికారి డాక్టర్.ఆర్. శ్రావణ్ కుమార్



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ నులి పురుగుల నివారణ తో ఆరోగ్య వంతమైన జీవితమని మండల వైద్యాధికారి డాక్టర్.ఆర్. శ్రావణ్ కుమార్ సూచించారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో అవగాహన కార్యక్రమం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చిన్నారులలో రక్తహీనత, పౌష్టికాహారం లోపం వలన నులి పురుగుల వస్తాయని అన్నారు.వీటిని పట్టించుకోకపోతే ప్రాణాంతక పరిణామాలు సంభవి స్తాయని అన్నారు. నులి పురుగుల నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. మండలం లోని 6,478 మంది పిల్లలకు మాత్రలు అందించటం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం మాత్రలు వేసుకోని వారు...తిరిగి ఈనెల 18 న తప్పనిసరిగా మాత్రలు వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి బి.చల పతిరావు, తహశీల్దార్.వి.వెంకటేశ్వరు, వైద్య అధికారులు డాక్టర్ సనా,నాగమణి,అర్జున్ గౌతమ్,హెచ్ఇఓ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగులను నివారిద్దాం...



బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): నులి పురుగులను నివారిద్దామని బోనకల్ ఎంపీడీవో రురావత్ రమాదేవి, దామాల పుల్లయ్య లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యాలయంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో రమాదేవి ఎంఈఓ దామారపుల్లయ్య లు డా. వేముల స్రవంతితో కలిసి విద్యార్థులకు నులి పురుగుల నివారణకు 'ఆల్బెండజోల్' మాత్రలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఒకటి నుంచి 19 సంవత్సరాలు వయసు గల పిల్లలు నులిపురుగుల నివారణ మాత్రలను తప్పక వేసుకోవాలన్నారు. మండల ప్రాథమిక వైద్యాధికారి డా. స్రవంతి మాట్లాడుతూ నులిపురుగుల బారిన పడిన పిల్లలకు పోషకాహార లోపం, రక్తహీనతతో బాధపడుతుంటారన్నారు. శారీరక, మానసిక అభివృద్ధి మందగిస్తుందన్నారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో 6208 మంది విద్యార్థులకు గాను 5,866 మందికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. అనారోగ్య మరియు ఇతర కారణాలతో నులి పురుగు నివారణ మాత్రలు వేయించుకొని వారి కోసం ఆగస్టు 18న వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సక్కుబాయి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగులను నివారిద్దాం

**-విద్యాసంస్థల్లో అల్బెండజోల్ మాత్రలు పంపిణీ**
**- 1-19 ఏండ్లలోపు వారంతా వేసుకునేలా చర్యలు**
**-విద్యార్థులకు అవగాహన**
**-ఘనంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
నులిపురుగులను నివారిద్దామని తిరుమలాయపాలెం మండల స్పెషల్ ఆఫీసర్ ధనసరి పుల్లయ్య పిలుపునిచ్చారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం నిర్వహించిన జాతీయ నులిపురుగుల దినోత్సవానికి మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్. షేక్ సిలార్ సాహెబ్ కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కృషితో పేదలకు మెరుగైన వైద్యం అందుతున్నదన్నారు. ఆరోగ్యవంతమైన పిల్లల కోసం 1 నుంచి 19 ఏండ్ల వయస్సు గల పిల్లలు నులిపురుగుల మాత్రలను తప్పకుండా వేసుకోవాలన్నారు. నులి పురుగుల బారిన పడిన పిల్లలు పోషకాహార లోపం, రక్తహీనతలతో బాధపడుతుంటారన్నారు. శారీరక, మానసిక



అభివృద్ధి మందగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి మండల హెచ్ఈఓ దూప్ సింగ్ మండల హెచ్.పీ హేమలత మరియు ఏఎన్ఎం నాగలక్ష్మి, వారి సిబ్బంది మరియు తిరుమల పాలెం మండల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పెసర ప్రభాకర్ రెడ్డి, కట్టా శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, శోభన, గోపమ్మ, శేష పని, విజయలక్ష్మి, శ్యామ్ కుమార్, హనుమంతు, హమీద్, గంగా ప్రసాద్, ధన మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాలకు ఇసుక ర్యాంపు దగ్గరలో కేటాయించాలి!

**-లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు,-అజ్మీర సుశీల బాయ్**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఉచితంగా ఇస్తున్న ఇసుక ర్యాంపును ముదిగొండ మండలా లలో కామేపల్లి మండల లబ్ధిదారులకు కేటాయించడం జరిగింది. అందులో భాగంగా ముదిగొండ గంధసిరి ర్యాంపు దగ్గర నుండి కామేపల్లి మండలానికి చేరుకోవాలంటే చాలా ఖర్చు అవుతుందని లంబాడి హక్కుల పోరాట సమితి సంఘ నాయకులు ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాకలెక్టర్ గారిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ గారు మూడు రోజుల్లో ముదిగొండ నుండి వైరా కు భద్రాచలం వివిధ ప్రాంతాలను నుండి టాన్స్ఫోర్ట్ చేసి వైరా కు తరలించి అక్కడ నుంచి కామేపల్లి వివిధ మండలాలకి చేరుస్తామని హామీ ఇచ్చారు అలాగే ట్రాక్టర్ కాకుండా లారీల ద్వారా టాన్స్ఫోర్ట్ చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీల భాయ్, ఖమ్మం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ధరావత్ జ్యోతిబాయ్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పెదావత్ రాందాస్ నాయక్, ఖమ్మం జిల్లా నాయకుడు బానోత్ బద్రునాయక్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సహకరించాలి..!

**కామేపల్లి ఎస్ఐ బి సాయికుమార్**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**





త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించు కోవాలని కామేపల్లి ఎస్సై బి సాయికుమార్ అన్నారు. గోవింద్రాల గ్రామంలో ఏర్పాటుచేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని గ్రామంలో ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా స్వేచ్ఛాయుత వాతావరణం నెలకొల్పాలని అల్లర్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని. ఆయన అన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది. గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పిల్లవాడికి మాత్రలు అందించాలి

**యం పి డి వో. జి. రవీందర్.**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.**



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం గా ఆగస్టు 11న దే శ వ్యాప్తంగా నిర్వహించబడుతుంది. రక్తహీనత, బలహీనత, ఎదుగుదల లోపం వంటి ఇబ్బందులు పిల్లలకు నులిపురుగులు వలన ప్రధాన కారణాలవుతున్నాయి. నులిపు రుగుల నివారణకు ఆగస్టు 11వ తేదీని నులి పురుగుల దినోత్సవం గా ప్రకటించారు. కామేపల్లి మండలంలో ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు అంగన్వాడీ సెంటర్లలో ఒకటి నుంచి 19 సంవత్సరాల పిల్లలకు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ( డబ్ల్యు హెచ్ఓ ) సిఫార్సు చేసిన ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ చేపట్టారు.తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆశ అంగనవాడి సిబ్బంది పిల్లలకు తప్పనిసరిగా మందు అందించాలని, ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ సుధాకర్. మండల పంచాయతీ అధికారి పీ ప్రభాకర్ రెడ్డి. ఎంఈఓ వెంకట్. సిడిపిఓ దయామని. వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణిలో వినతి పత్రం

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**



మండల పరిధిలోని కేశవపురం గ్రామంలో గత కొంతకాలంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని మండల కేంద్రంలో జరిగిన ప్రజావాణిలో అధికారులకు గ్రామ బిఆర్ఎస్ మండలనాయకులు వనిగండ్ల అశోక్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కొద్దిరోజులుగా గ్రామ ప్రజలకు మంచినీటి సరఫరా జరగడం లేదని, వీధుల వెంట గ్రామ ప్రజల ఇండ్ల వద్ద చెత్తను సేకరించే ట్రాక్టర్ తిరగడం లేదని అదేవిధంగా సానిటేషన్ సమస్య ఉందని దీనివలన గ్రామంలో డెంగ్యూ మలేరియా వంటి సీజనల్ డిసీజెస్ వస్తున్నా యని అధికారులకు వివరించారు.

గ్రామంలో పై సమస్యలను సత్వరం పరిష్కరించాలని వినతిపత్రంలో అధికారులను కోరారు.సమస్యలపై సానుకూలంగా స్పందించిన సంబంధిత అధికారులు సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానిక పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

## నేడు కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

**తాసిల్దార్ సిహెచ్ సుధాకర్..!**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



కామేపల్లి మండలం లో 1016 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయబడినవి. అట్టి మంజూరు చేయబడినటువంటి కొత్త రేషన్ కార్డులను మంగళవారం నాడు మధ్యాహ్నం 1 గంటలకు ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ కోరం కనకయ్య గారి చేతుల మీదుగా ముచ్చర్ల గ్రామం నందు గల లక్ష్మీ ఫంక్షన్ హాల్ నందు లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు మరియు యాడింగ్ రేషన్ కార్డులు అందజేయబడును. కావున లబ్ధిదారు లు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజేత చేయవలసిందిగా ఆయన కోరారు.

## విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండలం వి.ఎం. బంజరు గ్రామంలోని యుపి ఎస్ స్కూలు లో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పుట్టినరోజు సం దర్భంగా స్కూలు పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు, బల పాలు పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా స్కూలు హెచ్ ఎం పద్మావతి భోజనం కంచాలు పిల్లలకు అవసరమని తెలపడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగీకరించి విద్యార్థిని విద్యార్థులకు భోజనం వితరణగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు గోగినేని రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతోట్టి కాంతయ్య ,భూక్య పుల్లయ్య, వంగా నిరంజన్ గౌడ్ ,భూక్య ప్రసాద్,ముత్తం సత్యం,ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆచంటి శ్రీనివాసరావు, వంగా వెంకటేశ్వరరావు, ఆర్ఎంపీ డాక్టర్ కాంతారావు, మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ రాము, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల చనిపోయిన కొప్పుల ప్రవీణ్ కుటుంబాన్ని పరామర్శించిన ఆత్మ కమిటీ చైర్మన్



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
తిరుమలాయపాలెం మండల పరిధిలోని గోపాలపురం గ్రామానికి చెందిన కొప్పుల ప్రవీణ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం దశదిన కార్యక్రమానికి హాజరైన పాలేరు నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ ప్రవీణ్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించి, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము, సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు గుగ్గిళ్ళ అంబేద్కర్, కొక్కిరేణి మాజీ ఉపసర్పంచ్ సిరిగద్దె ఉపేందర్,మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ సైఫుద్దీన్, కుమ్మరి కుంట్ల నాగరాజు, గడ్డి కొప్పుల సుధాకర్ , కొప్పుల బాబు, రాము, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 13 ,14న ఖమ్మం లో జరిగే యాదవుల రేజంగ్ లా రజ కలశ యాత్రను జయప్రదం చేయండి

**–అఖిలభారత యాదవ మహాసభ నాయకులు మల్లిబాబు యాదవ్ , వెంకట నరసయ్య , సింహాద్రి యాదవ్**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం జిల్లాలో ఈనెల 13 , 14న అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో చేపట్టనున్న యాదవ రేజంగ్ లా రాజ్ కలశ యాత్రను రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు పాల్గొని ఈ యాత్రను జయప్రదం చేయాలని జిల్లా యాదవుల ను ఉద్దేశించి అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ , జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య , యాదవ యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ సోమవారం ఖమ్మం స్థానిక కృష్ణ ఫంక్షన్ హాల్ లో యాదవ రేజింగ్ లా కలశ యాత్ర ను గురించి చర్చించడానికి యాదవ సంఘం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది . వక్తలు మాట్లాడుతూ,1962 భారత్ చైనా యుద్ధంలో అమరవీరులైన అహిర్ ( యాదవ ) రెజిమెంట్ కు సంబంధించిన 114 మంది యాదవ వీరుల ప్రాణ త్యాగాలను ఈ దేశం నిర్లక్ష్యం చేసి మరిచిపోయిందని , ఎంతో దేశభక్తితో చైనా ను మన భారతదేశంలోని భూభాగాన్ని ఆక్రమించకుండా అడ్డుకున్న యాదవ రెజిమెంట్ ను రద్దు చేయడం చాలా దురదృష్టకరమని వ్యాఖ్యానించారు . యాదవ వీరుల స్మృత్యర్థం అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా యాదవ రెజింగ్ లా కలశ యాత్ర ను చేపట్టడం జరిగిందని , దానిలో భాగంగా మన ఖమ్మం జిల్లాకు ఈనెల13న చేరుకుంటుందని , 14వ తేదీ గురువారం నాడు ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని పెవిలియన్ గ్రౌండ్ , మయూరి సెంటర్ నుండి మహబూబాబాద్ వరకు జిల్లాలో




యాత్ర కొనసాగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో మొరిమేకల కోటయ్య, పొదిల సతీష్ , బమ్మిడి శ్రీనివాస్ , సత్తి వెంకన్న , బొల్లి కొమరయ్య , మొరిమేకల అమరయ్య , చెవుల ఖాదర్ బాబా , తుప్పాతి రవికుమార్ , తెల్లబోయిన రమణ , వాకధాని కోటేశ్వరరావు , తొడేటి లింగరాజు , మేడుదుల మల్లేష్ , పొదిల భూపతి , పొదిల తిరుపతిరావు , ప్రవీణ్ తదితర యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు .

# హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో యూపీఎస్ వేణుగోపాల్ నగర్ పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్ డిక్షనరీల పంపిణీ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
హెల్పింగ్ హ్యాండ్ ఆద్వర్యంలో నగరం లోని వేణుగోపాల్ నగర్ యు.పి.ఎస్ పాఠశాలలో విద్యార్థులకు డిక్షనరీ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి పిఆర్టియు ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు వైవి మాట్లాడుతూ,మారుతున్న సమాజ కాలమాన పరిస్థితులకు అనుగుణంగా పిల్లలు మారాలని, ఇంగ్లీష్ డిక్షనరీ ఉపయోగించుకుని ఇంగ్లీషులో మంచి ప్రావీణ్యం సంపాదించి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపుడి శ్రీనివాస రావు, జ్యోతి హెల్పింగ్ హాండ్స్ బాధ్యులు యలమద్ది వెంకటేశ్వర్లు వైవి, ఏపూరి నాగేశ్వరరావు, ఆళ్ల వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు నాగమణి మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

**–నాగమణి మృతి పార్టీకి తీరని లోటు – మాజీ ఎంపీ నామ**

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు, ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు, పార్టీ వ్యవస్థాపక కార్యకర్త నాగమణి ఆకస్మిక మరణం





పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేయడం తో పాటు, మహిళా కార్యకర్తలకు మార్గదర్శకత్వం వహించిన వ్యక్తిగా నాగమణి గుర్తుండిపోతారని ఆయన పేర్కొన్నారు. ఆమె పార్టీ పట్ల చూపిన నిబద్ధత, సేవా భావం మరువలేనిదని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి కృషి చేసిన స్ఫూర్తిదాయక నాయకురాలిగా ఆమె నిలిచారని గుర్తు చేశారు. ఆమె మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# కొండలను కబలిస్తున్న మట్టి మాఫియా,అనుమతులు లేని అక్రమ తోలకాలు,ప్రకృతి సంపద పతనం

**–ప్రభుత్వ ఆదాయానికి గండి, పాడైపోతున్న రహదారులు, లక్షలలో సంపాదన.**
**–ముడుపుల ముసుగులో వందలాది వాహనాలు.**
**–సంబంధిత శాఖ అధికారుల ఉదాసీనత.**
**–సమాచార హక్కు చట్టం ద్వారా తెలపాలని దరఖాస్తు–**
**–సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు,**



**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:–**
ప్రకృతి సంపదను ధ్వంసం చేస్తూ మైనింగ్ అనుమతులు లేకుండా తమ ఇష్టానుసారంగా అడిగే వారే లేదన్నట్లుగా అక్రమంగా మట్టిని తరలిస్తూ లక్షల రూపాయలను మట్టి మాఫియా అక్రమంగా దోచుకుంటున్నారని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని సంబంధిత శాఖ అధికారులు ముడుపుల ముసుగులో చూసి చూడనట్టు ఉదాసీనత కనబరుస్తూ మట్టి మాఫియాకు సహకరిస్తున్నారని అధిక లోడుతో రోడ్లు సర్వ నాశనం చేస్తున్న అక్రమ గ్రావెల్ ముఠాల ఆ టలను అరికట్టే నాధుడే కరువైపోయారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు ఘాటుగా విమర్శించారు. ఎర్రుపాలెం మండల తహసిల్దార్ మన్నే. ఉషా శారదకు గ్రావెల్ తోలకాలకు ఎవరికి ఎటువంటి అనుమతులు ఉన్నాయో కోరుతూ సమాచార హక్కు చట్టం ద్వారా పూర్తి సమాచారం వివరించాలని కోరారు. సమాచార హక్కు చట్టం 2025 సెక్షన్ పరిధిలో 6 (1) 7(1) 6(3) 4(4) 2 జె (11) సెక్షన్ల ను అనుసరించి వాటి ప్రకారం పొందుపరిచిన ప్రతి విషయాన్ని ధ్రువీ కరించాలని కోరారు. దరఖాస్తు ద్వారా కోరిన వివరాలు ఎరుపాలెం మండలంలో రెవిన్యూ పరిధిలో కొండలు, క్వారీలు, మట్టిగుట్టలు ఏ గ్రామ పంచాయతీ పరిధిలో ఎన్ని ఉన్నాయో సమాచారం తెలపాలన్నారు. వాటిని ఉపయోగించుకోవటానికి ఏ గుట్టలకు ఎవరికి ఎంత పరిధిలో మైనింగ్ పరంగా అనుమతులు పొంది ఉన్నారో తెలపాలన్నారు. ప్రస్తుతానికి ప్రతి రోజు వందలాది వాహనాల ద్వారా అక్రమ చేస్తున్నారని, వాహనాలకు ఆర్టీవో శాఖ వారు ఇచ్చిన పరిమితకు మించి ఓవర్ లోడ్ తో మట్టిని తరలిస్తున్నారని వీటి ద్వారా ప్రభుత్వానికి గ్రామపంచాయతీలకి ఎంత ఆదాయం వచ్చిందో చెప్పాలన్నారు. ఎవరికైనా లీజు పర్మిషన్ ఉన్నట్లయితే గనులు, భూగర్భ,పర్యావరణ శాఖల నిబంధనలకు లోబడి ఎన్ని క్యూబిక్ మీటర్లు విస్తీర్ణంకు అనుమతి కలిగి ఉన్నారో చెప్పాలన్నారు. ప్రభుత్వం దృష్టికి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై ఏ శాఖలకు సంబంధించి చట్టపరమైన చర్యలు తీసుకున్నారో ఎన్ని పెనాల్టీలు విధించి ప్రభుత్వానికి ఎంత ఆదాయం సమకూర్చారో సంబంధిత విషయాలన్నిటికీ పూర్తి సమాచారం తెలపాలని సమాచార హక్కు చట్టం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సగుర్తి సంజీవరావు, నాగులవంచ వెంకట్రామయ్య, దూదిగ%శీ% బసవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో బానోత్ మంజులమ్మ పర్యటన

**– బాధిత కుటుంబాలకు పరామర్శ, కార్యకర్తలకు భరోసా**

**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్**
నేనున్నా అని భరోసా నింపుతూ, కార్యకర్తలకు ఉత్సాహం కలిగిస్తూ, బిఆర్ఎస్ పార్టీ నాయకులను ప్రోత్సహిస్తున్న వైరా నియోజకవర్గ ఇన్ చార్జ్, దివంగత నేత బానోత్ మదన్ లాల్ సతీమణి బానోత్ మంజులమ్మ సోమవారం ఏన్కూరు మండలంలో పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పైనంపల్లి తండాకు చెందిన ధారావత్ రాజి అనారోగ్యంతో మృతి చెందగా, వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ఏన్కూరు గ్రామానికి చెందిన పూర్ణకంట మోష గుండెపోటుతో మృతి చెందగా, వారి పార్థివ దేహానికి పూలమాల అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం తిమ్మారావుపేట గ్రామానికి వెళ్లి, అనారోగ్యంతో మృతి చెందిన సురభి నాగలక్ష్మి దశదినకర్మలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు . ఈ సందర్భంగా మంజులమ్మ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని, మదన్ లాల్ చూపించిన ప్రజాసేవా మార్గంలోనే తాను నడుస్తానని హామీ ఇచ్చారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలసి ప్రజలతో మమేకం కావాలని, పార్టీ బలోపేతానికి అందరూ



చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మల్లెంపాటి మాధవరావు, బాదావత్ బాలాజీ, మండల నాయకులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, భూక్య బాలా జీ, కూరాకుల వెంకటేశ్వర్లు, కిలారు కిరణ్ మేదరమెట్ల రాము పూర్ణకంటి నాగరాజు, దుగ్గిరాల రమేష్, అజ్మీర రైలు,ముదిగొండ నాగేశ్వరావు,చీటి ముత్తయ్య ,ఎస్కే ఖసిం, కన్నెబోయిన వెంకటేశ్వర్లు, కొనకంచి కొండలరావు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వైరాలోమోడీ దిష్టిబొమ్మ దహనంబీ- శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్

**వైరా సూర్య మేజర్ న్యూస్:**

వైరా నియోజకవర్గ కేంద్రంలో లోక్ సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ నీ, విపక్ష ఎంపీలను అరెస్టును ఖండిస్తూ వైరా రింగ్ రోడ్డు నందు నిరసన తెలిపి మోదీ దిష్టిబొమ్మను దహనం చేసిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్. మాట్లాడుతూ.ఈ దేశంలో నిజం మాట్లాడినందుకు, నిజాలను బయట పెట్టినందుకు ఎన్నికల సంఘం కార్యాలయానికి చేరుకొని డిజిటల్ ఓటర్ లిస్ట్ ఇవ్వమని అడగడానికి ప్రతిపక్ష ఎంపీలతో కలిసి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ని అక్రమంగా బిజెపి ప్రభుత్వం అరెస్టు చేయించటం ఈ దేశానికి ఇదొక చీకటి రోజుగా భావిస్తున్నాం ఓ నరేంద్ర మోడీ నువ్వు దొంగ ఓట్లతో ప్రధానమంత్రి అవుతున్నావు. రాజ్యాంగాన్ని కాలరాస్తూ రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతూ ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకొని దొంగ ఓట్లు ముద్రించుకొని ఈరోజు పరిపాలన కొనసాగిస్తున్నారు తస్మాత్ జాగ్రత్త రాహుల్ గాంధీ ఈ దేశంలో జరుగుతున్న ఎన్నికల దొంగతనాన్ని ఆరు నెలల పాటు దీర్ఘంగా అధ్యయనం చేసి ఈరోజు పట్టబయలు చేసినారు దాన్ని ప్రజలకు వివరిస్తుంటే నిజాన్ని జీర్ణించుకోలేక అక్కస్సుతో దొంగ దారిలో ప్రధానమంత్రి అయిన



నరేంద్ర మోడీ ఈరోజు మా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అరెస్టు చేయడం దురదృష్టకరం ఇలాంటి నికృష్ట పాలన ఈ దేశంలో కొనసాగుతుంది దొంగ ఓట్లతో ప్రధాని అయి రాజ్యమేలుతున్నావు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్న రాజ్యాంగ విలువలను ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న తస్మా జాగ్రత్త మీ బాగోతాన్ని బయటపెట్టిన ప్రజలు గమనిస్తున్నారు కచ్చితంగా ఈసారి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారు మీరు కచ్చితంగా ప్రజలకు క్షమాపణ చెప్పవలసిందిగా తెలియజేస్తున్నాను. ఈ వివిధ హెూదా లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.

# మండల వ్యాప్తంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

## - అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్స్ బుక్స్ పంపిణీ

**కల్లూరు ఆగస్టు 11 (సూర్య న్యూస్)**

సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పిలుపుమేరకు ఆర్భాటాలకు పోకుండా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. కల్లూరు పట్టణంలో ఏఎంసీ చైర్మన్ నీరజ ప్రభాకర్ చౌదరి, ఆర్యవైశ్య జిల్లా మహాసభ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్కినేని కృష్ణ ఆధ్వర్యంలో ఎన్.ఎస్.పి ,ఖాన్ ఖాన్ పేట ,ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల, కళాలివాడ ,ఎంపీపీ ఎస్ శాంతినగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు .లింగాల గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వరరావు, ఏనుగు సత్యంబాబు, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు.నారాయణ పురం గ్రామంలో మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. చెన్నూరు, ఎర్రబోయినపల్లి,పెద్ద కోరుకొండి పేరువంచ ,బత్తుల పల్లి, నారాయణపురం, చిన్న కోరుకొండి, తెల్లగవరం ,మర్లపాడు, వెన్నవల్లి ఆయా గ్రామాల్లో గ్రామ శాఖ అధ్యక్షులు ,సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో బుక్స్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పిలుపుమేరకు అంగు ఆర్భాటాలు లేకుండా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడే విధంగా బుక్స్ పెన్నులు పంపిణీ చేయడం చాలా ఆనందదాయకమని అన్నారు. ఎమ్మెల్యే





రాగమయి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు .మండల వ్యాప్తంగా జరిగిన కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు,కె వి. ఆర్, దామాల సురేష్ బాబు, మేకల రవికుమార్, బైర్ల కాంతారావు ,కనకపుడి జయరాజ్, బత్తుల రాము, పోటు అర్జునరావు,నోటి కృష్ణారెడ్డి, దొడ్డపునేని శ్రీనివాసరావు, పెద్దబోయిన శ్రీనివాసరావు, ధారా రంగ, తోట సుబ్బారావు ,ఉబ్బన కరుణాకర్ రావు ,ముస్లిం మైనార్టీ నాయకులు ఉస్మాన్ ,తురబలి, బాజీ,ఉబ్బన శ్రీనివాసరావు, పొన్నూరు వెంకటేశ్వరావు, రావబోయిన శ్రీనివాసరావు, రేపాకుల రామకృష్ణ, మర్యకట్ల బాలసౌరి, పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి జన్మదిన వేడుకలు

**కల్లూరు, ఆగస్టు 11(సూర్య న్యూస్):**

మండల పరిధి పేరువంచ గ్రామ పంచాయితీ ప్రాథమిక ఉన్నత పాఠశాలలోసత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కీసర రవీందర్ రెడ్డి, కీసర మోహన్ రెడ్డి, కీసర మధుసూదన్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు.పుట్టినరోజు సందర్భంగా స్కూల్ పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు మరియు స్వీట్ లు,బిస్కెట్, చాక్లేట్ లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కీసర మోహన్ రెడ్డి మాట్లాడుతూ సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పుట్టినరోజు నాడు ఎలాంటి హంగు ఆర్భాటాలకు వెళ్లకుండా ఇలా పిల్లలకు ఉపయోగ పడే నోట్ బుక్స్ పెన్నులు పెన్సిళ్లు పంపిణీ చేయడం అనేది చాలా ఆనందించదగ్గ విషయం అని,స్థానిక ఎమ్మెల్యే రాగమయి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కీసర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సూచనలు మేరకు విద్యార్థులకు ఉపయోగ పడే నోట్ పుస్తకాలు,పెన్నులు పంపిణి చెయ్యడం తో పెద్దల కు పిల్లలకు స్ఫూర్తి దాయకంగా ఉంటుంది అని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ రావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, మాజీ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కీసర శ్రీనివాస్ రెడ్డి, వణుకూరి ప్రభాకర్ రెడ్డి, యలమరెడ్డి రంగా రెడ్డి,జోనబోయిన గోపాల్ రావు, పాశం అప్పయ్య, గాదె కిరణ్,మెంతుల అనిల్, కొండపల్లి మురళి,ఉబ్బన సుధాకర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి శంకుస్థాపన...



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మండల పరిధిలోని తీగల బంజారా గ్రామంలో నూతనంగా నిర్మించే ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి సోమవారం గ్రామస్తులు ఆద్వర్యంలోశంకుస్థాపన చేసారు.ఎన్నో ఎడ్లు గా ఆలోచన చేసి అందరి ఆమోదంతో ఆతల్లి విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు.మాజీ జడ్పీటిసి సభ్యులు పోట్ల కవిత శ్రీను దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.పురోహితులు కేతముక్కల సురేష్ ఆధ్వర్యంలో నవధాన్యాల తో పూజలు నిర్వహించారు.

# బి ఆర్ఎస్ పార్టీ నాయకురాలు నాగమణి మృతి పట్ల ఎమ్మెల్సీ తాతా మధు సంతాపం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



మలిదశ ఉద్యమనాయకురాలు, ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు, పార్టీ వ్యవస్థాపక కార్యకర్త శ్రీమతి తుతా నాగమణి మరణం పట్ల ఎమ్మెల్సీ %ఠ% ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ సంతాపం వ్యక్తం చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం వడ్లగూడెం గ్రామానికి చెందిన పార్టీ నాయకురాలు, పార్టీ వ్యవస్థాపన నుంచి ఇప్పటిదాకా నాగమణి చేసిన కృషి, సేవలు మర్చిపోలేనివని తన సంతాప సందేశంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పేర్కొన్నారు. ఆమె మృతితో శోకతప్త హృదయులైన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ఎమ్మెల్సీ %ఠ% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# పలువురికి తుమ్మల పరామర్శ



**సూర్య ప్రతినిధి, ఖమ్మం**

కొద్దిరోజులు కింద రోడ్డు ప్రమాదంలో పరమపదించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బొల్లోజు అయోద్య చారి కుటుంబాన్ని సోమవారం మణుగూరులో తుమ్మల పరామర్శించారు. చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. పాల్వంచ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఓ ఎస్ డి వాసిరెడ్డి శ్రీధర్ తండ్రి రంగారావు ఇటీవల పరమపదించారు సోమవారం పాల్వంచలోని వారి స్వగృహమునందు చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## రాష్ట్రంలోనే తొలిసారిగా ఏ.ఐ. టెక్నాలజీతో ఖమ్మంలో బడ్జెట్ బార్బర్ సెలూన్ సేవలు..

-బడ్జెట్ బార్బర్ బ్రాంచ్ సేవలను లను మరింత విస్తరింప చేయాలి..

-ఖమ్మం బైపాస్ రోడ్లో నూతన బడ్జెట్ బార్బర్ సెలూన్ ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్..





ఖమ్మం (సూర్య బ్యూరో): వర్తక, వాణిజ్య, వ్యాపార రంగాలలో ఖమ్మం నగరం మెట్రో పాలిటన్ నగరాలకు ధీటుగా విరాజిల్లుతోందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరు అందంగా అలంకరించుకునే అంశంలో వివాహ శుభకార్యాలు, ఇతర వేడుకలకు వెళ్లాలంటే సెలూన్ లకు వెళ్ళి ముస్తాబు కావాల్సిందేనని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు..సోమవారం ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్ లో నూతన బస్టాండ్ వద్దగల చౌదరి హోటల్ సమీపంలో నూతన బడ్జెట్ బార్బర్ సెలూన్ బ్రాంచ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.. ఖమ్మం నగరంలో సెలూన్ లు అధికంగా ఉన్నప్పటికీ నూతన టెక్నాలజీని అందిపుచ్చుకొని ఏ.ఐ. టెక్నాలజీ విధానంతో నూతన బడ్జెట్ బార్బర్ పేరుతో ఖమ్మం నగరంలో తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా బార్బర్ సేవలు అందుబాటులోకి రావడం శుభ పరిణామమని ఆయన అన్నారు.. కస్టమర్ అభిప్రాయాల మేరకు తన ప్రతిబింబ ఆకార శైలికి అనుగుణంగా టెక్నాలజీతో కంప్యూటర్ సిస్టమ్ ద్వారా ప్రతిబింబాన్ని స్కానింగ్ చేసుకొని ముఖ పర్సస్సు.. ఆకృతికి తగినట్లుగా క్రాఫ్ స్టైలిష్ మోడల్ ని ముందుగానే స్కాన్ చేస్తుందని, టెక్నాలజీ ద్వారా బడ్జెట్ బార్బర్ బ్రాంచ్ టెక్నీషియన్లు.. కస్టమర్ల కు లేటెస్ట్ గా నూతన విధానంతో వారి అభిప్రాయాలకు అనుగుణంగా సేవలు అందించడమే బడ్జెట్ బార్బర్ సెలూన్ ప్రత్యేకత అని ఇక్కడి టెక్నీషియన్లు సూచించిన అంశాలను వెల్లడించడం జరిగిందని ఆయన అన్నారు. మెట్రోపాలిటన్ నగరాలలో అందుబాటులో ఉన్న సేవలు ఖమ్మంలో విస్తరించడం యువకుల, కస్టమర్ల అభిప్రాయాలకు అనుగుణంగా సేవలను అందిస్తున్న కొంగర రమేష్ ను ప్రత్యేకంగా అభినందించినట్లు ఆయన పేర్కొన్నారు..తొలుత పూజా కార్యక్రమాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ తో పాటు ప్రారంభ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు రాపర్తి శరత్, కన్నం ప్రసన్న కృష్ణ, నాయి బ్రాహ్మణ సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు ఎలమందల జగదీష్, వినయ్, రాజేష్, కొంగర రేవతి టెక్నీషియన్లు కృష్ణవేణి, జగ్గు, ఆజాద్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# శ్రీకర గార్డెన్ ఫంక్షన్ హాల్లో జరిగే సభకు

-ఈనెల 20న మహాజననేత మందకృష్ణ మాదిగ రాక

-ఇచ్చిన మాట రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

-ఎం ఎస్ పి. జిల్లా అధ్యక్షుడు తూరుగంటి అంజయ్య మాదిగ



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

ఆనాడు ఎన్నికల్లో వృద్ధులు,వికలాంగులు, వితంతువులు కి ఇచ్చిన మాట కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ తూరుగంటి అంజయ్య మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం నేలకొండపల్లి మండల కేంద్రంలో ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు మాదాసి వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి విహెచ్పిఎస్ ముఖ్య నాయకుల సమావేశానికి హాజరైన ఎం ఎస్ పి.జిల్లా అధ్యక్షుడు,పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ తూరుగంటి మాట్లాడుతూ... ఈనెల 20న నేలకొండపల్లి మండలంలోని శ్రీకర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గం ఎంఆర్పిఎస్ ఎంఎస్పి,వి ఎస్ పి ఎస్, సి పి ఎస్ పి ఎస్ సమావేశానికి మహా జననేత మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పార్టీ హామీ ప్రకారం వికలాంగులకు 6000, పెన్షన్ సమస్త చేయుత పెన్షన్ దారులకు 4000 రూపాయలు పెన్షన్ తక్షణమే అమలు చేయాలని ప్రధాన డిమాండ్తో ఈనెల 20న జరిగే వికలాంగుల, వృద్ధులు,వితంతువులు ఒంటరి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.సెప్టెంబర్ 3న చలో హైదరాబాద్ వికలాంగుల మహాగర్జన విజయవంతం కోసం ఈ నెల 20న నేలకొండపల్లి లో జరిగే సన్నాహ సభకు మహా జననేత మంద రాబోతున్నారని వెల్లడించారు.దీని కొరకు నాయకులు కార్యకర్తలు శ్రమించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.నేలకొండపల్లి మండలంలో ఉద్యమం పరంగా నాలుగు సెక్టర్లుగా విభజించడం జరిగిందని తెలియజేశారు.మొదటి సెక్టర్లో పొట్ట పెంజర బాలస్వామి బృందం,2వ సెక్టార్ తోళ్ల సురేష్ బృందం, 3వ సెక్టార్ ఇంచార్జ్ మాదాసు వెంకన్న బృందం, 4వ సెక్టార్ తోళ్ల వెంకన్న బృందం,నాలుగు బృందాలుగా విభజించడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో కూసుమంచి మండల ఇంచార్జ్ వడ్లమూడి వెంకటేశ్వర్లు మాదిగ,సీనియర్ నాయకులు రాయబారపు గురవయ్య,ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి,విహెచ్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాల అమరవీరులకు ఘనంగా నివాళులర్పించిన మాల మహానాడు ఖమ్మం జిల్లా కమిటీ

ఖమ్మం (సూర్య బ్యూరో):



ఈ సందర్భంగా గుంటేటి వీరభద్రం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల పరిరక్షణ ఉద్యమంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా 11 ఆగస్టు 1997 సంవత్సరంలో మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారసులు దివంగత నేత మాన్య శ్రీ పివి రావు గారు ఇచ్చిన చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో లక్షలాదిమంది మాలలు పాల్గొని హైదరాబాదు ను త్రిగ్గుంధనం చేశారు ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాలల చైతన్యాన్ని మాలల తిరుగుబాటును చూసి దిక్కుతోచక అదిరిపోయి బెదిరిపోయి మాలల మీద ఉక్కు పాదం మోపినారు గుర్రాలతో తొక్కించి ముళ్ళకంచెలు వేసి భాష్పవాయువు ప్రయోగించి లాఠీచార్జి చేయించగా పొనంగి శేషయ్య గోపతొట్టి నారాయణ లు ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో పీవీ రావు తో పాటు ఎంకే భీమారావు గిట్ల పరంజ్యోతి రావు జి చెన్నయ్య తీవ్రంగా గాయపడ్డారు తృటిలో ఖమ్మం జిల్లాకు చెందిన కె.వి రత్నం ఎర్ర నరసింహారావు రెంటాల బాల గురుమూర్తి మెట్టు రామస్వామి, బుద్ధ భాస్కర్ రావు ఎడ్ల దశరథం ప్రమాదం నుండి బయటపడ్డారు ఆనాటి నుండి అనేక సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు సంఘంలో పనిచేస్తూ మాలలకు ఎలాంటి అవసరాలు ఆపదలు ఉన్నాగాని తోడుగా నీడగా నిలబడి వారి సమస్యలను పరిష్కరించినారు . ఆ క్రమంలోనే కీర్తిశేషులు ఎడ్ల దశరథం బుద్ధ భాస్కర్ మెట్టు రామస్వామి రెంటాల బాల గురుమూర్తి ఎర్ర నరసింహారావు పనిచేస్తూ అనారోగ్య కారణాలవల్ల అమరులైనారు.గత కొంతకాలంగా ఆగస్టు 11 నాడు మాల ఉద్యమ కారులైన, కీర్తిశేషులు మాల అమరవీరులను స్మరించుకుంటూ సంస్మరణ సభలు ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తూ వారికి ఘనంగా నివాళులర్పిస్తున్నాం అదే క్రమంలో ఈరోజు కూడా మాల మృతవీరుల సంస్మరణ సభను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో గుంటేటి వీరభద్రం అధ్యక్షతన జరుపుకోవటం జరిగింది. ఈ కార్యక్రమానికి మాల మహానాడు ప్రముఖులు రాష్ట్ర నాయకులు ముదుసు జాకో ప్రతాప్ అంబేద్కర్ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు లింగాల రవికుమార్ ప్రముఖ జర్నలిస్ట్ జిల్లా ఉపాధ్యక్షుడు బాబురావు దామల సత్యనారాయణ తొగర భాస్కర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి శ్రీనివాస్ గుమ్మడి కనకరాజు పేరం మల్లయ్య ఉపాధ్యక్షులు ఎర్ర బాలగంగాధర్ కొరివి భాస్కర్ రిటైర్డ్ ఉద్యోగి తెలగమల్ల గోవింద్ ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగి ఎర్ర రమేష్ జిల్లా నాయకులు దారా సంజీవరావు లతోపాటు ఎర్ర నరసింహారావు కుటుంబ సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని మాల అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించినారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు

# పండుగలా రాగమయమ్మ జన్మదిన వేడుకలు

## మొక్కలు నాటి, విద్యార్థులకు బుక్స్ పంపిణీ







కల్లూరు ఆగస్టు11(సూర్య న్యూస్):

మండలపరిధి చంద్రుపట్ల గ్రామంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గ జన్మదిన వేడుకలను పండుగల నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలో ఉన్నటువంటి మూడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నోటు పుస్తకాలు, ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్లు బహుమతిగా అందించారు. హై స్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు, మాజీ ఎంపీటీసీ కుక్క నాగమ్మ, సీనియర్ నాయకులు కాటంనేని బాబురావు, కాటంనేని కృష్ణారావు, రాయి నాగేశ్వరరావు, చప్పిడి నరసింహారావు,పరిగడుపు బాబురావు, పరిగెడుపు వెంకటేశ్వర్లు, ఇనపనూరి ముత్తయ్య, మాగంటి ప్రభాకర్ రావు, మోదుగు గోవిందరావు ,మాజీ వార్డు సభ్యులు ఇనపనూరి జమలయ్య,తిప్పారెడ్డి రామనరసింహారావు ,పైళ నాగేశ్వరరావు ,దుగ్గిరాల సీతారాములు ,పాగా బాబురావు ,నాగబత్తిని జయరాజు, పరిగెడు వెంకటేశ్వర్లు (కాటా మేస్త్రి), ,గంధం వెంకట రామారావు, తిప్పారెడ్డి నరసింహారావు,కోలా బాబు, పరిగడుపు మహేష్, చీపు శ్రీను, దంతాల ఉదయ్ కిరణ్, కిన్నెర లక్ష్మయ్య ,బొల్లె పోగు వెంకటేశ్వర్లు, పరిగడుపు కాటయ్య, సుధాకర్, కాంపాటి కృష్ణ ,పరిగడుపు చిన్న వెంకటేశ్వర్లు,సిపిఎస్ స్కూల్ ఉపాధ్యాయులు, సిపిఎస్ ప్రిన్సిపల్ , ఉపాధ్యాయులు ,హై స్కూల్ ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ వారి సిబ్బంది గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికులకు అండగా ఉంటాం




**-ఏఐటియుసి జాతీయ సమితి సభ్యులు, ఖమ్మం కార్పొరేటర్ బి. జి. క్లెమెంట్.**

**కల్లూరు ఆగస్ట్11(సూర్య న్యూస్):**

నూతనంగా ఏర్పడిన కల్లూరు మున్సిపల్ కార్మికులకు ఏఐటీయూసీ అండగా ఉంటుందని ఆ సంఘ జాతీయ సమితి సభ్యులు ఖమ్మం నగర కార్పొరేటర్ బి. జి. క్లెమెంట్ భరోసా ఇచ్చారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట నూతనంగా ఏర్పాటుచేసిన ఏఐటియుసి జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఓదల కృష్ణమూర్తి, షేక్ వజీర్ మియ్యా ల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏఐటియుసి రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొత్తలో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో సమ్మె చేసిన 1500 మంది మున్సిపల్ కార్మికులను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తొలగించినప్పుడు ఏఐటియుసి అగ్ర భాగాన ఉండి పోరాటం చేసి మరల వారిని తిరిగి విధుల్లోకి తీసుకునేలా కృషి చేసిందన్నారు. గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఏర్పడినప్పుడు చాలామంది గ్రామపంచాయతీ కార్మికులను చాలా మున్సిపాలిటీలలో తిరిగి తీసుకోలేదని అలాంటి వారి అందరిని కలుపుకొని హైదరాబాదు మున్సిపల్ కార్యాలయం మీద ధర్నా చేసి గ్రామపంచాయతీలో పని చేసిన పంచాయితీ కార్మికులు అందరినీ మున్సిపాలిటీ ఉద్యోగులుగా గుర్తించటానికి పోరాటం చేసి సఫలీకృతమైందన్నారు. ఈరోజు గ్రామపంచాయతీలో పనిచేసిన పంచాయతీ కార్మికులు మున్సిపల్ కార్మికులుగా గుర్తింపు పొందారంటే అది కేవలం ఏఐటియుసి చేసిన పోరాట ఫలితమే అన్నారు. పారిశుధ్య పనిచేసే కార్మికులకు ప్రభుత్వమే సేఫ్టీ గార్డ్స్ ను అందించాలన్నారు. అంతేకాకుండా వారికి పది లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ మరియు 10 లక్షలు లైఫ్ ఇన్సూరెన్స్ ను ప్రభుత్వమే చేర్పించాలన్నారు. ఏఐటీయూసీ నాయకత్వాన్ని 103 సిబ్బందికి గాను 100 మంది యూనియన్ లో చేరటం శుభ పరిణామం అన్నారు .నాలుగు లేబర్ కోడ్ అమలును రద్దు చేయాలి. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ కాంట్రాక్ట్ విధానం రద్దుచేసి, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలి. 8 గంటల పని దినాన్ని అమలు చేయాలని బోనస్, ఇఎస్ఐ చట్టాలలో వేతన సీలింగ్ పరిమితిని పెంచాలన్నారు.తెలంగాణ రాష్ట్ర 2వ పిఆర్సిలో కనీస వేతనం 26,000 రూపాయలు లుగా నిర్ణయించాలనీ ఆయన మున్సిపల్ శాఖలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వారి చదువు మరియు వృత్తి, నైపుణ్యతను గుర్తించి జవాన్లుగా, డ్రైవర్లుగా, శానిటరీ ఇన్స్పెక్టర్లుగా, కంప్యూటర్ ఆపరేటర్లుగా మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రమోషన్స్ కల్పించాలని.కార్మికులు మరణిస్తే దహన (మట్టి) ఖర్చులు నిమిత్తం 30,000 రూపాయలు ఇవ్వాలని,వయస్సు పైబడిన, అనారోగ్యానికి గురైన, చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వాలనీ స్వచ్ఛ ఆటో, అగ్రికల్చర్, హరితహారంలో పనిచేస్తున్న కార్మికులను మున్సిపల్ కార్మికులుగా గుర్తించాలిన్నారు.కొత్తగా నియమించుకున్న కార్మికులకు పాత కార్మికులతో సమానంగా 16,600 రూపాయలు వేతనం చెల్లించాలనా న్నరు. ఆదివారాలు, పండుగల సందర్భంగా అందరికీ వర్తించేలా సెలవులు ఇవ్వాలని ,మున్సిపల్ కార్మికులందరికీ డబుల్ బెడ్రూం, ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ళ స్థలాలు కేటాయించాన్నారు. పెరుగుతున్న పట్టణ విస్తరణకు అనుగుణంగా కొత్త సిబ్బందిని నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గాదె లక్ష్మీనారాయణ, తోట రామాంజనేయులు , జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ,వేము రాంబాబు, దామల దయాకర్, తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఓదల కృష్ణమూర్తి, షేక్ వజీర్ మియా, చింతపల్లి శ్రీను,పి. ప్రకాష్, మోదుగు సీతమ్మ, గొల్లమందల యశోద తదితరులు పాల్గొన్నారు.

# పాలస్తీనా ర్యాలీపై బీజేపీ ఆగ్రహం

**- చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు వినతి**
**- మానవత్వం కాదు మత-ఓటు రాజకీయాలే**
**- పిల్లలను ర్యాలీల్లో వాడటం జాతీయ జెండాకు అవమానం**
**- మత రాజకీయాలకు చివరి హెచ్చరిక**
**-బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఘాటు వ్యాఖ్యలు.**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**





పాలస్తీనా సంఘీభావం పేరుతో ఇటీవల ఖమ్మంలో నిర్వహించిన ర్యాలీపై బీజేపీ ఘాటుగా స్పందించింది. జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో భాజపా నేతలు సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ ర్యాలీలో పాఠశాల విద్యార్థులను అనుమతి లేకుండా ర్యాలీ కి తీసుకొచ్చి జాతీయ జెండాతో పాటు విదేశీ జెండాలను ఊపించడం, మతపరమైన భావజాలాన్ని పిల్లల మదిలో నింపే ప్రయత్నం చేయడం దేశ హితానికి విరుద్ధమని, నిర్వాహకులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కలెక్టర్‌కు అందజేసిన ఫిర్యాదులో, ఇటీవల జరిగిన ర్యాలీకి సంబంధించిన అన్ని సంఘటనలను బీజేపీ నేతలు వివరించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ, మానవత్వం పేరుతో ఓటు బ్యాంకు రాజకీయాలు ఆడటాన్ని ఖమ్మం ప్రజలు ఇక సహించబోరని హెచ్చరించారు. గాజా కోసం, పాలస్తీనా కోసం మీరు రోడ్లపై వేల ర్యాలీలు చేస్తారని, కానీ ఖమ్మం ప్రజల బాధలకు మాత్రం ఎప్పుడూ మౌనం వహిస్తున్నారని ఆయన మండిపడ్డారు. 2023లో కాలువఒడ్డు లో జరిగిన దారుణాన్ని గుర్తు చేస్తూ, ఒక హిందూ యువకుడిని ముస్లిం దుండగులు పెట్రోల్ పోసి మంటగలిపి హతమార్చిన సంఘటనపై ఒక్క స్పందన కూడా రాలేదని, రెండు నెలల క్రితం రైల్వే స్టేషన్ వద్ద 50 మంది ముస్లిం యువకులు టీ స్టాల్ యజమానిపై దాడి చేసినప్పుడు కూడా ఎటువంటి ఆందోళన కనిపించలేదని ఆయన ప్రశ్నించారు. అదే సమయంలో గాజా కోసం రాత్రింబగళ్లు ర్యాలీలు, ప్రెస్ మీట్లు, మీడియా కవరేజీలు నిర్వహించగలిగితే, ఇక్కడి ప్రజల బాధలపై మౌనం ఎందుకు అనే ప్రశ్నకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.సాయి గణేష్ నగర్ లవ్ జిహాద్ కేసు, తుమ్మలగడ్డలో మహిళలపై బెదిరింపులు, నరసింహ స్వామి ఆలయంలో దళిత మహిళపై వేధింపులు, ముష్టికుంట, కోడుమూరులో హిందూ మహిళలపై గంజాయి దాడులు %-% ఈ అన్నీ జరిగినా కూడా, మానవత్వం పేరుతో గొంతు విప్పిన వారంతా మౌనమే వహించారని ఆయన తీవ్రంగా విమర్శించారు. దేశ సైనికుల త్యాగాలను గుర్తు చేసే ఆపరేషన్ సింధూరు విజయోత్సవ ర్యాలీలో కూడా ఈ నేతలు కనబడకపోవడం వారి అసలు మనసును బహిర్గతం చేస్తోందని వ్యాఖ్యానించారు.కాశ్మీర్‌లో మతం పేరుతో 27 మంది హిందువులను ఉగ్రవాదులు హతమార్చిన ఘటనపై కూడా ఈ నాయకులు నోరు విప్పకపోవడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని కోటేశ్వరరావు పేర్కొన్నారు. పాకిస్తాన్‌కు మద్దతు ఇచ్చే పాలస్తీనాను సమర్థిస్తూ, మన దేశానికి సహాయం చేసిన ఇజ్రాయిల్‌ను విమర్శించడం దేశభక్తి కాదని ఆయన ఎద్దేవా చేశారు.ర్యాలీలో పాఠశాల విద్యార్థులను కిలోమీటర్ల తరబడి నడిపించడం, జాతీయ జెండాకు సమానంగా విదేశీ జెండాలను పట్టించడం, పిల్లలకు వేషధారణలు చేయించడం దేశ ప్రతిష్టకు మచ్చగించడమేనని ఆయన ఆరోపించారు. ముస్లిం ఓటు బ్యాంకును కాపాడేందుకు హిందూ బాధలపై మౌనం వహించే ఈ రాజకీయ మోసాన్ని ప్రజలు బహిర్గతం చేస్తున్నారని స్పష్టం చేశారు.మతం చూసి మానవత్వం అమ్ముకునే ఈ మాయాజాలం ఇక చెల్లదని, జాతీయ సమస్యలపై మౌనం పాటిస్తూ, గాజా కోసం గొంతు విప్పడం ప్రజలతో మోసం చేయడమేనని ఆయన ఘాటు హెచ్చరిక జారీ చేశారు. అనంతరం ఖమ్మం నగర ఏసిపి రమణమూర్తికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంటేల విద్యాసాగర్, ఉదయ ప్రతాప్, దేవకి వాసుదేవరావు, నున్న రవికుమార్, అల్లిక అంజయ్య, మందడపు సుబ్బారావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, మందా సరస్వతి, గుత్తా వెంకటేశ్వర్లు,ఆర్ వి ఎస్ యాదవ్, ఈదుల భద్రం , వేల్పుల సుధాకర్, రజినీ రెడ్డి, శ్రీరామనేనిమణి, పాల్గొన్నారు.

# విద్యాలయాల్లో నులిపురుగు నివారణ మాత్రలను పంపిణి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఆగస్టు 11)మండలంలోని విద్యాలయాలలో సోమవారం నులిపురుగు నివారణ మాత్రలను పంపిణి చేశారు. కారేపల్లి మోడల్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్, మండల వైద్యాధికారి బీ.సురేష్ లు అల్బెండజోల్ మాత్రలను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నులిపురుగులు ఎదిగి పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. చేతులు తప్పని సరిగా శుభ్రం చేసుకుంటూ ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్‌రావు, పీఆర్ ఏఈ రాజశేఖర్, వైల్త్ సూపర్‌వైజర్ సూర్యం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోతులగుంపుతో తెగిన రైల్వే విద్యుత్ తీగ

**-గంటన్నర నిలిచిన కాకతీయ ఎక్స్‌ప్రెస్**





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి కారేపల్లి ఆగస్టు 11)రైల్వే జంక్షన్‌లో కోతుల గుంపు సోమవారం భీభత్సం సృష్టించాయి. కోతులు కారేపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని క్యాబిన్ వద్ద రైల్వే విద్యుత్ లైన్‌పై గెంతుతూ ఆటలాడాయి. ఒక కోతి విద్యుత్ తీగకు తాకటంతో దానికి విద్యుద్ఘాతం తగిలి పెద్ద శబ్దం వచ్చి అక్కడే మృతి చెందింది. ఆదే సమయంలో విద్యుత్ వైరు కూడా తెగి కిందకు వేలాడింది. విద్యుత్ వైరు తెగిన విషయం గమనించిన రైల్వే అధికారులు ఆదే సమయంలో కొత్తగూడెం నుండి సికింద్రబాద్ వెళ్తున్న కాకతీయ ఎక్స్‌ప్రెస్ ను స్టేషన్‌లో నిలిపివేశారు. రైల్వే లైన్ మరమ్మత్తులు చేసిన అనంతరం గంటన్నర తర్వాత కాకతీయ కు అధికారులు క్లియరెన్స్ ఇచ్చారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి....



**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-ఆగస్టు 14 నుంచి 17 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం**
**-ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాకు సంబంధించి 292 సి.ఎం. ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటితో పాటు జిల్లా ప్రజావాణిలో పెండింగ్ ఉన్న వాటిని కూడా త్వరితగతిన డిస్పోజ్ చేయాలని అన్నారు. ప్రజా ప్రతినిదులు వివిధ అంశాలపై అందించిన 46 దరఖాస్తులు పరిశీలించి 3 రోజులలో క్లియర్ చేయాలని అన్నారు. ప్రజాప్రతినిధుల దరఖాస్తు పరిష్కారం మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలు తెలుపుతూ లేఖ రాయాలని కలెక్టర్ తెలిపారు.వార్తా పత్రికలో ప్రచురితమయ్యే 75 ప్రభుత్వ వ్యతిరేక వార్తలకు సంబంధించి సంబంధిత శాఖ అధికారులు ఫాలో అప్ చేస్తూ రిపోర్ట్ వారం రోజులలో అందించాలని అన్నారు. ఆగస్టు 14 నుంచి 17 వరకు విస్తారంగా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ సూచనలను జారీ చేసినందున అధికారులు అప్రమత్తంగా హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ఆగస్టు 12 సాయంత్రం లోపు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగుల జాబితా పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందని, దీనికి సంబంధించి అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. వైరా మున్సిపాలిటీ ఎస్సీ కాలనీకు చెందిన డి.రాంబాబు ఇంటి నెంబర్ కోసం దరఖాస్తు చేసుకున్నానని, తమకు ఇంటి నెంబర్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వైరా మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.మధిర లేడీస్ హాస్టల్ నందు నివాసం ఉంటున్న డి. వెంకటమ్మ తన భర్త కలెక్టర్ కార్యాలయంలో స్వీపర్ గా పని చేసేవారని, 2023 సంవత్సరంలో మరణించారని, తన భర్త రికార్డులు పరిశీలించి స్వీపర్ గా పని చేసినట్లు ధృవీకరణ పత్రం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఏఓ కు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.కొణిజెర్ల మండలం పల్లిపాడు గ్రామంలోని హైస్కూల్ నందు స్వీపర్ గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు తనను ఎటువంటి కారణం లేకుండా ఉద్యోగం నుంచి తొలగించారని తనకు మళ్ళీ స్వీపర్ గా అవకాశం ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన గుగులోత్ మాంగ్య తమ సర్వే నెంబర్ 189/2/1 లో ఉన్న వ్యవసాయ భూమి తన పేరు మీద పట్టా చేయలేదని, తన పేరు మీద పట్టా జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన విజయలక్ష్మి తనకు చిన్న వయస్సులో పోలియో రావడం వలన వంద శాతం శారీరక వైకల్యం ఉందని, తనకు సొంత ఇళ్ళు లేదని, 70 గజాల భూమి ఉందని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చింతకాని ఎంపిడిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.రఘునాథపాలెం మండలం పువ్వాడనగర్ కు చెందిన షేక్ బీబమ్మ, కట్ట మోహన్ దుర్గా, నల్ల నీలవేణి తమ గ్రామంలో 129 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని, 126 మంజూరు పత్రాలు పంపిణీ చేశారని, తమ 3 పేర్లు జాబితాలో ఉన్నప్పటికీ ఇప్పటి వరకు మంజూరు పత్రాలు అందించలేదని, తమకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందించాలని కోరగా ఎంపిడిఓ కు రాస్తూ నిబంధన ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, డిఆర్డిఓ ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య అధికారుల నియామక జాబితాపై అభ్యంతరాలుంటే ఆగస్టు 14 లోగా తెలపాలి ....

**- జిల్లా ఆస్పత్రుల ప్రధాన కార్యాలయం సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఖమ్మం జిల్లా పరిధిలోని ఆస్పత్రులలో వైద్యాధికారుల పోస్టులకు నిర్వహించిన ఇంటర్వ్యూ కు సంబంధించిన ఒప్పంద ఉద్యోగ నియామక ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ పై అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 14 లోగా తెలపాలని జిల్లా ఆస్పత్రుల ప్రధాన కార్యాలయం సూపరింటెండెంట్ డాక్టర్ కే. రాజశేఖర్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 6న తెలంగాణ వైద్య విధాన పరిషత్, ఖమ్మం జిల్లా పరిధిలోని ఆసుపత్రులలో గైనకాలజీ, అనస్థీషియా, ఆఫ్తాల్మాలజీ, ఇఎన్టి, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ పోస్టులకు కాంట్రాక్ట్ పద్ధతిన నియమించుటకు వాక్-ఇన్-ఇంటర్వ్యూ నిర్వహించినట్లు తెలిపారు.అట్టి పోస్టుల ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ ను https://khammam.telangana.gov.in వెబ్సైట్ నందు ప్రదర్శి ంచడం జరిగిందని, అట్టి జాబితాపై అభ్యంతరాలు ఏమైనా ఉంటే కలెక్టరేట్ మొదటి అంతస్తులోని ఎఫ్ 2 నెంబర్ లో గల జిల్లా సూపరింటెండెంట్ జిల్లా ఆస్పత్రుల ప్రధాన కార్యాలయంలో సమర్పించాలని డాక్టర్ కే రాజశేఖర్ గౌడ్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఉద్యోగార్థులు, ఉద్యోగదారుల మధ్య వారధిగా డీ.ఈ.ఈ.టీ

**-అదనపు కలెక్టర్ లు**
**-డీ.ఈ.ఈ.టి. పై యువతకు అవగాహన కల్పించాలి**
**-నూతన రోడ్డు నిర్మాణ సమయంలో మిషన్ భగీరథ పైప్ లైన్ దెబ్బతినకుండా జాగ్రత్తలు**
**-డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణపై జిల్లా అధికారులకు వివరించిన అదనపు కలెక్టర్లు**








**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఉద్యోగార్థులు, ఉద్యోగదారుల మధ్య వారధిగా డీ.ఈ.ఈ.టీ పని చేస్తుందని అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి లు అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణపై సంబంధిత అధికారులకు వివరించి తమ శాఖ ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.డీ.ఈ.ఈ.టి ప్లాట్ ఫార్మ్ , యాప్ పని తీరు పై సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ యాప్ ను నిరుద్యోగులు డౌన్ లోడ్ చేసుకుని తమ రెజ్యూమ్ అప్ లోడ్ చేస్తే, మార్కెట్ లో వారి నైపుణ్యాలకు అనుగుణంగా ఉన్న ఉపాధి అవకాశాలు లభిస్తాయని, పరిశ్రమలకు, నిరుద్యోగులకు వారధిగా డీ.ఈ.ఈ.టి పని చేస్తుందని అన్నారు. డీ.ఈ.ఈ.టి. యాప్ ద్వారా ఇంటర్న్ షిప్, అప్రెంటిస్ షిప్ వివరాలు, నైపుణ్య శిక్షణ సంస్థ వివరాలను, జాబ్ మేళా వివరాలు సమాచారం రెగ్యులర్ గా అందిస్తుందని అన్నారు. డీ.ఈ.ఈ.టీ పోర్టల్ పై ప్రజలలో, యువతలో విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. జిల్లాలోని విద్యాసంస్థలతో సమన్వయం చేసుకుంటూ విద్యార్థులకు ఈ పోర్టల్ తెలిసేలా చూడాలని అన్నారు. అనంతరం డిఈఈటి గోడ పత్రికను ఆవిష్కరించారు.రోడ్డు నిర్మాణ సమయంలో అధికారులు జాయింట్ సర్వే చేయాలి:ఆర్ అండ్ బీ, ఎన్.హెచ్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు జిల్లాలో చేపట్టే రోడ్డు నిర్మాణ పనుల వల్ల మిషన్ భగీరథ పైప్ లైన్ లు దెబ్బ తినకుండా చూడాలని అన్నారు. నూతన రోడ్ల మంజూరు సమయంలో త్రాగునీటి పైప్ లైన్ తరలింపు పనులకు అంచనాలు రోడ్డు నిర్మాణ వ్యయంలో పెట్టాలని, దీనికి సంబంధించి ఇంజనీరింగ్ అధికారులు జాయింట్ గా తనిఖీ నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-వైరా కట్టలేరు నదుల్లో, చెరువుల్లో చేపల వేటకు వెళ్ళరాదు**
**-ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరద నీటితో నేపథ్యంలో ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**-ప్రజలను కోరిన మధిర రూరల్ సీఐ డి.మధు**

**మధిర సూర్య రూరల్ న్యూస్**



రానున్న 48 గంటల్లో ఆ తర్వాత కూడా తెలంగాణ రాష్ట్రంలో, సరిహద్దు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అల్పపీడన ద్రోని ఏర్పడడం ద్వారా మోస్తారు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తుఫాను హెచ్చరికల కేంద్రం ఇచ్చిన ఆదేశాల మేరకు మధిర ఎరుపాలెం బోనకల్ మండలాల పరిధిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మధిర రూరల్ సీఐ డీ. మధు కోరారు. కృష్ణ నదీ పరివాహక ప్రాంతంలో ఎగువ ప్రాంతంలో కురిసే వర్షాలతో వచ్చే వరద నీటి ద్వారా కట్టలేరు మధిర వైరా రివర్లు వీటితోపాటు చెరువులకు వరద నీరు వచ్చే ప్రభావం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. అలాగే చేపల వేటకు, పశువులను ఏరులలోకి చెరువులలోకి తీసుకువెళ్లే వారు తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ఇటువంటి పనులకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. అలాగే వాతావరణ పరిస్థితులు భిన్నంగా మారుతున్న క్రమంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయాలని, రాత్రి వేళల్లో వర్ష ప్రభావం తో వచ్చే వరద ఉధృతిని అంచనా వేసుకొని అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. విద్యుత్ స్తంభాలకు విద్యుత్ ఉపకరణాల వాడకానికి దూరంగా ఉండాలని, వరద నీటి ప్రవాహాల నేపథ్యంలో ప్రమాదకరమైన పరిస్థితులు నెలకొన్న సందర్భంలో ఆయా మండలాల మండల అధికార యంత్రాంగానికి అదే విధంగా పోలీస్ శాఖ కు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఖమ్మం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రూరల్ సర్కిల్ పరిధిలోని మధిరరూరల్ బోనకల్ ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ల ఎస్సైలు సిబ్బంది విధి నిర్వహణ కార్యక్రమాల్లో అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు.

# పదవ తరగతి విద్యార్థిని మృతి

**ఫిడిస్‌తో పాటు గుండెపోటు రావటం**

**కారణం అంటున్న సన్నిహితులు**



**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** అశ్వారావుపేట మున్సిపాలిటీ పెటమాలపల్లి గ్రామానికి చెందిన నాగళ్ళ రామారావు సత్యవేణి దంపతుల కుమార్తె లౌకిక మృతి చెందింది. పదవ తరగతి చదువుతున్న ఈ చిన్నారి రాత్రి నిద్రలో ఫిట్స్ తో పాటు గుండెపోటు వచ్చినట్లుగా తల్లిదండ్రులు తెలియజేశారు. ఉదయం ఆసుపత్రికి తీసుకువెళ్లాక మరణించినట్లు డాక్టర్ నిర్ధారించారు. జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి చదువుతున్న లౌకిక మృతి పట్ల సంతాప సూచికంగా స్కూలుకు సెలవుదినంగా ప్రకటించినట్లు హెడ్మాస్టర్ తెలియజేశారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే జారే





**అశ్వారావుపేట టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** అశ్వారావుపేట నియోజకవర్గం పరిధిలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో ట్రీట్మెంట్ చేసుకొని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. సోమవారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వారికి రూ 13 లక్షల 15 వేలు విలువైన సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణీ చేశారు.అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత భరోసాగా మారిందన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందన్నారు.ప్రజాపాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహ కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యానికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సిఎంఆర్ఆఫ్ చెక్కులు అందుకునే ప్రతి లబ్ధిదారుని చిరునవ్వుతో చిరకాల జ్ఞానుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిలుస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో శైలేష్‌కు "బంగారు" పతకం

**అభినందించిన ఎమ్మెల్యే కూనంనేని, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్**



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** ఇటీవల జనగామ వేదికగా తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో కొత్తగూడెం క్రీడాకారుడు బి. శైలేష్ ప్రతిభా ప్రతాపాలు ప్రదర్శించాడు. 12 సంవత్సరాల బాలుర విభాగంలోని కిడ్స్ జావెలిన్ ఈవెంట్‌లో 34.01 మీటర్ల దూరం విసరడంతో బంగారు పతకం సొంతం చేసుకున్నాడు.ఈ విజయం అనంతరం కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శైలేష్‌కి బంగారు పతకం వేసి సన్మానించారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె. మహీధర్, జిల్లా క్రీడల అధికారి ఎం. పరంధామ రెడ్డి, రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరి కె. సారంగపాణి, జాతీయ చీఫ్ కోచ్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్ శైలేష్ ప్రతిభను మెచ్చుకున్నారు.క్రీడాకారుడి విజయంలో భాగమైన కోచ్‌లైన మల్లికార్జున్, డి. సుష్మ భాయ్‌లకు అభినందనలు వెల్లువెత్తాయి.

# విద్యార్థులకు చదువుతో పాటు మంచి ఆరోగ్యం ముఖ్యం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**నులిపురుగుల నివారణ మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావు**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)-** విద్యార్థుల విద్యా ప్రగతికి శారీరక, మానసిక ఆరోగ్యం కీలకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. అంతర్జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా, సోమవారం పాల్వంచ బొల్లొరిగూడెం మైనారిటీ పాఠశాలలో నిర్వహించిన జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమమునకు స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటేనే చదువులో పూర్తి స్థాయి దృష్టి పెట్టగలరని, అందుకే నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ప్రాధాన్యత వహిస్తోందని తెలిపారు. నులిపురుగులు శరీరంలో ఉండటం వలన పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, ఆకలి తగ్గడం, అలసట, కడుపు నొప్పి, వికారం, విరోచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని, ఇవి వారి శారీరక ఎదుగుదల, చదువులో ఏకాగ్రత, మానసిక అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతాయని వివరించారు.ఈ సమస్యలను నివారించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం విజయవంతంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఆల్బెండజోల్ మాత్రలు నులిపురుగులను పూర్తిగా నిర్మూలించడంలో, రోగ నిరోధక శక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల 3,36,136 మంది పిల్లలు మరియు యువతకు ఈ మాత్రలు అందించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి వైద్య ఆరోగ్య శాఖతో పాటు అన్ని సంబంధిత ప్రభుత్వ శాఖలు, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి పాఠశాల, వసతి గృహం, అంగన్వాడీ కేంద్రం, కళాశాలలో ఈ మాత్రలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. నులిపురుగుల నివారణ మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకపోవడంతో పాటు, ఎలాంటి అపోహలు పెట్టుకోకూడదని ప్రజలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. మధ్యాహ్న భోజనం అనంతరం మాత్రలు ఇవ్వాలని, 1-2 సంవత్సరాల వయసు పిల్లలకు సగం మాత్ర, 2-19 సంవత్సరాల వారికి పూర్తి మాత్ర నమిలి మింగేలా చేయాలని సూచించారు.ఆగస్టు 18 వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 19 ఏళ్ల లోపు ప్రతి ఒక్కరికి మాత్రలు అందించడానికి సంబంధిత శాఖలు సమన్వయంతో కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. నులిపురుగులు పిల్లల ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రధాన కారణమని, వాటి నివారణ ద్వారా పిల్లలు ఆరోగ్యవంతంగా, చదువులో ప్రతిభ కనబరుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జయలక్ష్మి, సిపిఓ సంజీవరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బోధక సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి



**ఈ నెల 14 న జిఎం ఆఫీస్‌లో ధర్నా**

**ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్**

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) -** సింగరేణి కార్మికుల దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ డిమాండ్ చేసారు.సోమవారం ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం, ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ ఎండి సత్తార్ పాష ఆధ్వర్యంలోహెవర్క్ షాప్‌లో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్లో ముఖ్య అతిథిగా రజాక్ పాల్గొని మాట్లాడారు. ఈ నెల 14 న కొత్తగూడెం ఏరియాలో ఉన్న మైన్స్, ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్లలోని ఉద్యోగులం దరూ జి.ఎం కార్యాలయంలో జరిగే ధర్నా కార్య క్రమంలో పాల్గొనవలసిందిగా ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా కార్మిక లోకానికి గత నెలలో జరిగిన బోర్డు వల్ల ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఐఎన్టియుసి భావిస్తు న్నదని, అందువలన ఆ బోర్డును రద్దుచేసి తిరిగి నిర్వహించాలని కోరారు. అండర్ గ్రౌండ్లో అన్‌ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్, ఈపి ఆప రేటర్లకు సర్ఫేస్లో సూట బుల్ జాబ్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఎన్నో ఏళ్ల నాటి సొంతింటి కలను నిజం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని, అధికారుల లాగా పేర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ మాఫీ చేయాలని కోరారు.సింగరేణిలో రానున్న రోజులలో భూగర్భగ నులు మూతపడే అవకాశం ఉన్నందున తక్షణం నూతన గనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని, ఏరియాలో ఉన్న చాలా క్వార్టర్స్ శిథిలావస్థ లో ఉన్నాయని,వాటి స్థానంలో కొత్త క్వార్టర్స్ లలో అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. మెరుగైన క్వాటర్ స్కీమ్ విధానాన్ని ప్రవేశపెట్టి నూతన ప్రమో షన్ పాలసీని తీసుకురావాలన్నారు. ఏరియా ఆసుపత్రులలో నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. రిఫరల్ సిస్టంను మార్చాలని మైన్ యాక్సిడెంట్ అయినప్పుడు యాక్సిడెంట్కు గురైన కార్మికుడికి వెంటనే కార్పొరేటర్ హాస్పిటల్ కిపంపించే విధంగా చూడాలని, 35% లాభాల వాటాను వెంటనే ప్రకటించాలని, ఎన్నో ఏళు ్లగా కార్మికులు ఎదుర్కొంటున్న మారుపేరుల సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. వివిధ కారణాల వలన ఉద్యోగాలను కోల్పోయిన డిస్మిస్డ్ కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలన్నారు. విజిలెన్స్ విభాగంలోహెూలా కేసులు ఉన్నందున కార్మికులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నందున లోక్ అదాలత్ ను ఏర్పాటు చేసి ఈ కేసులను ఒకేసారి పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని, మహిళా కార్మికుల ప్రత్యేక అవసరాల దృశ్య అన్ని గనులు, విభాగాల్లో ప్రత్యేక టాయిలెట్స్, రెస్ట్ రూమ్లు ఇతర సదుపాయాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, ఆర్.సి హెచ్.పి, ఫిట్ కార్యదర్శి డి.శంకర్ బాబు, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ సంఘవిర ఐమన్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బొజ్జ వెంకటస్వామి, సలిగంటి తిరుపతి, అసిస్టెంట్ సెక్రటరీ, జయరాజ్, చందులాల్, కిరణ్ కుమార్, సముద్రాల శ్రీనివాస్, కృష్ణ, కట్ట నరసింహ, బింగి గోపాల్, రవికుమార్, కె.వి.రావు, చిప్ప నరేష్, రాజయ్య, శ్రీకాంత్ శర్మ, అలీ బేగ్, బాబుదిన్, రాంధాని, ప్రభాకర్, మహమ్మద్ గౌస్, జడల చంద్రశేఖర్, చిరంజీవి, జి.వి.ఎల్ శ్రీనివాస్, టిఆర్ఎస్ రాజు, నరేష్ , సమ్మయ్య, వీర.రామకృష్ణ, ఎస్కే.రియాజ్, కొప్పుల కుమార్, దుర్గ ప్రసాద్, వెంకటేశ్వర్లు, సలగంటి శ్రీనివాస్, వేణుగోపాల్, సారా సమ్మయ్య, బండి సంపత్, రాజారామ్, హరీష్, మోహన్ లాల్, శివరాం, వాసంతిక, ఉమ స్పందన, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందించాలి





చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు మ్రింగించిన పిఓ...

వైద్య సిబ్బందికి అంగన్వాడి టీచర్లకు ఆదేశించిన పిఓ

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)** – ఒక ఏడాది నుండి 19 ఏండ్లు ఉన్న వయసు గల పిల్లలందరికీ నులిపురుగులను నివారించే ఆల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా దగ్గర ఉండి వేయించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ వైద్యశాఖ సిబ్బందికి అంగనవాడి టీచర్లకు సూచించారు.జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం నేపథ్యంలో సోమవారం భద్రాచలం పట్టణంలోని నన్నపనేని జిల్లా పరిషత్ పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరఫున ఏర్పాటు చేసిన జాతీయ నులి పురుగుల నిర్మూలన కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఐటీడీఏ పిఓ మాట్లాడారు.ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో చదువుతున్న ప్రతి విద్యార్థిని,విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా వైద్యశాఖ సిబ్బంది ప్రత్యేక బాధ్యతగా ఉండాలని,ఈ మాత్రల ద్వారా పిల్లల్లో రక్తహీనత, బుద్ధిమాంద్యత, చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు.విద్యాశాఖ, ఏఎన్ఎం, అంగన్వాడీలు సమన్వయంగా పనిచేసి ప్రతి ఒక్కరిని విడిచిపెట్టకుండా ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, అంగన్వాడి పిల్లలకు తప్పనిసరిగా అందించాలని తెలియజేశారు.పిల్లలు భోజనం చేసిన తర్వాతనే ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని ఆయన సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు వారి పరిధిలోని గ్రామాలలోని ప్రజలకు పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు కడుపులో నులిపురుగులు పెరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని, విద్యార్థినీ విద్యార్థులు గోర్లు శుభ్రంగా ఉండేలా చూసుకొని చిన్నవిగా పెంచుకోవాలని, ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉన్న మంచినీటిని త్రా గాలని, బజార్లలో దొరికే తినుబండారాల జోలికి వెళ్లకూడదని, మనము తినే ఆహార పదార్థాలపై ఎప్పుడు మూతలు పెట్టి ఉంచాలని, పండ్లు, కూరగాయలు శుభ్రమైన నీటితో కడగాలని, భోజనం చేసేముందు, మరుగుదొడ్డికి వెళ్లి వచ్చిన తర్వాత శుభ్రంగా చేతులు కడుకోవాలని, బహిరంగంగా మలవిసర్జన చేయకూడదని, బయటికి వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా పాదరక్షలు ధరించాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలకు పిల్లలకు గ్రామాల్లో అవేర్నెస్ కల్పించాలని తెలిపారు. ఈరోజు 11నమాత్రలు తీసుకొని వారికి 18న, ఆఫ్ డే నిర్వహించి మాత్రలు అందించాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులకు కూడా మాత్రలు అందేలా చూడాలని ఆయన ఆదేశించారు.అనంతరం చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు మ్రింగించి పరిశుభ్రతను ఎలా పాటించాలో చిన్నారులకు మృదువుగా అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో అదనపు వైద్య శాఖ అధికారి డాక్టర్ సైదులు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చైతన్య,వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన యూరియా విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం, ప్యాక్స్ చైర్మెన్ మెట్ల కృష్ణ

రైతులు యూరియా వాడకాన్ని తగ్గించి సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి సారించాలి

ఎమ్మెల్యే కోరం కనకయ్య





**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)** – ఇల్లందు మండలం రేపల్లెవాడ గ్రామపంచాయితి పరిధిలో రైతుల సౌకర్యార్థం సహకార సంఘం వారి అధ్వర్యంలో యూరియా విక్రయ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నూతన యూరియా విక్రయ కేంద్రాన్ని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య, ప్యాక్స్ చైర్మెన్ మెట్ల కృష్ణల చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం ఇల్లందు మండలంలో ఇది మూడవ యూరియా విక్రయ కేంద్రమని తెలిపారు. రైతులు ముఖ్యంగా వీలైనంతవరకు యూరియా వాడకాన్ని తగ్గించి సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి సారించాలని వారు సూచించారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని తప్పుడు ప్రచారాలు చేసే దొంగ నాయకుల మాటలు నమ్మవద్దని హితవు పలికారు. రైతులకు రైతుభరోసా, రుణమాఫీ చేసి చూపామని, రైతుల కొరకు తమ ప్రజాప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మెన్ బానోత్ రాంబాబు, మండల మాజీ వైస్ ఎంపిపి మండల రాము, సొసైటి చైర్మెన్ మెట్ల క్రిష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు పులిసైదులు, నాయకులు పూనెం సురేందర్, తాటి భిక్షం, మూతి క్రిష్ణ, బండి ఆనంద్, కాకటి భార్గవ్, ఈసం లక్ష్మణ్, పూనెం శ్రీరాములు, మోకాళ్ళ వెంకటమ్మ, బానోత్ శారద, కల్తి పద్మ, పాయం లలిత, బొల్లి రామారావు, ధనుంజయ్, ప్రసన్న కుమార్, నాగార్జున్, కునుసోత్ రాము తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చేతుల మీదుగా విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలు

ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని రాందాస్ నాయక్ హితవు




**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** – జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పాఠశాల విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చేతుల మీదుగా నిర్వహించారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ చేసారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ 2 సంవత్సరాల వయస్సు నుండి 19 సంవత్సరాల మధ్య గల పిల్లలకు నులిపురుగుల నివారణకు కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషకరమన్నారు.ఆల్బెండాజెన్ మాత్రలు వాడడం వల్ల నులిపురుగులు నశించి పిల్లలు నలతకు గురవకుండా ఉంటారని,తద్వారా ఆరోగ్య వంతంగా ఉంటారని పేర్కొన్నారు. ప్రజలు పిల్లల వ్యక్తిగత ఆరోగ్యం పట్ల ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. వర్షాకాలం సీజనల్ జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు వాటి బారిన పడకుండా పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎంఈఓ జూంకిలాల్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, మండల నాయకులు రామిశెట్టి రాంబాబు,సున్న రంగారావు,వేల్పుల నరసింహారావు, పాపిన్ని జనార్దన్ రావు, దారవత్ రాంబాబు, చావా వెంకట రామారావు, లచ్చు నాయక్, గోపు రామకృష్ణ, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు..



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్)** – ఖమ్మం ఉమ్మడి జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వర రావు సన్నిహితుడు కిరణ్ కుమార్ వివాహం ఆదివారం జరిగిన క్రమంలో పాల్వంచలోని పెద్దమ్మ తల్లి గుడి వద్ద సోమవారం జరిగిన రిసెప్షన్ వేడుకలో పైడి పాల్గొని కిరణ్ కుమార్ సంధ్య నూతన దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వివాహ శుభాకాంక్షలు తెలిపారు ఈ దిశలోనే రిసెప్షన్ వేడుకకు విచ్చేసిన పలువురిని ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు తో పాటు ఎస్ఎంసి మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతారావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, కాంగ్రెస్పార్టీ యువజననాయకుడు కాసాని నాగప్రసాద్, మండల నాయకులు ఎర్రా వసంతరావు,తదితరులు పాల్గొన్నారు.

# సాయల నరసింహారావు తండ్రి దశ దిన ఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** – కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సాయిల నరసరావు తండ్రి సాయిల వెంకటేశ్వరరావు ఇటీవల అనారోగ్య కారణంగా అభివృద్ధి చెందిన విషయం తెలిసిందే. కాగా సోమవారం దశదిన కర్మ కార్యక్రమం మందలపల్లి గ్రామంలోని సాయిల నరసింహారావు నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని వెంకటేశ్వరరావు చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో పాటు ములకలపల్లి మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి, మండల కాంగ్రెస్ నాయకులు పర్వత లేని ప్రసాద్, రావు గంగాధరరావు,చిన్న శెట్టి యుగంధర్,పగడాల రాంబాబు, ఎర్ర గొర్ల రాధాకృష్ణ, పార్టీ యువ నాయకుడు చామర్తి గోపి శాస్త్రి, దొడ్డా భాస్కరరావు, రొయ్యల కుమార్, చీకటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# నేను సైతం కార్యక్రమానికి చేయూతనివ్వండి

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** – అన్నపురెడ్డి పల్లి మండలం ఎర్రగుంట గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి కమదాని సుధీర్ ప్రారంభించిన నేను సైతం కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ చేయూత నిచ్చే దిశలో ముందుకు సాగాలని అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పట్వారి గూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో సుధీర్ వితరణ చేసిన 1000 నోటు పుస్తకాలను ఎమ్మెల్యే జారే విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు విద్యార్థులకు చేయూతనిచ్చే దిశలో నేను సైతం కార్యక్రమాన్ని ప్రారంభించిన సాఫ్ట్వేర్ ఉద్యోగి సుదీర్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్, ఏఎంసీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, అసరా పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, బొల్లికొండ నాగేశ్వరరావు, రెడ్డిమళ్ళ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు యూరియా అందించాలి..

### తెలంగాణ రైతు సంఘం చంద్రుగొండ మండల అధ్యక్షుడు వేణు...



**చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్) –** ప్రతి రైతుకు యూరియా అందించాలని తెలంగాణ రైతు సంఘం చంద్రుగొండ మండల అధ్యక్షుడు వేణు కోరారు. ఈ మేరకు సోమవారం మండల అగ్రికల్చరల్ ఆఫీసర్‌కి రిప్రజెంటేషన్ రూపంలో అందించడం జరిగింది. అనంతరం వేణు మాట్లాడుతూ విత్తనాలు నాటే సమయంలో వర్షాలు రాక లేట్ అవ్వడం, వచ్చే దసరాకు ప్రతి సేకరణ ప్రారంభించే అవకాశం ఉంది. ప్రత్తి పైరు ఎదుగుదల లేదు. ఒకపక్క మార్కెట్ మోసం ఎరువుల ధరలు ఆకాశానంటే స్థితిలో ఉన్నాయి. మరోపక్క రైతులకు యూరియా అందివ్వకుండా కొర్రీలు పెడుతున్నారు. తక్షణం ప్రభుత్వం వ్యవసాయ అధికారులు స్పందించి అడిగిన ప్రతి రైతుకు యూరియా ఇవ్వాలని లేని పక్షంలో దశలవారీగా రైతులను సేకరించి కార్యాలయం ముందు నిరసన తెలుపుతామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు కాకా హనుమంతరావు, కాకా వీరస్వామి, మహిళా రైతుల పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్‌ను పట్టుకున్న ఫారెస్ట్ అధికారులు

### రేంజర్ కార్యాలయానికి తరలించిన డిప్యూటీ రేంజర్






**చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని అటవీ శాఖ పరిధిలో ఉన్న సీతయ్య గూడెం నుండి అక్రమ ఇసుక రవాణా జరుపుతున్న ట్రాక్టర్ ను ఆదివారం రాత్రి అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. అధికారులను గమనించిన ట్రాక్టర్ డ్రైవర్ తప్పించుకోవడంతో ట్రాక్టర్ ను కొత్తగూడెం రేంజ్ కార్యాలయానికి తరలించి కేసు నమోదు చేసినట్లు రామవరం రేంజ్ డిఆర్ఓ సలూజా తెలిపారు. అటవీ శాఖ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ తోలకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాక్టర్ ను పట్టుకున్న వారిలో ఫారెస్ట్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

## ఆర్.ఎం.పి రవికాంత్ మృతిపై తండ్రి అనుమానం

### విచారణజరిపిపోలీసులున్యాయం చేయాలి




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఇటీవల టేకులపల్లిలో మృతి చెందిన ఆర్.ఎం.పి ఎనగంటి. రవికాంత్ వ ు ం ణ ం ్వ అనుమానం ఉందని, దీనిపై టేకులపల్లి పోలీసులు సమగ్ర విచారణ జరిపి, న్యాయం చేయాలని ,మృతుడి తండ్రి ఆర్.ఎం.పి. ఎనగంటి అర్జున్ రావు పోలీసులకు విజ్ఞప్తి చేశారు. సోమవారము టేకులపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన కుమారుడు. రవికాంత్ ఆర్ఎంపీగా వృత్తిని కొనసాగిస్తూ, కుటుంబాన్ని పోషించేవాడని, గత కొన్ని నెలలుగా గుండుబాకు అలవాటై, స్నేహితులతో తాగుతున్నాడని తెలిపారు. మృతి చెందిన రోజునా, గుండుంబా తాగి ఇంటికి రాలేని స్థితిలో ఉన్నాడని, కొందరు స్నేహితులు ఇంటికి సమీపంలో దింపి వెళ్లారన్నారు. తర్వాత కొంత సేపటికే మృతి చెందాడని, మృతి చెందిన సమయంలో నోటి నుండి , నురగ వచ్చిందని ,మృతి చెందిన సమయంలో కారణాలు అర్థం కాలేదన్నారు. గుండుంబా తయారీ చేసే వారికి, మా కుటుంబంతోగతంలో గొడవ జరిగిందని, ముగ్గురు స్నేహితులతో గుడుంబా తాగినట్లు తెలిసిందన్నారు. నా కుమారుడు రవికాంత్ మృతి అనుమానాస్పదంగా ఉందని, పోలీసులు సమగ్ర విచారణ జరిపి నా కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భార్య మణి, కుతూరు లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## మాలల మృతవీరులకు నివాళులర్పించిన దాసరి శేఖర్




**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) :** భద్రాచలం స్థానిక భూపతిరావు కాలనీలో మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ ఆధ్వర్యంలో మాల మృతువీరుల సంస్కరణ సభ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాల మహానాడు కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ మాట్లాడుతూ మాల మృతి వీరులైన పానంగి శేషయ్య దేవతొట్టి నారాయణ కు ఘనమైన నివాళులు అర్పిస్తూ జోహార్లు తెలియజేశారు. భారత రాజ్యాంగం కి వ్యతిరేకమైన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దివంగత నేత పివి రావు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయాన్ని లక్షమంది మాలల ఆధ్వర్యంలో 1997లో ఆగస్టు 11 తారీఖున ముచ్చటించటం జరిగిందని ఆయన అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి మాలల వ్యతిరే కి నారా చంద్రబాబు నాయుడు వారి ఆదేశాలు మేరకు సూపర్నెంట్ ఆఫ్ పోలీస్ గౌతమ్ సవాగ్ ఆధ్వర్యంలో గుర్రాలతో నారాయణ శేషయ్య ప్రాణాలను బలి తీసుకొని వందలాదిమంది మాల ఉద్యమకారులను కాళ్లు చేతులు విరిగిపోవడానికి కారణమైన చంద్రబాబు నాయుడు మాలల ఉసురు తగిలి అప్పుడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబు ఘోరంగా ఓడించిన మాలల చరిత్ర అన్నారు.ఈ కార్యక్రమంలో కందుల పాపయ్య, రామకృష్ణ, రవికుమార్, రమేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్, ప్రియాంక గాంధీల అరెస్టును ఖండించిన ఖాజా గౌస్




**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను డిల్లీ పోలీసులు అరెస్టు చేయడాన్ని ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ ఖాజా గౌస్ మొయినుద్దీన్ తీవ్రంగా ఖండించారు. ఈ నేపథ్యంలో ఓ ప్రకటన విడుదల చేసిన ఆయన మాట్లాడుతూ భాజపాతో కుమ్మక్కై ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపిస్తూ ఇండియా కూటమి ర్యాలీకి పిలుపునిచ్చిందనీ తెలిపారు. అందులో భాగంగా రాహుల్ గాంధీ నేతృత్వంలో పార్లమెంట్ నుంచి ఈసీ కార్యాలయం వరకు ఇండియా బ్లాక్ ఎంపీలు ర్యాలీ తీసేందుకు సిద్ధమయ్యారని ఈ క్రమంలో ఈసీ కార్యాలయానికి వెళ్ళేమార్గంలో ఇండియా కూటమి ఎంపీల ర్యాలీని డిల్లీ పోలీసులు అడ్డుకున్నారని ఇది భాజపా వికృత చేష్టలకు మరో నిదర్శనమన్నారు. ర్యాలీలో పాల్గొన్న ఇండియా కూటమి ఎంపీలను పోలీసులు అడ్డగించగా అక్కడే బైఠాయించి నిరసన వ్యక్తం చేసి భాజపా, కేంద్ర ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారనీ తెలియజేశారు. రొడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న నేతలను బలవంతంగా పట్టుకొని అరెస్టు చేసి బస్సుల్లో తరలించారని ఈ చర్యను అఖిల భారత కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. శాంతియుత మార్గంలో నిరసన తెలియజేస్తున్నా ఎంపీలను అరెస్టు చేయడం సబబు కాదని ఇది భాజపా అభద్రతాభావానికి నిదర్శనమన్నారు. ఈసీతో కుమ్మక్కై భాజపా చేస్తున్న అధికార దుర్వినియోగ చర్యలను కాంగ్రెస్ పార్టీ బహిర్గతం చేసిందని ఇది జీర్ణించుకోలేకనే భాజపా నిరసన వ్యక్తం చేస్తున్న ఇండియా కూటమి ఎంపీల అరెస్టులకు దిగజారిందని మండిపడ్డారు. అరెస్టులు, బెదిరింపులకు కాంగ్రెస్ పార్టీ బెదరదని దేశప్రజలు భాజపా నియంతృత్వ పాలనతో విసిగిపోయారని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి భాజపాను బొందపెట్టే రోజులు తొందర్లోనే ఉన్నాయని ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ ఖాజా గౌస్ మొయినుద్దీన్ పేర్కొన్నారు.

## హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం నేరం

### నిబంధనలను పాటించండి ప్రాణాలను కాపాడుకోండి

### ఎస్ఐ మధు ప్రసాద్




**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –** "ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించకపోవడం అనేది ప్రాణాలతో ఆటలాడటమే. ఒక్క మీకే కాదు, మీ కుటుంబానికి కూడా ఆపద తెచ్చిపెడుతుంది" అని అశ్వాపురం ఎస్సై మధుప్రసాద్ హెచ్చరించారు. ఆదివారం ఎస్ పి బంజర గ్రామానికి చెందిన సోడే మంగయ్య (32), వ్యవసాయ కూలీ, మణుగూరులో వ్యవసాయ పనులు ముగించుకుని ద్విచక్రవాహనంపై తిరిగి వస్తుండగా, గోపాలపురం, మిట్టగూడెం గ్రామాల మధ్యలో మరో ద్విచక్రవాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద సమయంలో హెల్మెట్ ధరించి ఉంటే ఆయన ప్రాణాలు రక్షించబడేవి కావచ్చని ఎస్సై పేర్కొన్నారు. ఎస్సై మధుప్రసాద్ మాట్లాడుతూ "ప్రమాదం ఎప్పుడు, ఎక్కడ జరుగుతుందో ఎవరికీ తెలియదు. హెల్మెట్ వాడకం చిన్న ప్రమాదాల్లో తలకు గాయాలు తప్పించి ప్రాణాలను కాపాడుతుంది. మీ ప్రాణం మీ కుటుంబానికి ఎంత విలువైనదో మరిచిపోకండి" అన్నారు.హెల్మెట్‌తో పాటు వాహనానికి చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని ఆయన సూచించారు. కుటుంబ పెద్దను కోల్పోతే ఆ వ్యక్తిని తిరిగి తీసుకురావడం సాధ్యం కాదని, కానీ సరైన ఇన్సూరెన్స్ ఉంటే కుటుంబానికి ఆర్థిక సాయం అందుతుందని వివరించారు. "ఇన్సూరెన్స్ లేకపోతే ప్రమాదంలో మృతుడి కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది" అని హెచ్చరించారు.ట్రాఫిక్ నియమాలను పాటించడం, హెల్మెట్ ధరించడం, వాహన పత్రాలను సక్రమంగా ఉంచుకోవడం ప్రతి రైడర్ బాధ్యతగా భావించాలని ఎస్సై మధుప్రసాద్ పిలుపునిచ్చారు. "మన కోసం, మన కుటుంబం కోసం ఈ చిన్న జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి" అని ఆయన అన్నారు.

# గిరిజన దర్బార్‌కు వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యత కల్పించాలి

**ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలాగా కృషి చేయాలి**

**పలు సమస్యల పై సమర్పించుకున్న దరఖాస్తులకు ప్రాధాన్యత కల్పించాలి**

**దర్బార్‌కు వచ్చిన ఆర్జీలకు ప్రత్యేక రిజిస్టరు పెట్టాలి**

**అర్హులైన గిరిజన కుటుంబాలనుండి అందిన సమస్యలకు వెంటనే సంబంధిత అధికారులు పరిష్కారం చూపించాలి**

**భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి, రాహుల్..**



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)** – గిరిజన దర్బార్ లో ప్రజలు నుండి స్వీకరించిన ఆర్జీల ను పరిశీలించి అర్హులైన ప్రతి ఒక గిరిజన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరు లాగా కృషి చేస్తానని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ ప్రాంతాల నుండి గిరిజనులు సమస్యల పరిష్కారానికి పెట్టుకున్న, ప్రతి దరఖాస్తును సంబంధిత యూనిట్ అధికారులకు పంపించి అర్హులైన గిరిజన కుటుంబాలకు న్యాయం చేయాలని ఆదేశించారు.దర్బార్లో వచ్చిన ఆర్జీలు పోడు భూముల సమస్యల కొరకు, పొడు పట్టాలలో పేర్లు మార్పు కొరకు, రైతుబంధు రుణాల కొరకు, నూతనంగా ఇసుక సొసైటీలు ఏర్పాటు కొరకు, ఎల్ టి ఆర్ భూ సమస్యలు పరిష్కరించుట కొరకు, వ్యక్తిగత సమస్యలు అలాగే స్వయం ఉపాధి పథకాల ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి రుణాలు అందించుట కొరకు, వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట కొరకు, సౌర విద్యుత్ ద్వారా కరెంటు బోర్లు ఇప్పించుట కొరకు, గురుకులం కళాశాల పాఠశాలల్లో అడ్మిషన్లు ఇప్పించుట కొరకు, ఒంటరి మహిళ, వితంతు మహిళ పెన్షన్ తో పాటు కల్యాణ లక్ష్మి ప్రోత్సహకాలు ఇప్పించుట కొరకు, గురుకులం, ఆశ్రమ పాఠశాలల్లో సిఆర్టి ఉద్యోగం ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక భృతి కల్పించుట కొరకు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు దరఖాస్తుల పెట్టుకున్న వారికి కోసం ఫోన్ ద్వారా సంబంధిత మండల అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరిగిందని, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఆర్‌సిఓ గురుకులం అరుణకుమారి, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, ఏడిఎంహెచ్వో సైదులు, ఏవో సున్నం రాంబాబు, ఎస్ ఓ భాస్కర్, ఏపీవో పవర్ వేణు, డిటిఆర్ఓఎఫ్ఆర్ లక్ష్మీనారాయణ, పివిటిజి అధికారి రాజారావు, డిఎస్ఓ ప్రభాకర్ రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, ఇతర విభాగాల సిబ్బంది నాగేందర్, ప్రమీల బాయ్, నాగేశ్వరరావు, మోహన్, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# సాయిల వెంకటేశ్వరరావు దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కక్కి రాల రమేష్



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సాయిల నరసింహారావు తండ్రి సాయిల వెంకటేశ్వరరావు దశదినకర్మ కార్యక్రమం మండల పరిధిలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అశ్వరావుపేట,దమ్మపేట బూత్ కమిటీ ఇన్చార్జ్, మండల కాంగ్రెస్ నాయకులు కక్కిరాల రమేష్ పాల్గొని మృతుడు వెంకటేశ్వరరావు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ క్రమంలోనే కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఇల్లందు ఏరియా జులై నెల బొగ్గుఉత్పత్తి వివరాలు వెల్లడించిన జీఎం కృష్ణయ్య



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి ఇల్లందు ఏరియాలో జూలై మాసంలో 62శాతం బొగ్గుఉత్పత్తి సాధించడం జరిగిందని ఇల్లందు జీఎం వీసం కృష్ణయ్య తెలిపారు. ఈ మేరకు సోమవారం జిఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రిక సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జీఎం కృష్ణయ్య మాట్లాడుతూ..2025 జూలై నెలకు నిర్దేశించిన బొగ్గుఉత్పత్తి 2.13 లక్షల టన్నులకుగాను 1.33 లక్షల టన్నుల బొగ్గుతీసి మొత్తం 62 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 0.11 లక్షల టన్నుల బొగ్గును రైల్వేమార్గం ద్వారా, 0.58 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా, ఆర్సిహెచ్పి ద్వారా 0.42, ఇల్లందు ఏరియాలో మొత్తం 1.10 లక్షల టన్నుల బొగ్గ బట్వాడా చేయడం జరిగిందన్నారు. జూలై నెలలో 3రేకుల ద్వారా బొగ్గురవాణా చేసామని తెలిపారు. అదేవిధంగా ఇల్లందు ఏరియాకు కేటాయించిన వార్షిక బొగ్గులక్ష్యం 10.48 లక్షల టన్నులకు గాను 8.85 లక్షల టన్నులు బొగ్గుఉత్పత్తి చేసి 84శాతంతో ఇల్లందు ఏరియా ఉందని పేర్కొన్నారు. రక్షణతో కూడిన బొగ్గుఉత్పత్తికి కృషిచేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులు, ఉద్యోగులకు జియం ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం కార్యాలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇల్లందు మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య విస్తృత పర్యటన







**రూ1.37కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే**

**నియోజకవర్గ ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే నాప్రధాన లక్ష్యం**

**ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్య**

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** ఇల్లందు మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఈ మేరకు ఇల్లందు మండలంలో రూ 1.37కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే కనకయ్య శంకుస్థాపనలు చేశారు. ఈ నేపథ్యంలో ఇల్లందు మండల పర్యటనలో భాగంగా బొజ్జాయిగూడెం, ఒడ్డుగూడెం, చల్లసముద్రం, మర్రిగూడెం, మాణిక్యారం గ్రామాలలో ఆర్డబ్లూఎస్ మిషన్ భగీరథ పథకం క్రింద రూ 1కోటి 37లక్షల వ్యయంతో ప్రజల సౌకర్యార్థం నూతనంగా నిర్మించే వాటర్ ట్యాంకుల నిర్మాణానికి భూమి పూజ చేసారు. ట్యాంకుల నిర్మాణానికి భూమిదానంగా ఇచ్చిన స్థానికులను గ్రామప్రజలతో కలిసి ఎమ్మెల్యే కోరం సన్మానించి అభినందించారు. ప్రతీతండా, ప్రతీగూడెంలో తాగునీటి ఎద్దడి, నీటి ఇబ్బందులు లేకుండా చేయడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామాల ప్రజలు పలు సమస్యలపై అర్జీలు అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కనకయ్య పరిష్కారానికి తప్పక కృషిచేస్తానని, నియోజకవర్గంలో అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపిపి మండల రాము, సొసైటి చైర్మెన్ మెట్ల క్రిష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు పులిసైదులు, నాయకులు పూనెం సురేందర్, తాటి భిక్షం, మూతి క్రిష్ణ, బండి ఆనంద్, కాకటి భార్గవ్, ఈసం లక్ష్మణ్, మాడుగుల సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చెన్నూరి శ్రీను, కుంజా వసంతరావు, పూనెం శ్రీరాములు, అరెం కిరణ్, చీమల వెంకటేశ్వర్లు, మోకాళ్ళ వెంకటమ్మ, బానోత్ శారద, కల్తి పద్మ, పాయం లలిత, బొల్లి రామారావు, ధనుంజయ్, ప్రసన్నకుమార్, నాగార్జన్, సప్పిడి ప్రవిణ్, దండుగుల శీవ, పడిగ సంపత్, సూర్నపాక బాబు, వెంకటేష్, గుమ్మడి జగ్గారావు, బింగి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 13న జరిగే ప్రదర్శనను జయప్రదం చేయండి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాల కు నిరసనగా యస్. కె.యం ఇచ్చిన పిలుపులో భాగంగా 13 న టేకులపల్లిలో జరుగు ప్రదర్శనను జయప్రదం చేయాలని యస్ కె యం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు.రైతు వ్యతిరేక నాలుగు చట్టాలను కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా కార్మిక కర్షక వర్గం పోరాడాలని పిలుపునిచ్చారు. ఎస్కేయం ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాల క్రితం ఢిల్లీ కేంద్రంగా జరిగిన పోరాట ఫలితంగా రైతు వ్యతిరేక నాలుగు నల్ల చట్టాలను విరమించుకుంటున్నానని పార్లమెంటు సాక్షిగా ప్రతిజ్ఞ చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేడు వాటిని రద్దు చేయలేదని తిరిగి వాటిని అమలు చేయడం కోసం పూనుకుంటున్నాడని అన్నారు. అదేవిధంగా 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడులు గా తీసుకురావడం కార్మిక వర్గా వ్యతిరేక చర్య అని అన్నారు.నరేంద్ర మోడీ కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా 13వ తారీకున టేకులపల్లి లో జరుగు ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే యం నాయకులు డి ప్రసాద్ (ఐఎఫ్ టియు), భూక్య హర్జ , ఎట్టి నరసింహారావు, గుగులోతు రామచందర్, ( రైతు సంఘం) కడుదుల వీరన్న (వ్యవసాయ కార్మిక సంఘం), కల్తీ వెంకటేశ్వర్లు, ఈసం నరసింహారావు , ఆయిత శ్రీరాములు, పొట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణతో ఆరోగ్యం

**విద్యార్థులకునులిపురుగులమాత్రలు వేసిన. ఎమ్మెల్యే**




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కందుల .దినేష్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గం ఎమ్మెల్యే కోరం. కనకయ్య విద్యార్థులకు నులిపురుగుల నివారణ కొరకు ఆల్బెండజోల్ అనే మాత్రను నోటి ద్వారా మింగించారు.అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ప్రతి ఒక్కరూ పాటించినట్లయితే ,చాలా వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న నులి పురుగుల నివారణ టాబ్లెట్లను ,సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు పిల్లలు అందరూ తప్పనిసరిగా మింగాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెరుగు. మోహన్ రావు, ఉపాధ్యాయులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, సూపర్వైజర్ గుజ్జ విజయ, నాగు బండి వెంకటేశ్వర్లు, కోరం సురేందర్, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీ లాల్ నాయక్ , రెడ్యానాయక్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు పంపిణీ



అళ్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్) – నులిపురుగుల నిర్మూల దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో సోమవారం ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకటి నుంచి 19 ఏళ్ల వయసు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని సూచించారు. అనారోగ్యంతో బాధపడే విద్యార్థులకు మాత్రలు వేయకూడదని ఆశ వర్కర్లను కోరారు. ఒకటి నుంచి రెండు సంవత్సరాల పిల్లలకు సగం మాత్రను, మూడు నుంచి 19 ఏళ్ల వయసు చిన్నారులకు ఒక పూర్తి మాత్రను ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్,ఎంఈఓ శాంతారావు, ఎంపీఓ ప్రసాదరావు, హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, హెల్త్ అసిస్టెంట్ నరేష్, కేజీబీవీ ఎస్ఓ సరోజిని, తదితరులు పాల్గొన్నారు.

## స్థానికంగా ఉండని అధ్యాపకులపై చర్యలు తీసుకోవాలి

**బిఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు కొట్టె నవీన్**



చర్ల, సూర్య (మేజర్ న్యూస్) – చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యల పై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని బిఎస్ఎఫ్ఐ చర్ల మండల అధ్యక్షుడు కొట్టె నవీన్ విజ్ఞప్తి చేశారు.సోమవారం శీలం సంతోష్ అధ్యక్షతన జరిగిన బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చర్ల మండల కమిటీ సమావేశంలో పాల్గొన్న కొట్టె నవీన్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. అధ్యాపకులు సమయపాలన లేకుండా ఇష్టారీతిన వచ్చి పోతున్నారని, స్థానికంగా ఉండాలనే నిబంధన ఉన్నప్పటికీ వారు పట్టణాల నుండి ఆలస్యంగా విధులకు హాజరవుతూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్నారని మండిపడ్డారు. కళాశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని తక్షణమే శుభ్రం చేయించాలన్నారు. నాణ్యమైన విద్య అందాలంటే ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు సమయపాలన పాటించి శ్రద్ధగా బోధించే అధ్యాపకులు కావాలని, కానీ ఇందుకు విరుద్ధంగా చర్ల కాలేజీలో పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లా కలెక్టర్ చర్ల ప్రభుత్వ కళాశాలపై దృష్టి సారించి స్థానికంగా ఉండని అధ్యాపకులపై చర్యలు తీసుకొని విద్యార్థులకు అన్యమైన విద్య అందేలా చూడాలని కోరారు. లేనియెడల బిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఎం ఎల్ నారాయణ, నీలం సంతోష్ కట్ట రాజేష్, జంజిరాల సుజిత్, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్ట్‌కు నిరసన తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు

**రోడ్డుపై బైఠాయించి మోడీ వైఫల్యాలను ఎండగట్టిన కాంగ్రెస్ నాయకులు**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – లోక్ సభ ప్రతిపక్ష నేత,ఎంపీ రాహుల్ గాంధీని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన చేపట్టారు.ప్రధాన రహదారి పై ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ దేశంలో మోడీ అక్రమ ఓట్లను చేర్చి అధికారంలోకి వచ్చారని విమర్శించారు.గత పార్లమెంట్ ఎన్నికల్లో జరిగిన ఓట్ల అవకతవకలపై ప్రశ్నించిన ప్రతిపక్ష కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ,ఇండియా కూటమిలోని వివిధ పార్టీల ఎంపీలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. దేశ ప్రజలంతా మోడీ నిరంకుశ పాలనను గమనిస్తున్నారని,భారతదేశంలో దేశ ప్రజల స్వేచ్ఛను హరించాలని చూసే ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షా లకు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు.ప్రతిపక్ష పార్టీల నాయకుల ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేని పరిస్థితిలో నరేంద్ర మోడీ ఉన్నారని మంగీలాల్ నాయక్ ఎద్దేవా చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి,మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, మండల నాయకులు చౌడం నరసింహారావు, మోదుగు రామకృష్ణ,వేల్పుల నరసింహారావు,పోతురాజు నాగరాజు,కొలిపాక వెంకటేశ్వర్లు, హలావత్ రఘు, గోపు రామకృష్ణ, రామిశెట్టి నాగేశ్వరావు, మెంతుల కృష్ణ, అమృనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితది సింగరేణి కార్మికులను మోసం చేసిన 10 ఏళ్ల బహిరంగ చరిత్ర

**ఇప్పుడు కళ్ళలో మట్టికొట్టే కల్లబొల్లి మాటలు!**

**సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్.**




కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– కల్వకుంట్ల కవితది సింగరేణి కార్మికులను మోసం చేసిన 10 ఏళ్ల బహిరంగ చరిత్ర అని సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ పేర్కొన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉండి, సింగరేణి గుర్తింపు సంఘం గౌరవాధ్యక్షురాలిగా వ్యవహరించిన కవిత, సింగరేణిని దోచి, నాశనం చేసి, ఇప్పుడు ఇంట్లో పంచాయితీ పెట్టుకుని హెచ్. ఎం. ఎస్ తో పొత్తు అంటూ ప్రెస్ మీట్ పెట్టి కల్లబొల్లి మాటలు చెబితే, కార్మికులు నమ్మే పరిస్థితి లేదన్నారు. సంవత్సరానికి 5 కొత్త బొగ్గు గనులు ఓపెన్ చేస్తామన్న మీరు, 10 ఏళ్లలో ఒక్క కొత్త గని కూడా ఎందుకు తెరవలేదని ప్రశ్నించారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు మీరిచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదో తెలపాలన్నారు. గత 10 ఏళ్లలో సింగరేణి నిధుల నుండి కార్మికుల 30 వేల కోట్లు దుర్వినియోగం చేసి, ఎమ్మెల్యే, మంత్రులకు రూ 2 కోట్ల చొప్పున పంచింది టీబీజీకెఎస్, బి.ఆర్.ఎస్ కాదా అని ప్రశ్నించారు. ఈ అవినీతి ఫలితమే, కోల్ బెల్ట్‌లో బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే లను చిత్తుగా ఓడించారని తెలిపారు. 10 ఏళ్లు గుర్తింపు సంఘంగా ఉన్న టీబీజీకేఎస్, చివరి ఎన్నికల్లో పోటీ కూడా చేయలేని స్థితికి చేరింది అంటే అవినీతి ఎంత దారుణమో కార్మికులకు బాగా తెలుసునన్నారు. 10 ఏళ్లలో మీ ప్రభుత్వం ఏమి చేసింది? 22 వేల కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని మీరు చెబుతారు, కానీ అసెంబ్లీలో "ఒక్క కాంట్రాక్ట్ కార్మికుడు కూడా లేదు" అని కెసిఆర్ చెప్పిన మాట మర్చిపోయారా అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కాంట్రాక్టు కార్మికులకు రూ 5,000 బోనస్ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. మొన్నటికి దాకా కేసీఆర్, కవితపై తీవ్రంగా విమర్శలు చేసిన హెచ్.ఎం.ఎస్ నేత రియాజ్, ఇప్పుడు కవిత కాళ్ల దగ్గర హెచ్.ఎం.ఎస్ ను తాకట్టు పెట్టడం కార్మికుల గౌరవానికి అవమానమని, కవితకు ఎస్.టీ.పి.పి గురించి మాట్లాడే హక్కే లేదు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప సీఎం భట్టి విక్రమార్క నాయకత్వం, కార్మికుల కృషి వల్లే సింగరేణి ఎన్నడూ లేని రీతిలో రికార్డు స్థాయిలో ఉత్పత్తి, లాభాలు సాధించిందన్నారు. పర్మినెంట్ కార్మికులకు మాత్రమే కాదు, కాంట్రాక్ట్ కార్మికులకు కూడా లాభాల వాటా ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. రూపాయి ఖర్చు లేకుండా పర్మినెంట్ కార్మికులకు రూ 1 కోటి ప్రమాద భీమా, కాంట్రాక్ట్ కార్మికులకు రూ 40 లక్షల ప్రమాద భీమా ఇది కాంగ్రెస్ ఇచ్చిన గౌరవమన్నారు. 35–40 ఏళ్ల వయో పరిమితి పెంపు కోసం 10 ఏళ్లు బి.ఆర్.ఎస్ మోసం చేసిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో 2 నెలల్లోనే పెంచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబర్ రావు, కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్, కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ లలిత, లక్ష్మి, నాయకులు మల్లారపు కొమరయ్య, పోషం శ్రీనివాస్, అశోక్, సైమన్, రాజశేఖర్, శ్రీనివాస్, శంకర్, వెంకటేశ్వర్లు, పవన్, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్యామ సుందరా ఆచార్యులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే కూనంనేని



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– పాల్వంచ ఒడ్డు గూడెంకు చెందిన వింజమూరి వేణుగోపాల చార్యులు (గట్టాయిగూడెం గుడి అయ్యగారి) తండ్రి వింజమూరి శ్యామ సుందరా ఆచార్యులు హైదరాబాదులో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి స్వర్గస్తులైయ్యారు. సోమవారం కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మరణ వార్త తెలిసి ఒడ్డుగూడెం లో వారి స్వగృహానికి చేరుకొని మృతదేహాన్నికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా, నాయకులు తదితరులు ఉన్నారు.

## సాయి కిరణ్‌కు చారుగుళ్ల శ్రీనివాస్ ఆర్థిక చేయూత

**గతంలో రోడ్డు ప్రమాదానికి గురై సాయి కిరణ్ తలకు శస్త్ర చికిత్స**

**ఆర్యవైశ్య నాయకుల ద్వారా ప్రతి నెల రూ.1000 అందజేత**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండలంలోని గుండెపుడి గ్రామానికి చెందిన మునగాల సాయి కిరణ్ 2023లో రోడ్డు ప్రమాదానికి గురైయ్యాడు. ప్రమాదంలో తలకు తీవ్ర గాయమై శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. అనంతరం ఆరోగ్య పరిస్థితి సరిగాలేక ఉద్యోగానికి వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిస్థితుల్లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు చారుగుళ్ల శ్రీనివాస్ ను సంప్రదించారు. సాయి కిరణ్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించిన చారుగుళ్ల శ్రీనివాస్ ఆయన ఆరోగ్య పరిస్థితి కుదుట పడే వరకు ప్రతి నెల రూ 1,000 అందచేస్తానని హామీ ఇచ్చారు. ఈ సేవా కార్యక్రమంలోజూలూరుపాడు పట్టణ అధ్యక్షులు ఉదతా వెంకటేశ్వర్లు, వేణు గోపాలరావు చేతుల మీదుగా తెలంగాణా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ ఉపాధ్యక్షులు వందనపు సత్యనారాయణ,తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం ఉపాధ్యక్షులు మహంకాళి గోపాలకృష్ణ సమక్షంలో ఈ నెల పెన్షన్ వెయ్యి రూపాయలను అందచేసారు. ఈ కార్యక్రమంలో వేముల నాగేశ్వరరావు, చల్లా జనార్దన్ రావు, వంకదారి వెంకటేశ్వరరావు, ఉదతా వినయ్ కుమార్, నుదురుపాటి ప్రేమ్ కిషోర్, తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# సివిల్స్‌లో తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఎంపికవ్వాలి



## అన్ని విధాలుగా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**కొత్తగూడెంసింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సివిల్స్‌లో తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఎంపికవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఆయన ప్రజాభవన్ లో సింగరేణి ఆధ్వర్యంలో మెయిన్స్ కు ఎంపికైన 180 మందికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మానవ వనరులు అతి ముఖ్యమైనవి అవి బలమైన పెట్టుబడులని, ఆ మానవ వనరులను సానబట్టి వజ్రాలుగా తయారు చేస్తే సమాజానికి పెద్ద ఎత్తున ఉపయోగపడతారని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆలోచన చేసి సివిల్స్ కు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఎంతో కొంత సాయం చేస్తే వారు లక్ష్యం సాధించేందుకు ఉపయోగపడుతుందని ఈ కార్యక్రమం చేపట్టినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. సివిల్స్ సాధించేందుకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అన్ని విధాలుగా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అభ్యర్థులకు మనో ధైర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వరుసగా రెండో సంవత్సరం ఈ కార్యక్రమం చేపట్టిందని డిప్యూటీ సీఎం తెలిపారు. మెయిన్స్‌కు ఎంపికైన 180 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున అందిస్తున్నాము. ఇంటర్వ్యూ కి ఎంపికైన వారికి కూడా లక్ష ఆర్థిక సాయం, ఢిల్లీలో వసతులు కల్పిస్తాం అని భరోసా ఇచ్చారు. మొదటి సంవత్సరం 148 మందికి ఆర్థిక సహాయం అందించగా పదిమంది సివిల్ సర్వీసెస్‌కి ఎంపికయ్యారని వివరించారు.ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో బ్యూరోక్రసీ పాత్ర కీలకం, ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి సివిల్ సర్వీసెస్ ద్వారా అవకాశముంటుంది. వేలాది మంది రాష్ట్రంలో పనిచేసినా ఎస్.ఆర్ శంకరన్, పార్థసారథి, మాధవరావు వంటి కొద్ది మంది పేర్లు మాత్రమే జనం గుండెల్లో నిలిచిపోయారు అని అన్నారు. నిబద్ధతతో సేవలందిస్తే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తీసుకువచ్చే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి స్థాయిలో ప్రజలకు చేరవేస్తేనే ప్రభుత్వాలు ఆశించిన లక్ష్యాలు నెరవేరుతాయి అన్నారు. అధికారుల్లో చిత్తశుద్ధి లోపిస్తే ప్రభుత్వ లక్ష్యాలు ఎంత గొప్పగా ఉన్నా ఫలితం ఉండదన్నారు. ఎస్.ఆర్ శంకరన్ సాంఘిక సంక్షేమ శాఖలో సెక్రటరీగా ఉన్నప్పుడు చేపట్టిన కార్యక్రమాలు ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి ఉపయోగపడ్డాయి అన్నారు. 45 వేలకు పైబడి ఉన్న సింగరేణి కార్మికులు సింగరేణి సంస్థను బతికిస్తూ పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారు. మీ ప్రయత్నంలో, విజయం సాధించే క్రమంలో సింగరేణి కార్మికుల ఆశీస్సులు మీకు ఉంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటుందని వీటిలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ వంటివి ఉన్నాయని, రాష్ట్రం నుంచి ఎక్కువ మంది సివిల్స్ కు ఎంపికైతే రాష్ట్రానికి ఎంతో మేలు కలుగుతుంది అన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకం గొప్ప ఆశయంతో జరుపుతున్నామని, ఈ పథకం సహాయంతో సివిల్స్ లో విజయం సాధించి, పరిపాలన విభాగంలో అంకితభావంతో పనిచేయాలని కోరారు. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ పేద ఇంటి పిల్లలు కూడా సివిల్స్ లో విజయం సాధించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మార్గనిర్దేశంలో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. సివిల్స్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఆర్థిక ఇబ్బందుల గురించి ఆలోచించకుండా లక్ష్య సాధన పైనే పూర్తి దృష్టి సారించడం కోసం ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకం అందించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది ఎక్కువ మంది ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణత సాధించి, లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకం అందుకోవటం ఆనందంగా ఉందన్నారు.

### 30 మంది సివిల్స్ విజేతలకు మెమెంటోల బహూకరణ

కాగా 2024లో తెలంగాణ ప్రాంతం నుండి సివిల్స్ విజేతలైన 30 మందికి ఈ సందర్భంగా మెమెంటోలను బహూకరించారు. వీరిలో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద లబ్ధి పొందిన అభ్యర్థుల్లో వరంగల్ కు చెందిన ఎట్టబోయిన సాయి శివాని సివిల్స్ లో 11వ ర్యాంక్ సాధించడంపై ముఖ్య అతిథులు తమ అభినందనలు కురిపించారు. అలాగే ఫారెస్ట్ సర్వీసెస్ కి ఎంపికైన నలుగురికి, ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికైన ఇద్దరికి కూడా ఈ సందర్భంగా



జ్ఞాపికలను అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన మాక్ ఇంటర్వ్యూల ద్వారా లబ్ధి పొందిన కర్ణాటక నుంచి ఒక్కరు, మహారాష్ట్ర నుంచి ఒకరికి జ్ఞాపికలను అందజేశారు.

### సమాజ సేవా కార్యక్రమాలలో సింగరేణి భేష్‌ఎమ్మెల్యేల ప్రశంస

రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకంతో పాటు సింగరేణి సంస్థ తెలంగాణ ప్రాంతంలో అనేక సామాజిక బాధ్యత కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తుందని, విద్య, ఉపాధి అవకాశాల పెంపుదలకు కంపెనీ చేస్తున్న కృషి ప్రశంసనీయమని సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, గండ్ర సత్యనారాయణ, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కనీస వేతనాల అమలు కమిటీ ఛైర్మన్ జనక్ ప్రసాద్ తదితరులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఇంకా సింగరేణి సంస్థ డైరెక్టర్లు డి సత్యనారాయణ రావు, ఎల్వీ సూర్యనారాయణ, కే వెంకటేశ్వర్లు, గౌతమ్ పొ ట్రు, జీఎం (కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం.సుభానీ, అధికార సంఘం నాయకులు లక్ష్మీపతి గౌడ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అగ్ర నేతలతో పాటు ఇండియా కూటమి ఎంపీల అక్రమ అరెస్ట్

### ఖండించిన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాక రమేష్



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్) –** పార్లమెంటు నుండి ఈసీ కార్యాలయానికి బయలుదేరిన రాహుల్ గాంధీ ,ప్రియాంక గాంధీ ,మల్లికార్జున్ ఖర్గే తో పాటుగా ఇండియా కూటమి ఎంపీలు అక్రమ అరెస్టును యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాక రమేష్ తీవ్రంగా ఖండించారు.ఓట్ల అవకతవకలపై విపక్ష పార్టీల ఎంపీలు న్యాయబద్ధంగా ఈసీ నీ కలిసి ప్రజాస్వామ్య యుతంగా చేస్తున్న మా పోరాటానికి అండగా నిలబడి, బీజేపీ చేస్తున్న ఓట్ల చోరీనీ ఖండిస్తూ దేశప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్షాలు చేస్తున్న న్యాయపోరాటానికి, ర్యాలీనీ అడ్డుకోవడం అనేది చాలా అమానీయమైన చర్య దీనిని తీవ్రంగా ఖండించడం జరిగింది. ఈ పోరాటం రాజకీయమైంది కాదని, ఇది ప్రజాస్వామ్యాన్నీ, రాజ్యాంగాన్ని, ఒక వ్యక్తి, ఒక ఓటు హక్కును కాపాడే పోరాటమని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాక రమేష్ తెలిపారు.ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ మొన్న లోక్ సభ లో ప్రశ్నించినప్పటికి అధికార పార్టీ సభ్యులు సమాధానం చెప్పలేదని ఆయన విమర్శించారు.

# ఘనంగా గిరిజన లంబాడిల తీజ్ పండుగ వేడుకలు




**లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని సీతారాంపురం,హార్యా తండాలో ఘనంగాతీజ్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోధుమలను నానబెట్టి తొమ్మిది రోజులు బుట్టలో సహజ సిద్ధ స్వచ్ఛమైన పశువుల ఎరువుతో నింపిన బుట్టల లో గోధుమ నారును వేసి పవిత్రంగా వాగు నీళ్లను తీసుకువచ్చి ప్రతి రోజు రెండు పూటలా పెళ్ళికాని అమ్మాయిలు నీళ్లను పోసి తొమ్మిది రోజులపాటు లంబాడీల సంప్రదాయ బద్ధంగా పూజలు లయ బద్ధంగానృత్యం చేస్తూ ఎంతో ప్రేమతో ప్రకృతిని ఆరాధిస్తూ తీసివేడుకలను నిర్వహిస్తారు. 9వ రోజు సోమవారం తీసిన పందిరి పైనుంచి దింపి సేవాలాల్ మహారాజ్ కి మేరమ యాడిలకు కిప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మాయిలు వారి అన్నదమ్ములు పెద్దల తలపాగలలో తీజ్ ను ఉంచారు. అనంతరం జీజ్ బుట్టలు తెచ్చిన సోదరీల కాళ్ళను కడిగి సోదరుడు ఆశీర్వాదం తీసుకుంటారు. అనంతరం డబ్బు వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా లంబాడీల సంప్రదాయ నృత్యాలు చేసుకుంటూ దగ్గరలోని వాగులో నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఈఎన్‌టి సర్జన్ డా " బి.స్.రావు, న్యాయవాది ఎల్ హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా వర్కింగ్ మోహన్ నాయక్, గూగులోతు మోతిలాల్ నాయక్ , రాములు,మాజీ సర్పంచ్ వవిజయ్ నాయక్,బిబు బాయి శుషాలీ,జమున మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.